Vol. IX
No. I

18 th November 1957
( Monday)

# Andhra Pradesh Legislative Assembly Debates

## *Official Report*

ANDHRA PRADESH LEGIS... 11 FEB ... HYDERABAD

**PART II-Proceedings other than Questions and Answers**

CONTENTS

| | Pages |
|---|---|
| Point of order re: Expunction of some matter from the proceedings of 2nd November 1957 | 1-3 |
| The Andhra Pradesh Land Revenue (Surcharge) Bill, 1957-1st reading concluded | 3-61 |

NOTE—*at the commencement of the speech denotes confirmation from the Member not received in time

PRINTED BY SADHANA PRINTERY, HYDERABAD.
FOR THE DIRECTOR, GOVERNMENT PRESS, HYDERABAD.

# The
# Andhra Pradesh Legislative Assembly Debates

[*Part II-Proceedings other than Questions and Answers*]

## OFFICIAL REPORT

---

**Nineteenth day of the Sixth Session of the Andhra Pradesh Legislative Assembly**

---

**ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

**Monday, the 18th November, 1957**

The House met at Half Past Eight of the Clock

[*Mr Speaker in the Chair*]

QUESTIONS AND ANSWERS

[*See Part I*]

## Point of Order re · Expunction of some matter from the Proceedings of 2nd Nov 1957

శ్రీ కె సుబ్బారావు (హిందుపూరు-జనరల్) - అధ్యక్షా ' నేను చెప్పిన ఉపన్యాసములోని కొన్ని భాగములను అధ్యక్షులుగా మీరు మొన్న తొలగించారు ఆ అధికారము మీకు వుంది కనుక తొలగించారు కాని నేను చెప్పింది అబద్ధము అని ప్రజలలో ప్రచారం కాకుండా వుండటానికి ఏదేని లాజికల్ సర్వే తెచ్చిన రిపోర్టులో—

మిస్టర్ స్పీకర్ - నాకు Chamber లోనికి తీసుకువచ్చి చూపిస్తే దాని విషయములో ఏమి action తీసుకోవాలో అప్పుడు చూస్తాను

శ్రీ కె సుబ్బారావు - అధ్యక్షా, నేను చెప్పినది అబద్ధమని ప్రజలు అనుకోకూడదు మీకు అధికారం వుంది కాబట్టి తీసివేయవచ్చు కాని ఆ పుస్తకం మీకు ఇస్తాను

శ్రీ పి సుందరయ్య (గన్నవరము) - On a point of order, Sir, అధ్యక్షా ' ఇది అసభ్యమనో లేక పనికిరాదనో House లో ఒక రూలింగ్ ఇచ్చారు దాని facts ఇప్పుడు చర్చించాలంటే ప్రతిపాదన పెట్టి మీరు పర్మిషన్ ఇచ్చిన తరువాత ప్రారంభించాలి Chamber లో చెప్పటానికి మీరు పర్మిషన్ ఇచ్చారంటే అది వేరే విషయము ఏదేని లాజికల్ రిపోర్టులో ఏమివున్నది, లేక ఎట్నో లాజికల్ రిపోర్టులో ఏమి వున్నది, లేక 500 ఏండ్ల క్రితం వున్న

రిపోర్టులో ఏమి వున్నదనేది సమస్య కాదు ఒక కుటుంబము గురించి- వారు అది అపఖ్యాతి అనుకొంటే - ఈ శాసనసభలో చెప్పటం సరైనది కాదని మీరు చెప్పారని నాకు జ్ఞాపకం వుంది వారు చెప్పింది Proceedings లో లేకుండా చేస్తామని కూడా చెప్పారు దానివిషయమై మళ్ళీ చర్చిస్తే ఉద్దేశ్యాలకే భంగం కల్గుతుంది దానిని తిరిగితోడటం వల్ల ఉపయోగం లేదు కనుక allow చేయకూడదనే నా Point of Order

మిస్టర్ స్పీకర్ - ఆ report ఎప్పటిది ?

శ్రీ కె సుబ్బారావు - ప్రభుత్వంవారు publish చేసినదే ఈ పొద్దుటికీ ఆ ఆచారం అమలులో నున్నది It is a question of fact

మిస్టర్ స్పీకర్ - అది ఏ సంవత్సరానిది ?

శ్రీ కె సుబ్బారావు - 1907 వ సం॥ నాటిది అప్పటినుంచి ఉన్నది

మిస్టర్ స్పీకర్ - ఇది 1957 వ సం॥ రం అది 1907 వ సంవత్సరానిది ఇప్పటికి 50 ఏండ్ల క్రిందటి మాట. వారిలో అటువంటి ఆచారం ఎప్పుడో నేను పుట్టక ముందో, నా చిన్నతనంలోనో ఉంది అంటే - అది యిప్పటి ప్రశ్నకాదు సంఘాలన్నింటికీ కూడ సమానమైన గౌరవం యివ్వాలి మీరు చెప్పిన మాటలు ఆ సంఘానికి అగౌరవమైనవి వారు కూడా progress చెందు తున్నారు పిల్లలు చదివి B A లు, M A. లు pass అవుతున్నారు High Court Judges కూడా అవుతున్నారు అందువల్లనే students దగ్గరనుంచి protest కూడా వచ్చినది I really value it వీళ్ళేనా అన్నారని నేను మానేశాను. కాని - any protest from any one member is enough ఇప్పటికి 50 ఏండ్ల క్రిందటి విషయం యిది ఇటువంటి ఆచారాలను గురించి ఆ పాత ఎతనలాజికల్ రిపోర్టును ఆధారంగా తీసుకోకూడదు మనలో కూడా చాలా ఉన్నాయి. మళయాళంలో ఎంతో మారింది ఇదంతా irrelevant Such things need not be re opened Therefore, I request Mr Subba Rao, not to read it

Sri K SUBBA RAO It is a question of fact, Sir I have to prove it here ఇది Ethonological report లో ఉన్నది

మిస్టర్ స్పీకర్ - పూర్వం అటువంటి ఆచారాలు లేకపోలేదు అనేకం జరుగుతున్నాయి అందుకనే, We have brought Monogamy Act, for the whole of India ఇటువంటి enlightened రోజులలో పాతకాలంలోని విషయాలెందుకు? ఇది ఒక్కటే కాదు, ఇంకా చాలా వుండేవి

శ్రీ కె సుబ్బారావు - ఇప్పటికికూడా అది అమలులో ఉన్నదని నేను చెబుతున్నాను

మిస్టర్ స్పీకర్ - పూర్వం ఇంకా కొంచెం వెనుకకుపోతే నియోగం ఉండేది అదంతా యిప్పుడు పనికిరాదు ఆనాడు అది ఉన్నది అంటే లాభంలేదు మగడు చచ్చిపోతే, మరిదో, బావో — అటువంటివి చాలా ఉన్నాయి మన సంఘంలో (నవ్వులు) అనేక దురాచారాలున్నాయి ప్రతి సంఘం కూడా దిద్దుకుంటున్నది పైకి వచ్చింది 50 ఏండ్లతరువాత - యిప్పుడు ఆ పాత విషయాలు తీసుకుంటే ప్రయోజనం లేదు

Therefore, I may tell the hon Member that it has nothing to do now

శ్రీ పి వెంకట సుబ్బయ్య (రాజంపేట-రిజర్వుడు) - అధ్యక్షా, On a point of information, Sir తమరు యిప్పుడు "మగడు చనిపోతే మరిదో, బావో—" అన్నారు అది Un-Parliamentary, కాబట్టి expunge చేయాలని కోరుతున్నాను

*Mr Speaker* -Will the hon. Member please resume his seat? అది మనుస్మృతిలో ఉన్నది గౌ సభ్యులకు తెలియక పోతే నేను చెప్పలేను. I cannot help it

## The Andhra Pradesh Land Revenue (Surcharge) Bill, 1957

*The Minister for Revenue (Sri K Venkata Rao)* - Mr Speaker, Sir, I beg to move "That the Andhra Pradesh Land Revenue (Surcharge) Bill, 1957, as reported by the Select Committee be taken into consideration"

*Mr Speaker* - Motion moved

* శ్రీ వెంకటరావు దానిలో Select Committee వారు ఒక్కమార్పు మాత్రమే చేశారు ఎక్కడయితే భూమిని స్వంత వ్యవసాయం చేసుకుంటూ విడిచిలి పెట్టబడి వుంటుందో అటువంటి భూమిమీద మాత్రం యీ Surcharge పనిచేయదు వెయబడిన సర్‌చార్జి అటువంటి భూమిమీద వేయ డానికి వీలులేదని ఒక్క సవరణ తప్ప, యింకేవిధమైన మార్పులు చేయ లేదు అందువల్ల నేను యిప్పుడు వేరే ఉపన్యాసం యివ్వడం అనవసరం అనుకొంటాను సభ్యులు మాట్లాడిన తరువాత సమాధానం చెబుతాను దాని విషయమై మొన్ననే సభవారికి సంపూర్ణంగా మనవిచేశాను

మిస్టర్ స్పీకర్ - దీనికి ఒక సవరణ ఉన్నది "That the Bill be circulated for the purpose of obtaining public opinion, అనే సవరణ ఉన్నది "

*Sri P Narasinga Rao (Huzurabad-General)* - Mr Speaker, Sir, I beg to move

"That the Bill be circulated for the purpose of obtaining public opinion "

*Mr Speaker* - Motion moved

* శ్రీ పి నరసింగరావు - అధ్యక్షా, Land Revenue Surcharge Bill సెలెక్టుకమిటీకి వెళ్లి కొద్దిమార్పులతో వచ్చినతరువాత ఇప్పుడు మళ్ళీ consideration కొరకు మన మంత్రిగారు ప్రవేశపెట్టినారు ఈ బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంలో, "ఈ సర్‌చార్జి బిల్లును యిప్పుడు తీసుకురావద్దు, ప్రజాభిప్రాయా నికి పంపించాలి, యిది లక్షలాది పేద రైతులకు affect అయ్యేటటువంటిది కాబట్టి తగినంత సమయం యిచ్చిన తరువాతనే దీనిని consideration లోకి తీసుకోవాలని నేను అభిప్రాయపడుతున్నాను ఇదివరకుండే అగ్రికల్చరల్ యిన్‌కంటాక్సు చట్టంవల్ల పెద్ద పెద్ద వారి మీద అగ్రికల్చరల్ యిన్‌కంటాక్సు పడుతున్నది అటువంటి వారిమీద ఆ భారాన్ని కాస్తో, కూస్తో తగ్గించుటకు గాను, 10 రూలు, అంతకంటే ఎక్కువడబ్బు యివ్వగలిగిన వారందరిమీద కూడా యీ బరువును వేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది.

వరకు అగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సువల్ల 3 వేల రూ. కంటె తక్కువ ఆదాయం వచ్చే ఏ రైతుమీదా, యీ భారం పడేదికాదు

కాని యిప్పుడు 10 రూలు శిస్తుకట్టె వారందరికీ, వారి కుటుంబాలను పోషించు కోడానికి సరిపోయే భూమిలేని వారిమీద, 4,5, ఎకరాల భూమి ఉన్నవారందరి మీద యీ సర్‌చార్జి పడుతుంది ఇప్పటి పరిస్థితులలో యిది సామాన్య ప్రజలు భరించవలసినది కాదు ఇది చాలా regressive measure ఇటువంటి పద్ధతులు తీసుకువచ్చేటప్పుడు -- వీటి మీద ప్రజలు సావకాశంగా ఆలోచించడానికి తగినంత అవకాశం యిచ్చి, వారి అభిప్రాయాన్ని సేకరించిన తరువాతనే యిటువంటి బిల్లును ప్రవేశపెట్టాలని నేను మనవి చెస్తున్నాను ఇప్పుడైనా మించిపోయిందేమీ లేదు దీనిని ప్రజాభిప్రాయానికి పంపించి, 4, 5, 6 మాసాలు సమయం యిచ్చి, వారి అభిప్రాయాన్ని సేకరించిన తరువాతనే యీ బిల్లును ప్రవేశపెట్టాలని మనవిచేస్తూ దీనిని నేను ప్రతిపాదిస్తున్నాను

శ్రీ సిల్లలమట్టి వెంకటేశ్వర్లు(నందిగామ) - అధ్యక్షా, ఈ బిల్లుపై సెలెక్టుకమిటీరిపోర్టు మనముందు ఉన్నది దీనిపై సెలెక్టు కమిటీలో మెజారిటి ఒకే ఒక మార్పును అంగీకరించారు ఈ బిల్లులో చూస్తే "యీ సర్చార్జి బిల్లు సూత్రప్రాయంగా బాగాధనవంతుల మీద, ఎక్కువ ఆదాయం వచ్చేవారి మీద, ఎక్కువ పన్నులు వేయడానికి అవకాశం ఉన్నప్పటికీ ఆ అవకాశాన్ని సక్రమంగా ఉపయోగించుకో లేదని యీ సెలెక్టు కమిటీ రిపోర్టు చదివితే స్పష్టంగా బోధపడుతుంది. ఈ సర్చార్జిబిల్లు ద్వారా మన land revenue system లో వుండే అవకతవకలను తొలగించి ఎక్కువ భూములున్నటువంటివారు ఎక్కువ పన్నులు కట్టాలనే సూత్రం ప్రవేశపెట్టుటకు మొట్ట మొదట ప్రయత్నం జరిగింది కాని యిప్పుడు ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నారనే విషయం యీ బిల్లును చూస్తే మనకు స్పష్టంగా బోధపడుతుంది మొన్నటివరకు ఆంధ్రప్రాంతంలో అమలులోవున్న Surcharge Act ద్వారా ప్రభుత్వానికి 60, 70 లక్షల రూపాయలు వరకు వస్తే, యీచట్టం ప్యాసు అయినతరువాత ఆంధ్రప్రాంతానికి సంబంధించినంతవరకు 60, 70 లక్షల రూపాయలు కూడ రాదని స్పష్టంగా బోధపడుతోంది దానికి కారణం 10 రూ ల లోపు వారిని మినహాయించడం మాత్రమే కాదు. దానివల్ల కొద్దిమొత్తం మాత్రం రాకుండాపోతుంది. ప్రధాన కారణం ఇదివరకు చట్టంలో వున్న కొన్ని విషయాలు తీసేసి ఎక్కువగా

ఆస్తి పాస్తులున్న వారికి యింకా ఎక్కువ మేలు కలిగేందుకు వారి మీద తక్కువ పన్ను వెయడానికి అవకాశం కలుగజేయడమే

1952వ సంవత్సరంనుంచి ప్రవేశపెట్టబడిన సర్చార్జి బిల్లులను గురించి ఒక విషయం అధ్యక్షుల వారి దృష్టికి తెస్తున్నాను మద్రాసు శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టారు 1954లో ఆంధ్ర శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టారు 1956లో మరొక బిల్లును పాస్ చేశారు వీటన్నింటినీ పరిశీలించి నట్లయితే ఒక విషయం స్పష్టంగా బోధపడుతుంది

1956 వ సంవత్సరంలో తీసుకువచ్చిన బిల్లులో కూడా ధనవంతులకు, భూస్వాములకు కూడా ఎంత ఎక్కువగా సదుపాయాలు కల్గించడానికి వీలుంటుందో అంత ఎక్కువ సదుపాయాలు పొందుపరచ బడ్డాయి అనే సత్యం మన పూర్వపు రికార్డులను చూచినట్లయితే బోధపడుతుంది Surcharge-Bill మీద మాట్లాడినపుడు సుందరయ్యగారు ఈ విషయాలన్నిటిని గురించి చాలావివరంగా తెలయజేశారు Surcharge ని calculate చేసేటపుడు water cess ను లెక్కలోకి తీసుకోకూడదు అని ఈ బిల్లులో పెట్టారు ఇదేసూత్రాన్ని 1952 లో ప్రవేశపెట్టిన బిల్లుకో పెట్టారా? 1954 లో ప్రవేశపెట్టారా ? 1956 లో ప్రవేశపెట్టారా ? ఏ సంవత్సరంలోను ప్రవేశపెట్టనటువంటి ఈ విషయాన్ని ఈనాడు ఎందువల్ల ప్రవేశపెట్టారో నాకు అర్థం కావడంలేదు ప్రభుత్వాన్ని అప్పుడు ఏ సమస్యలైతే ఎదుర్కొన్నాయో ఈనాడు కూడా అవె సమస్యలు ఎదుర్కొంటున్నాయి Sales tax కాని మరో tax కాని అవి సర్వ సాధారణంగా యావత్తు ప్రజానీకం మీద పడేటటువంటివైతే విచ్చలవిడిగా ఎంత ఎక్కువ వేసినా పరవాలేదు శ్రీ గోపాలరెడ్డిగారు "రూపాయకు అణాయే కదా! ఒక అణాకానే కదా! ఇంకొక అర్ధణా ఎక్కువ పడితే ఏంపోయింది ? ఇంకొక దమ్మిడీ ఎక్కువ పడితే ఏంపోయింది ? " అని యిచ్చినటువంటి ఉపన్యాసాలు మనకు గుర్తున్నాయి కాని Surcharge విషయం వచ్చేటప్పటికి అది భూస్వాముల మీద పడడానికి అవకాశం ఉంది అనేప్పటికి "కనీసం దాంట్లోంచి Water-cess ను మినహాయించాలి," అని అన్నారు. 75 per cent of it should be considered as water cess అని చెప్పారు.

అదే సూత్రంపై ఆధారపడి ఈ బిల్లు ఈ నాడు ప్రవేశపెట్టబడింది. మేము మొదటినుంచీ కూడా చిన్న రైతులమీద పడకుండా భూస్వాముల మీద పడే టట్లు చూడాలని వాదిస్తూ వస్తున్నాం ఇది చిన్న చిన్న రైతులమీద పడకుండా భూస్వాముల మీద, పెద్దవాళ్ళ మీద పడేటట్లు మంత్రిగారు చర్యలు తీసుకుంటె మేము మనస్ఫూర్తిగా బలపరచి ఉండేవాళ్ళం కాని water cessను మినహా యించాలి అనేటటువంటి చర్య, ఆవిధంగా exemption యివ్వడం మాత్రం చిన్న చిన్న రైతులకు మేలు చేసేదానికంటే, ప్రధానంగా పెద్ద పెద్ద భూస్వాములకు ఎక్కువ ఉపయోగపడుతుంది Intentions లోకి పోను, పోవడం అనవసరం కాని ఇది ఆచరణలో మాత్రం పెద్ద పెద్ద భూస్వాము లకు ఎక్కువగా ఉపయోగపడుతుంది

1952 ఎసెంబ్లీలో Madras లో ప్రవేశపెట్టిన బిల్లులో Land Revenue అంటే యీ విధంగా చెప్పారు "Land revenue in every case including the cases aforesaid in relation to any fasli year, includes the water cess, if any charged for the irrigation of the land in respect of the fasli year immediately preceding, but does not include any other cesses payable in respect of the land " అని categorical గా 1952వ సంవత్సరంలో చెప్పారు అదే విధంగా 1954 వ సంవత్సరంలో ఆంధ్ర రాష్ట్రంలో ప్రవేశ పెట్టినటువంటి Bill లో కూడ ఆ విషయాన్ని స్పష్టంగా చెప్తూ దాంట్లోని defnition లో "In every other case the Public Revenues on the land includes in both cases water cesses and other cesses payable in respect of the land" అని అన్నారు 1954 వ సంవత్సరంలో ప్రవేశ పెట్టబడిన బిల్లులో water cess మాత్రమే కాకుండా ఇంకా యితర cess లను కూడా కలపాలనే విషయాన్ని దాంట్లో తీసుకుని వచ్చి దానిని తగ్గించడానికి గాను 50 రూపాయలు చెల్లించే వారికి exemption యిచ్చారు ఆవిధంగా యివ్వడంలోగల ఉద్దేశ్యం ఏమిటి? Other cesses ను కలిపినప్పటికైనాసరే అని అంటూ మధ్య తరగతి రైతాంగం మీద కూడా ఈ surcharge పడకూడదు అనేటటువంటి సూత్రాన్ని దృష్టిలో పెట్టుకొనే అప్పుడు యీ exemption యిచ్చారు కాని యిప్పుడేమిచేశారు? Water cess అనేదానిని ఇతర cesseలను తీసిపారేయ

ఏ ఏ Administrative officers ఇపుడు ఈ వాదనను తీసుకునివస్తు న్నారో వారు ఇదివరకో 1952వ సంవత్సరంలో కాని 1954 వ సంవత్సరంలో కాని,ఈవాదనను తీసుకురాలేదు ఈనాడు ఉండేటటువంటి Departmental Heads కాని Departments కాని,ఎందువల్ల ఈవాదనను తీసుకువచ్చారు? ఈసూత్రం వద్దని ఆనాడు ఎందుకు చెప్పలేదు? ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న గ్రామములన్నిటినీ ఒక సంవత్సరం కష్టపడి లెక్కలలోకి తీసుకున్నట్లయితే మనకు ఎక్కువ ఆదాయం రావడానికి వీలుంటుంది ఇందువల్ల ఆ అవకాశాన్ని పోగొట్టుకోవడం జరిగింది ఈఅవకాశాన్ని ఎందుకు పోగొట్టారో కూడ మాకు బోధపడటం లేదు పెద్ద slab గలవాళ్ళ మీద వేయడానికి మనం ప్రయత్నం చేయాలి ఒకే రెవెన్యూ ఫిర్కాలో ఉన్న భూమి అనేటట్లయితే పై slab నుంచి ఎక్కువ Slab కి వచ్చినందువల్ల వారివద్ద నుంచి మనం ఏమాత్రం కూడా అదనపు ఆదాయం పొందలేక పోతాము దానివల్ల చాలా తక్కువ ఆదాయం వస్తుంది అందుచేత ఈ విషయం గురించి ఈ House అయినా సరే ఒప్పకుండా ఆలోచించి దీనిని మార్చడానికి పూనుకోవాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను

ఈ శ్లాబులను దృష్టిలో పెట్టుకొని చూచినట్లయితే చాలా తక్కువ పన్ను పెద్దవాళ్ళమీద వేస్తున్నట్లు కనబడుతున్నది 1952 లో 50 రూపాయలువరకు కట్టేవారిమీద దమ్మిడి పన్ను లేకుండా చేశారు 1954లో 150రూపాయలవరకూ చెల్లించేవాళ్ళకు ఏమీలేకుండా చేశారు తరువాత హెచ్చుమొత్తాలు చెల్లించేవారికి ఆ యాస్తులనుబట్టి రూపాయకు 2అణాలు 4అణాలు చొప్పున వేశారు అయితే ఇపుడు 10 రూపాయలు మించినవారందరికి కూడ యీ బిల్లు వర్తిస్తుంది 10 రూ లనుంచి 100 ల వరకు 13 నయాపైసలు, 500 రూ లవరకు 25నయా పైసలు, 500 లకు మించి 50 నయాపైసలు వేశారు 1952 లో 500లకుపైన ఉన్నవారికి రూపాయికి రూపాయి ప్రపోజు చేశారు కాని ఇపుడు వారికి పన్ను తగ్గించారు ఈ విధంగా పెద్దవాళ్ళమీద తగ్గించడం చిన్నవారిమీద పన్ను పెంచడము జరిగింది మధ్యతరగతి రైతులమీద, సన్నకారు రైతులమీద, ఇప్పటికే ఎక్కువ పన్నుభారమున్నది వారిమీద పన్ను తగ్గించి పెద్దవాళ్ళమీద పన్ను వేయకపోవడం శోచనీయం పెద్ద భూవసతిగలవారు పరిశ్రమలలో పెట్టుబడి పెట్టుకుని ఆ విధంగాకూడా లాభాలు సంపాదిస్తున్నారు. అటువంటి వారిమీద రూపాయికి రూపాయిపన్ను వేసినా ఎవరూకాదనరు ఈ శాసన సభలో అందరూ అటువంటిదానిని ఏకగ్రీవంగా ఆమోదిస్తారు. ఆవిధంగా

కాకుండా పేదవారిమీద ఎక్కువ పన్నులు రుద్దటానికి ప్రయత్నము చెయటం మంచిదికాదని మనవిచేస్తున్నాను

సర్ చార్జి విధింపును గురించి కరణాలు, రెవెన్యూ ఇన్ స్పెక్టర్లుఇచ్చిన లెక్కల ననుసరించి తహాశీల్దారు ఆఫీసులో డిమాండ్లు తయారుచేస్తారు అయితే ఈడిమాండ్లలో అన్యాయము జరిగినదంటే మళ్ళీ తహాశీల్దారు ఆఫీసులోనే అప్పీలు వేయవలెనని చెప్పడము మంచిది కాదు తహాశీల్దారు ఆఫీసులో తహాశీల్దారు సంతకముతోఇంత సర్ చార్జి విధిస్తున్నామనినిర్ణయించిన తరువాత దానిమీద తహాశీల్దారుకె అప్పీలు చేసుకొవాలని చెప్పడము సక్రమంగా లేదని అనుకుంటున్నాను తహాశీల్దారుకు బదులు జిల్లాకలెక్టరుకు అప్పీళ్ళపై తీర్పు చెప్పే అధికారము ఇవ్వడము న్యాయమని మనవిచేస్తున్నాను అంతే కాకుండా రెవెన్యూ ఇన్ స్పెక్టర్లు, తహాశీల్దారులు లెక్కలు తయారు చేయడానికి నిర్ణయింపబడినప్పుడు ప్రభుత్వానికి కొన్ని పరిస్థితులలో కొందరి వద్దనుంచి తక్కువ వచ్చేటట్లు లెక్కలు తయారు కావచ్చు అలాంటప్పుడు ప్రభుత్వము జోక్యము కలుగచేసుకొని దాన్ని మార్చడానికి అవకాశము ఉండాలి అందువల్ల అప్పీలు అధికారము జిల్లా కలెక్టరుకు ఇవ్వడము మంచిదని అనుకుంటున్నాను

అన్ని రాష్ట్రములలో కూడా ఎగ్రికల్చరల్ ఇన్ కంటాక్సు విధించాలని అనుకుంటున్నారు పాతహైదరాబాదురాష్ట్రములో ఎగ్రికల్చరల్ ఇన్ కంటాక్సు ఉన్నది కాని యీ బిల్లును ప్యాస్ చేయడమువల్ల ఆ చట్టము, ఎల్లా రిపీల్ అవుతుందో నాకు అర్థముకావడములేదు ఎగ్రికల్చరల్ ఇన్ కంటాక్సు బిల్లును చర్చించకుండా దానిలో ఉన్న లోటులను చూడకుండా దానివల్ల ఉపకార మున్నదో లేదో ఆలోచించకుండా యీ బిల్లులో ఒక క్లాజును ప్రవేశపెట్టి హైదరాబాదు ఎగ్రికల్చరల్ ఇన్ కంటాక్సు చట్టం అంతాకూడా దీనితో తుడిచి పెట్టుకుని పోయినదని అనడము సరైన పద్ధతికాదు సూత్రప్రాయంగా చూచుకొన్నప్పటికీకూడ అగ్రికల్చరల్ ఇన్ కంటాక్సు అనేది ఒక ప్రోగ్రెసివ్ టాక్సుగా మనము తీసుకొనవలసియున్నది ఐతే లెక్కలను తయారు చేయడము కష్టము అని చెపుతున్నారు ఏమైనప్పటికినీ ఎగ్రికల్చరల్ ఇన్ కంటాక్సును పెట్టినట్టయితే ఒక పరిమితి ఆదాయాన్ని లిమిట్ గా పెట్టు కొని ఆదాయానికి మించి వచ్చినప్పుడు ఆ పరిమితిని మినహాయించి మిగిలిన దానిమీద పన్ను వేసుకోడానికి వీలున్నది. ఎంతచెప్పినా ఏమిచేసినా రెండవ పంచవర్ష ప్రణాళికను నిర్వహించాలంటే మనకు డబ్బు కావాలి ఎక్కువ

ఒకే ఇందవమ్ము ఇప్పుడు అదికూడా లేకుండా ఉండే ప్రమాదము యీ బిల్లు ద్వారా తీసుకొని రాబడుతున్నది ఈ బిల్లును యీ రూపంలో ఆమోదించడము చాలా కష్టము ఆమోదించినా ప్రభుత్వమునకు వచ్చే డబ్బు చాలా తక్కువ పెద్ద వాళ్ళమీద ఎక్కువ పన్ను వేయడానికి తప్పకుండా మేము యీ హౌసుకు సవరణలు పెడతాము వాటిని అంగీకరించవలసి నటువంటి అవసరమున్నది అందువల్ల సోషలిస్టు పార్టీవారు దీనిని తప్పనిసరిగా పబ్లిక్ ఒపీనియన్‌కు రిఫర్ చేయమని ప్రతిపాదించిన సవరణను మేము ఆమోదించవలసి వస్తుంది పబ్లిక్ ఒపినియనుకు పంపించి ఏ వర్గము మీద ఎంతెంత పన్ను వేస్తె వాళ్ళు మోయడానికి అవకాశమున్నదో అంత పన్ను మోయడానికి వీలుగా ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తే చాలా బాగుంటుంది అందువల్ల పబ్లిక్ ఒపీనియనుకు పంపించే సవరణను మేము బలపరుస్తున్నాము ల్యాండు ఎసెస్‌మెంటువల్ల ఎంతో ఆదాయము వస్తుందని చెప్పారు దానిని శాసనసభ ఆమోదించినది రేపు కమర్షియల్ క్రాప్సు మీద టాక్సు బిల్లు రాబోతున్నది కమర్షియల్ క్రాప్సు మీద పన్ను వెయబోతున్నారు ఇన్ని పన్నులు ఒకే దఫా వేసినప్పుడు ఎలెక్షన్సులో ప్రజలకు చేసిన వాగ్దానాలను గుర్తించుకోవలసియుంటుంది ఇదివరకు ఎన్నికలలో ప్రజాభిప్రాయము తెలుసుకుందామనే కాకుండా యీ పన్నులను విధించడానికి ప్రజాభిప్రాయము సుముఖముగా ఉందో లేదో తెలుసుకుంటే బాగుంటుంది ఎప్పుడో ఎన్నికలు జరిగిపోయాయి మధ్య చిన్నచిన్న ఎన్నికలు జరుగవచ్చు ప్రజాభిప్రాయమనే దానిని వాటిని బట్టి గేజ్ వేస్తామని మేము చెప్పడములేదు అలాంటప్పుడు ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని యీ బిల్లును ప్రజానుభిప్రాయమునకు పంపటానికి వీలున్నది కనీసము సోషలిస్టుపార్టీవారి సవరణను ఆమోదించి ప్రజాభిప్రాయమునకు పంపించవలెననే నేను మీ ద్వారా మంత్రిగారికి సూచిస్తున్నాను

శ్రీ కె వి యస్ పద్మనాభరాజు (రేవిడి) - అధ్యక్షా, ఈనాడు రెవిన్యూమంత్రిగారు తెచ్చిన సర్‌ఛార్జి బిల్లుచూచి, యీ ప్రభుత్వంయొక్క భూమి శిస్తు విధానం చాలా రిగ్రెసివ్‌గా ఉన్నదని మనవి చేస్తున్నాను పెద్ద, పేద అనే విచక్షణలేకుండా అందరి మీద ఒకే రకమైన భారం వేసే ప్రయత్నంచేస్తున్నారు Rationalisation of Land Revenue system వస్తేనేగాని, లేకపోతే పేద రైతాంగానికి న్యాయం జరుగుతుందని నమ్మకం లేదు. మనం ప్రతి సంవత్సరం ఏబడ్జెటు సమావేశములోనో, ఎప్పుడో సంవత్సరమున కొకసారి, ఈ రకంగా భూమిమీద అదనపు పన్ను వేయటం జరుగుతున్నది. సంవత్సర

మున కొకసారి పన్ను వేస్తున్నప్పటికీ రైతుకు లాభించే విధంగా ఆ tax ను సద్వినియోగం చేస్తున్నారా అని చూస్తే, ఆహారోత్పత్తి అధికం చేయుటకు గాని, నీటివసరులు కలిగించటానికి గాని, సరిగా ఖర్చుచేస్తున్నట్లు, నా అనుభవాన్ని బట్టి చూస్తే ఎక్కడా కనుపడుటలేదు ఇప్పుడు తెలంగాణా ప్రాంతంలో వున్న Agricultural Income Tax ను రద్దుచేసి ఈ సర్చార్జిని తీసుకువస్తున్నారు Planning Commission వారు కూడా Agricultural Income Tax వేయుట మంచిదని సలహాయిచ్చిన పరిస్థితులలో దానిని రద్దుపరుస్తూ, యీసర్చార్జిని తీసుకురావటానికిగల కారణ మేమిటో తెలియుటలేదు Agricultural Income Tax అయితే కొన్ని లోపాలు ఉన్నవనీ, అది వసూలుచేయుటకు administrative difficulties ఉన్నవని, అది చెల్లించకుండా తప్పించు కుంటున్నారని, ఆ పన్ను సక్రమంగా ప్రభుత్వానికి చేరుటలేదని చెపుతున్నారు అదికాదు ఈ నాడు Agricultural Income Tax రద్దుచేయుటవల్ల పెద్దవారిని పన్ను నుంచి మినహాయించి, పేదవారినుంచి వసూలుచేయుటకు యిటువంటి పన్నులవిధానం అవలంబిస్తున్నారనేది clearగా అర్థం అవుతున్నది ఆదాయం 3 వేలు దాటిన వారికి Agricultural Income Tax వేయాలని ఉన్నది వారికి ఆ tax కట్టుకునే శక్తి ఉన్నది మూడు వేల లోపువారు పేదరైతాంగం, లేక మధ్య తరగతికి చెందిన వారవుతారు వారు ఎక్కువ పన్ను కట్టలేరు ఆ ఉద్దేశంతో Agricultural Income Tax వేయాలని Planing Commission కూడా చెప్పింది దానిని రద్దుచేసి, ఈ నాడు land surcharge తీసుకు రావటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది ఈ టాక్సు కూడ నాల్గవవంతు మీద వేయటం జరుగుతోంది దానివల్ల మనకు వచ్చే ఆదాయం ఎక్కువ కనపడదు ఇందులో రెవిన్యూ ఫిర్కాను యూనిట్గా తీసుకున్నారు ఒకే ఆసామికి నాలుగు ఫిర్కాలలో 10 ఎకరాలు చొ॥ భూమి వుంటే, అన్నింటికీ కలిపి యిది వర్తించదు ఏ రెవిన్యూ ఫిర్కాకు సంబంధించింది అక్కడే వసూలు చేస్తారు లేకపోతే administrative difficulties ఉన్నా యన్నారు. అన్ని ఫిర్కాలలోను మొత్తం అతనికి ఉన్న ఆస్థి మీద పన్ను మొత్తంగా వేయకపోతే ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయం రాదు కనుక ఆస్థి ఎక్కడ ఉన్నా మొత్తంఆస్థి మీద సర్చార్జీ వేయాలని కోరుతున్నాను ఈనాడు ఆస్థి అనేక రకాలుగా విభాగం అయిపోతోంది మొన్న యీ ప్రభుత్వ భూమి లెక్కల కోసం ఆర్డినెన్సు తెచ్చి, indirect గా భూములను పంచ

కొనమని చెప్పిన విధంగా చేశారు దాని ప్రకారం చాలా ప్రాంతాలలో భూమి అన్యాక్రాంతం చేయటం జరిగింది అన్నదమ్ముల పేరుతోనో, బావమరుదుల పేరుతోనో, ఆస్తి పంపిణీ అయిపోయింది అటువంటివన్నీ జరిగిన తరువాత ఈ టాక్సు వేస్తె వచ్చే ఆదాయం లేదు ఒక గృహంలో ఉండే కుటుంబానికి 100 ఎకరాలు ఉండనివ్వండి, 50 ఎకరాలు ఉండనివ్వండి. దాని ప్రకారం టాక్సు వేస్తామని, బినామీ ట్రాన్స్‌ఫర్స్ ప్రభుత్వానికి సంబంధంలేదని, అంటే ఎక్కువ టాక్సు రావటానికి అవకాశం ఉంటుంది Administrative difficulties ఉన్నవనే కారణంచేత Agricultural Income Tax ను రద్దుచేసి land surcharge వేస్తున్నామని ప్రభుత్వం తన అసమర్థత చూపిస్తూంటె, దానికి బాధ్యులు ఎవరు? Progressive taxation తీసుకురావటానికి సిద్ధంగా ఉన్నామని చెపుతూ, యీ విధంగా చేయుటలో, ప్రభుత్వం యొక్క argument ఏమీ అర్థం కావటం లేదు సక్రమమైన పద్ధతిలో ప్రభుత్వం పనిచేయటానికి సిద్ధపడాలి పూర్వం తెలంగాణాలో Agricultural Income Tax ఏవిధంగా ఉన్నదో ఆ విధంగా ఆంధ్ర ప్రాంతంలోకూడ వేస్తే ప్రభుత్వమునకు ఆదాయం వస్తుంది చిన్న రైతులకు దెబ్బ తగలదు పెద్దవారివద్ద పన్నులు వసూలుచేయవచ్చును. అది లేకుండా పెద్దవారు దెబ్బతింటారని భయపడి యీ రకంగా surcharge విధిస్తున్నారంటే, దానిని ఏవిధంగా సమర్థించాలో అర్థం కావడంలేదు ఏ టాక్సును వేసినా దానిని సరైన విధంగా ఖర్చు పెట్టుటలేదు Backward districts—శ్రీకాకుళం, విశాఖపట్టణం, రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలలో—land tax ఎక్కువ వసూలు చేస్తున్నప్పటికీ రైతుకు కావలసిన సౌకర్యాలు కలిగించటం లేదు చెరువుల మరమ్మతులుగాని, నీటి వసతులు గాని ఏమిచేయుట లేదు కాని ఎప్పటికప్పుడు టాక్సులు వసూలుచేస్తూ ప్రతి సంవత్సరం టాక్సులు పెంచుతూ పోతూంటే రైతులు భరించలేకుండా ఉన్నారు ఇక్కడ ప్రభుత్వ పక్షమునకు మెజారిటీ ఉన్నదని యీ పన్నులను pass చేస్తామంటే మాకు అభ్యంతరం లేదు. కాని రైతులయొక్క బాధలను యదార్థ పరిస్థితులను ఆలోచించి ఈ surcharge ని withdraw చేసి agricultural income Tax ఆంధ్రప్రాంతంలో కూడావేసి తెలంగాణా ఆంధ్ర ప్రాంతాలలో యీ పన్ను సక్రమంగా వసూలు చేస్తే ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది.

ఈ బిల్లులో యింకొక విషయం ఉన్నది ఖాళీగా ఉన్న భూమికి పన్ను వసూలు చేయకూడదని సెలెక్టుకమిటీవారు అన్నారు దేశంలో ఆహారోత్పత్తి అభివృద్ధి కావాలని, సెంటు భూమికూడ ఊరికే ఉండుటకు వీలు లేదని చెపుతూ, మళ్ళీ కొంత భూమి ఖాళీగా ఉంచమని suggest చేస్తే, అది అర్థం లేని పనిగా ఉన్నది అంటే పెద్ద పెద్ద భూస్వాములు కట్టవలసిన టాక్సు అంతా కట్టకుండా ఉండేటట్లు చేస్తున్నారు Select Committee లో progressive change తీసుకురాకుండా, భూస్వాములు 200 ఎకరాలు 300 ఎకరాలు బంజర్లుగా ఉంచుకునేందుకు యీ విధంగా చేస్తున్నారు కాబట్టి అటువంటి అవకాశం లేకుండా యీ ల్యాండ్ మీదకూడ టాక్స్ వేయాలని కోరుతున్నాను ప్రభుత్వము వేసే పన్నుల భారం సామాన్య రైతులమీద పడుతోంది 50 రు లోపు శిస్తు కట్టేవారిని యీ యాక్టునుంచి మినహాయించండి రాయలసీమ, శ్రీకాకుళం ప్రాంతాల్లో 50 రు శిస్తుకట్టే రైతుకు 4, 5 ఎకరాలు ఉంటుంది 5 ఎకరాలు భూమిగలవారు ఎంత ఫలసాయాన్ని పొందుతారో ఆలోచించండి వారు ప్రభుత్వానికి పన్ను ఇచ్చుకోలేరు కాబట్టి, 50 రు వరకు శిస్తుకట్టేవారిని ఎగ్జంప్ట్ చేయటము న్యాయము పెద్దవారిపైన పన్ను వేయటం, చిన్నవారిని పన్నునుంచి మినహాయించటం, చాలా అవసరము ఎగ్రికల్చరల్ ఇన్‌కంటాక్స్‌ను ఆంధ్ర ప్రాంతానికికూడ వర్తింప జేయటం అవసరమని మనవి చేస్తున్నాను.

శ్రీ బి వి శివయ్య (మారుటూరు) - అధ్యక్షా, భూమి మీద పన్ను వేసే బిల్లులలో ఇది రెండవది ప్రతి సంవత్సరము మనము అదనపు రెవిన్యూ సంపాదించటానికి ఎందుకు ప్రయత్నించవలసి వస్తున్నది అని ఆలోచించుకొంటె. క్రిందటి బడ్జెటు సమాచారంలో మనకు తెలిసిన సమాచారాన్నిబట్టి, ప్లానింగ్ ప్రోగ్రామ్‌లోని యన్ ఇ యస్, సి డి, బ్లాక్సులో జరిగే ఖర్చు రెవిన్యూ కాతాలో వస్తున్నది అందువల్ల రెవిన్యూ లోటు ప్రతి సంవత్సరము ఎక్కువ అవుతూ వస్తున్నది ప్రతి సంవత్సరం 30, 35 యన్ ఇ యస్, సి డి. బ్లాక్స్ తీసుకోవటంవల్ల యీ లోటు ఎక్కువ అవుతున్నది రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో, యీ బ్లాక్స్‌ను దేశం అంతా కవర్ చేయాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం లోటు ఎక్కువ అవుతున్నది ఈ సంవత్సరానికే యీ లోటు, అన్న పరిమితి అనేది లేకుండా ఉన్నది ప్రతి సంవత్సరం లోటు పెరుగుతూ ఉన్నది మన రెవిన్యూమంత్రిగారు ఆనాడు ఆర్థికశాఖను నిర్వహిస్తున్నప్పుడు మనకు ధైర్యం కలగ జేయటానికి ఒక విషయం చెప్పారు.

"Development budget operating according to the priorities of the national plan cannot but be a deficit one"

అని అన్నారు ఈ లోటుబడ్జెటు గురించి మనం భయపడవలసిన అవసరం లేదు. పన్నులు వేసుకోవలసిన అవసరం లేదు" అని వారు చెప్పారు

శ్రీ కె వెంకటరావు -సభ్యులు చెప్పిన మొదటి వాక్యం బాగానే ఉంది వారు చెప్పిన రెండవ వాక్యం దాంట్లో లేదే?

శ్రీ బి వి శివయ్య -ఉన్నదండి

శ్రీ కె వెంకటరావు -ఉంటే దానినికూడ చదవండి

శ్రీ బి వి శివయ్య -అందువల్ల, లోటు బడ్జెటు ఉన్నా రైతులమీద, పన్నులు పడవు అనే ధైర్యము ఆ రోజున మాకు ఉన్నది. 1956 లో వేసిన పన్నులకంటే అదనంగా పన్నులు పడవని అనుకొన్నాము కాని యీ డైరెక్ట్‌టాక్సులు హెచ్చుగా వస్తున్నవి ల్యాండ్ రెవిన్యూమీద సర్చార్జి వేయటము కొత్త కాదు 1956 లో సర్చార్జి బిల్లు ప్రవేశ పెట్టారు వెట్ ఎసెస్‌మెంట్ పెంచే విషయం లోను లేండ్‌రెవిన్యూ పెంచేవిషయంలోను స్థిరమైననిర్ణయాలు చేసేంతవరకు, ఒకసంవత్సరంవరకు మాత్రమే యీ సర్చార్జి విధించబోతున్నామని ఆరోజున చెప్పారు వారు ఆ విధంగా నోటిమాటలతో చెప్పటమే కాకుండా, 1956 సంవత్సరంలో శాసనసభలో ప్రవేశపెట్టిన బిల్లుయొక్క "ఆబ్‌జక్ట్స్ అండ్ రీజన్స్" లో యీ విధంగా వ్రాశారు

"Pending finalisation of measures for raising additional land revenue it is necessary to enact an ad hoc measure which yields some additional land revenue immediately"

తాత్కాలికంగా ఒక సంవత్సరానికి మాత్రమే యీ బిల్లు తీసుకువచ్చామని అప్పుడు చెప్పారు. "ల్యాండ్ రెవిన్యూను ఇతర విధాల పెంచేందుకు ఆలోచన చేస్తున్నాము. అది స్థిరీకరణ చేసేంతవరకే యీ సర్చార్జి వసూలు చేస్తాము" అని అన్నారు. 1957 వ సంవత్సరం వచ్చేటప్పటికి సర్చార్జి విధించటం తాత్కాలికం, అన్నది పోయి, శాశ్వతంగా మారిపోయింది ఈ సర్చార్జి విధించటమును ప్రజలకు నచ్చచెప్పటము చాలా కష్టము అవుతుంది.

యస్ ఇ యస్ ఖ్లాక్స్ ఎక్కువ అవటంవల్ల రెవిన్యూ కొతాలో లోటు ఎక్కువ అవుతున్నది అందుచేత యీ లోటు ముందు సంవత్సరాలలో అయినా తగ్గుతుందనే నమ్మకం లేకుండా పోతున్నది బిల్లు సెలెక్ట్ కమిటీ నుంచి వచ్చిన తర్వాత సర్ఛార్జి రేట్లు మారినవి 5 ఎకరాలుగల రైతు పెద్ద భూస్వామి కాడు పెద్దరైతుకూడ కాదు అతడు సంవత్సరానికి ఒకటి రెండు సార్లు కూలీకి కూడ పోవలసి ఉంటుంది ఈ సర్ఛార్జి అతనిమీద విధిస్తే, ఎంత భారం అతనిమీద పడుతుందో ఆలోచించవలసి ఉన్నది సామాన్యంగా గుంటూరు జిల్లా ప్రాంతాల్లో డ్రయిలాండ్ ఎసెస్‌మెంట్ ఎకరానికి రెండున్నర రూపాయలు ఉంటుంది

"Enhancement due to standardisation of Land Revenue Act, 1956" అని ఒకటి ఉన్నది దానివల్ల రూపాయికి రెండు అణాల వంతున పన్ను పెంచారు దాని ప్రకారం రు 2-8-0 కు 5 అణాలు పెరిగింది అప్పుడు మొత్తం ఎసెస్‌మెంట్ 2-13-0 అయింది దీనిమీద రూపాయికి 5 అణాలు సెస్సు పెట్టుకొంటే 14 అణాలు అవుతుంది 14అణాలు,2-13-0 కలిపి మొత్తంగా 3-13 0 ఎకరానికి అయింది 5ఎకరాలు ఉన్న రైతుకు 18 రు 44 నయాపైసలు అవుతుంది ఈ డబ్బుమీద సర్ఛార్జి 13 నయాపైసలు చొప్పున రు 2-14-0 అవుతుంది ఇదంతాకలిపి మొత్తం ఎసెస్‌మెంట్ 30 రు 58 నయాపైసలు అవుతుంది 5 ఎకరాలు ఉన్న రైతు సాధారణంగా ఒక ఎకరంలో మెరపతోట వేసుకొంటాడు రెండు ఎకరాలలో వేరుసెనగ వేసుకోవటం జరుగుతుంది వేరుసెనగకు ఎకరానికి 2 రు చొప్పున, మెరపకాయకు ఎకరానికి 3 రు చొప్పున, మొత్తం 5 రు స్పెషల్ ఎసెస్‌మెంట్ అతడు కట్టవలసిఉంటుంది లాండ్ ఆసెస్‌మెంట్ రు 30 58 న పై స్పెషల్ చార్జి 5 రు కలిపి, మొత్తం రు 35 58 న పై అవుతుంది ప్రజల అభివృద్ధికొరకు మనం తలపెట్టిన రెండవ పంచవర్ష ప్రణాళికకు ముందు యీ విధంగా రేట్లు ఉన్నాయి—రు 2-8-0 ఒరిజనల్ ఎసెస్‌మెంట్, 0-5-0 సెస్సులు ఉన్నాయి ఆ ప్రకారం 5 ఎకరాలుగల రైతు రు 16 56 న పై చెల్లించవలసి ఉంటుంది కాని, 1957 వ సంవత్సరం వచ్చేటప్పటికి అతడు రు 35 58 న పై కట్టవలసివచ్చింది అంటే 19 రు. హెచ్చుగా కట్టవలసివచ్చింది 5 ఎకరాలు ఉన్నటువంటి రైతు యీ రోజున 118 పర్సెంట్ హెచ్చు శిస్తు కట్టటము అయినది 5 ఎకరాలు మాగాణి ఉన్నటువంటి రైతుకూడ అసలుకు 45 పర్సెంటు హెచ్చుగా యీరోజు

చెల్లించవలసివస్తోంది మనము ద్వితీయ పంచవర్ష ప్రణాళికను ఎవరి అభివృద్ధికొరకు ఏలపెట్టామో, వారికి అభివృద్ధి చేకూరిందా లేదా అని ఆలోచించుకొంటె, వారికి ఏమాత్రం అభివృద్ధి చేకూరలేదు పైగా పన్నులభారం చాలా ఎక్కువ అయింది వాళ్ళ ఆదాయం పెరిగిందా అని ఆలోచించకుండా, వాళ్ళ తాహతు పెరిగిందా అని ఆలోచించకుండా వాళ్ళమీద యీ పన్నులు వెయటం ఏమాత్రం సమంజసంగా ఉండదని చెబుతున్నాను నిన్నగాక మొన్ననే ఇక్కడ ఫుడ్ మినిస్టర్‌గారు ఆహారసమస్యగురించిన చర్చ సందర్భంలో కొన్ని లెక్కలు ఇచ్చారు. వారు చెప్పినదానినిబట్టి, రైతుల ఆర్థిక స్థితి ఏవిధంగాను పెరగలేదని మనకు తెలుస్తుంది

[*Sri S Ranganatha Mudaliar in the Chair* ]

రైతులు కొనుక్కునే వస్తువులకు ధరలు యీ విధంగా ఉన్నవి వారు కట్టుకొనే ధోవతులకు 453,441,439,531 శాతం చీరెలకు 380,388,375,400 షర్టింగ్ 527,456,493,582 గా ధరలసూచి వున్నది 3 సంవత్సరములలో శాతం అయినది

ఈ విధముగ ప్రతి వస్తువు కూడ కొనుక్కునేవాటికి ధరల index పెరిగిపోతున్నది అమ్ముకునే వాటికి చాలా తక్కువ ఉన్నట్లుగ కన్పిస్తున్నది ఈ విషయము మన Food Minister గారు చెప్పడమే కాకుండా అశోక మెహతాగారి అధ్వర్యమున వేసిన కమిటీవారు కూడ పంటలకు ధరలు పడిపోయినవని వారి నివేదికలో వెలిబుచ్చారు 1953 వ సంవత్సరమునుంచి 1956 వరకు చాలా తక్కువ రకమైన బియ్యము ఎగుమతి అయినవి అవి అక్కుళ్ళ గరికలు వాటికి మణుగు ఒకటింటికి ఎగుమతి ధరలు ఇలా ఉన్నవి

| | | రు | అ | పై |
|---|---|---|---|---|
| 1953 సం॥ లో | — | 41 | 0 | 0 |
| 1954 ,, | — | 31 | 0 | 0 |
| 1955 ,, | — | 28 | 0 | 0 |
| 1956 ,, | — | 35 | 0 | 0 |

ఈ విధముగ ధరలు ఉన్నవి. 1953 వ సం॥ లో ఉన్న రేట్లకంటె 1956 వ సం॥ వచ్చేటప్పటికి చాలా తక్కువ ధర ఉన్నట్లు నిదర్శనముగ కన్పిస్తున్నది కాబట్టి అయిదేసి ఎకరాలు ఉన్న చిన్న చిన్న రైతులకు ఏ మాత్రము కూడా

గిట్టుబాటుగ ఉండడము లేదని మొన్న బడ్జటుప్రసంగములో Agriculture Minister గారు కూడ చెప్పారు మాగాణీ పంట విషయములో ధియ్యము మణుగు ఒకటికి రు 25/- లు కనీసపుధర అయినా ఉంటేనేగాని మధ్యతరగతి రైతులకు గిట్టుబాటుగ ఉండదని చెప్పారు ఇలాంటి పరిస్థితులలో రైతుల ఆర్థిక పరిస్థితిబాగు పడకపోగా, ఆ నాటికానాటికి పరిస్థితి బలహీనమై పోతున్నదని స్పష్టమగుచున్నది అంటే నూటికి 15 పాళ్ళు ఆర్థికంగా రైతులు దిగజారి పోతున్నారు రైతులు యిలాంటి దుర్భరస్థితిలో ఉండేటప్పుడు ప్రభుత్వము ప్రతిసారి ఏదో ఒక రూపములో పన్నులు పెంచుకుంటూ పోతుంటే రైతులు మరింత ఆర్థికంగా దెబ్బతినడమేతప్ప మరేమికాదు ఇప్పటికే వారు పన్నులు చెల్లించలేని స్థితిలోఉన్నారు అలాంటిది యీ సర్చార్జి వగైరాపన్నుల వల్ల వాళ్ళకు మరింత భారము ఎక్కువచేసి నట్లవుతున్నది రైతుల పరిస్థితి యీ విధముగా ఉంటే, యిక వారికి డబ్బు ఎట్లా చేకూరుతుంది? దీనిని బట్టి వారి ఆర్థిక పరిస్థితి బాగుపడే అవకాశము కన్పించదు ఈ విషయములో ప్రభుత్వము రైతులపట్ల సానుభూతి చూపించడము అవసరమని నామనవి

తరువాత land revenue collections విషయము వచ్చేటప్పటి కల్లా village officers రైతులకు సరియైన లెక్కలు చెప్పరు అందువల్ల రైతులకు మరింత కష్టముగ ఉంటున్నది 1956 వ సంవత్సరపు assessment ప్రకారము ఎంతపెరిగింది, 1957లో ఎంతపెరిగింది, ఇప్పుడు యీ నాడు రెవిన్యూమంత్రిగారు తీసుకుని వచ్చి ప్రతిపాదించిన మూడు రకాల పన్నుల వల్ల ఎంతపెరిగింది, 1956 వ సంవత్సరములో ఉన్న Wet assessment ఎంత వరకు పెరిగింది? దానిమీద సర్చార్జి పన్ను ఎంత పెరిగింది? యివి అన్ని ప్రభుత్వమునకు వివరంగా తెలియవా అని అంటున్నాను రైతులలో పేదవాళ్ళు ఉంటారు భాగ్యవంతులు భూస్వాములు ఉంటారు వారికి ఎంతహెచ్చించినప్పటికినీ పెద్ద పెద్ద మొత్తములైనా కూడ, కట్టుకోగలరు నిజంగా పేదరైతులు, ఆర్థికంగా బాధపడే వాళ్ళు ఉంటుంటే, వాళ్ళమీద యిన్నిరకాల పన్నులు వేయడము న్యాయమా అని అంటున్నాను వాళ్ళ ఆర్థికపరిస్థితిని ప్రభుత్వము కొంత సానుభూతితోనైనా ఆలోచించిందా అని నాప్రశ్న. వాళ్ళు యిప్పటికే ఎన్నో యిబ్బందులు పడుతూ ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తున్నారు. ఇంకను పన్నులు వేసి బాధించడము న్యాయము కాదు పేదరైతుల యొక్క కష్టాలను గురించి ఒక కవి యీ క్రింది విధముగ పద్యరూపంలో చిత్రించాడు.

అసలు సిస్తులుగాక, అభివృద్ధి శిస్తులు
పెంపుశిస్తులు, అదనంపు శిస్తు
నీటి తీరువ శిస్తు, ఏటితీరువ శిస్తు
రెట్టిమొదలే పదిరెట్ల శిస్తు
ఒరము ఛేదపు శిస్తు, తిరిగి లోకల్ శిస్తు
గూడవేటుకు శిస్తు, గులకరొడ్లకు శిస్తు
రాత్రింబవలు, సర్వేరాళ్ళ శిస్తు
ఇంకనెన్నియు శిస్తులు, యివ్వలేక
దండుగల క్రింద, పంటధారబోసి
అన్నమనునది చాలక అలమటించు
రైతులింకేమి సేద్యాలు జేతురయ్య '

ఈ విధముగ వరసబెట్టి రకరకాలుగ direct taxes రైతుల మీద పెస్తూపోతూంటే, వారు చాలా బాధపడవలసి వస్తుంది పంటలు పండించటానికి వాళ్ళు ఎండలో చెమటకు ఓర్చి పంటను సాధించే పేదరైతాంగము, పండించిన పంట కూడ కుటుంబ పోషణకే చాలక కష్టపడుతున్నారు తిండికే చాలని రైతులు యితర వృత్తులు చేసుకుని జీవిస్తున్నారు వ్యవసాయము successful గా చేయటానికి వారికి యితర facilities కూడ లేవు ఈ విషయములు ఆ కవి గుర్తించి యీ క్రింది విధముగ వర్ణిస్తు ఇంకొక పద్యము వ్రాశాడు అదేమిటంటే.

నెలజీతములు లేవు, అలవెన్సులును లేవు
కరువుభత్తెము లేదు, బిరుదులేదు
ఇంక్రిమెంటులు లేవు, ఇతర గ్రాంటులు లేవు
యేలమి పెన్షను లేదు, సెలవులేదు
అంచ బిల్లులు లేవు, బెంచి బల్లలులేవు
ట్రావెలింగును లేదు, డ్రస్సు లేదు
డిన్నరులు లేవు. మన్ననలు లేవు
శాల్యూటు లేదు, యే వాల్యూ లేదు
రెక్కలును ముక్కలొనరించి - రేయిబవలు
పొలము బెకలించి చెమట చుక్కలను రాల్చి

ఖర్చులకు పంటలు గట్టి కడుపునిండ ।
తిండిజాలక కృసించుచుండె రైతు ॥

ఈ విధముగ ఆ కవి రైతు యొక్క కష్టాలు వర్ణించాడు అంటె, అతడు రైతుపరిస్థితిexaggerate చేశాడు అని అనుకోకుండా ఉంచే, రైతుయొక్క పరిస్థితి ఇది నిజమేమో ననిపిస్తుంది రైతుల యొక్క ఆర్థికస్తోమతు కూడ ప్రభుత్వం కనిపెట్టి పన్నులు వెయవలెనని నా మనవి రెండవ Financial Commission వారు మన State కు special grant క్రింద 4 కోట్ల రూపాయలు యిచ్చారని వింటున్నాము కాని మనము అనుకొన్నంత సొమ్ము యివ్వలేదు కాని, కొంత ఆశాజనకంగానే ఉన్నదని అన్నారు రెవిన్యూ మంత్రిగారు కనీసము రైతులయొక్క ఆర్థిక పరిస్థితి బాగుపడే వరకైన యీలాంటి direct taxes వేయడం ఆపితే మంచిదేమో నని నా అభిప్రాయము మంత్రిగారు యీ విషయము ఆలోచించవలసిందిగా కోరుతున్నాను

శ్రీ కె వెంకటరావు - అయితే గౌరవసభ్యుడు చెప్పేది చూస్తే, దీనిని యింతటితో ఆపివేసి, మరల ప్రజాభిప్రాయము కొరకు పంపించి circulate చేయమనేనా ?

శ్రీ బి వి శివయ్య - ప్రజాభిప్రాయమునకు పంపండి, circulate చేయండి, అనేమాట నేను చెప్పడములేదు

శ్రీ కె వెంకటరావు - ఆ మాట అనలేదు కాని, ఆ అర్థము వచ్చేటట్లుగా మాత్రము అంటున్నారు

శ్రీ బి వి శివయ్య - ఆ విషయము గురించి వచ్చినప్పుడు ఏమి చెప్పబోతానో యిప్పుడు చెప్పదలచలేదు అందువల్ల ఈ బిల్లును ప్రజాభిప్రాయము కొరకు circulate చేయమంటున్నానని మంత్రిగారు అనుకోనక్కరలేదు Financial Commission వారి రెండవ రిపోర్టు మనము చూచాము రైతుల యొక్క ఆర్థిక పరిస్థితి ఎంతవరకు అభివృద్ధి అయినదనే విషయము పరిశీలించి, ప్రస్తుతము ఈ సర్చార్జి వగైరా పన్నులు ఆపి, వాళ్ళయొక్క ఆర్థిక స్థితికి అనుగుణ్యముగ వేరే బిల్లును తేవలసిందని సలహా యిస్తూ, విరమిస్తున్నాను

నరసింహమూర్తి (అమలాపురం జనరల్) - అధ్యక్షా, ఈ రోజున మంత్రి గారు ప్రవేశపెట్టిన సర్చార్జి బిల్లును నేను సమర్థిస్తున్నాను-కాని నేను, యీ విషయముగా ఒక్క సలహామాత్రము మంత్రిగారికి యివ్వదలచాను ఈ సెషనులో మంత్రిగారు మూడు రకాల పన్నుల బిల్లులు ప్రవేశ పెట్టారు గత బడ్జటు సమావేశములో గూడ పన్నులు హెచ్చింపుకు బిల్లు తెచ్చారు, గత సం॥ పన్నుల బిల్లులు తెచ్చారు ఈ విధముగ ప్రతి సంవత్సరము, ఎసెంబ్లీ సెషను వచ్చినప్పుడల్లా మంత్రిగారు Land Revenueను ఏదో విధముగ హెచ్చు చేయడానికి పన్నులపైన పన్నులు వేస్తుపోయాంటే పేదరైతాంగము భరించగలదా, ఇది వాళ్ళు హర్షించగలరా అని నా అనుమానము ఆనాడు యీ బిల్లును మంత్రిగారు ప్రవేశబెట్టి, దీనిని సెలెక్టు కమిటీకి పంపేముందే, యిది సవ్యమైన పద్ధతి కాదని చెప్పాను ప్రతిసారి, ప్రతి సంవత్సరము కూడ ఏదో విధముగ పన్నులు హెచ్చించటానికి ప్రభుత్వము ప్రయత్నిస్తూంటే, రైతాంగము చిరగబడుతారు ప్రభుత్వంమీద ప్రజలకు ఉన్నగౌరవము, విశ్వాసము సడలి పోతుందనుట నిస్సందేహము వ్యవసాయదారుడు కష్టజీవి కష్టపడి పంటలు పండిస్తాడు పండించినదానిలో ఖర్చులకైనా మిగలవలెగదా: ఏదైనా ఆదాయము మిగిలితె, అది అమ్మి ప్రభుత్వమునకు పన్నులు కిట్టగలడు మిగలకపోతే ఎక్కడినుంచి కట్టగలడు? అతనికి అప్పుడు ఉండేదోవ, అప్పు చేయడమే అప్పుచేస్తే తీర్చే స్తోమతు ఉండాలి అప్పు తీర్చే స్తోమతు ఎట్లా వస్తుందో ప్రభుత్వమే గుర్తించాలి రైతుకు ఆదాయము ఎంతవస్తుందో, దాని మీద పన్ను వేయడమే ఉత్తమ మార్గమనిపిస్తున్నది రైతులలో పెద్దవాళ్లు ఉన్నారు పేదవాళ్లు ఉన్నారు ఇద్దరికి సమానముగ ఆదాయము వస్తూఉంటే సమానమైన రేటులో పన్నువెస్తూఉంటే, పెద్ద ఆసామి తనకువచ్చే ఆదాయములో మంచి, మిగిల్చి, అమ్మి పన్ను కట్టుతాడు. చిన్నవాడికి మిగిలేదే లేకపోతే పన్ను ఎట్లా కట్టగలడు? కాబట్టి ఈ పన్నుల విధానము మార్చాలి ఆదాయము మీదనే, పన్ను వేసే పద్ధతి ప్రభుత్వము అవలంబిస్తే, పేదరైతు అయినా అంతగా బాధపడడు ప్రభుత్వానికి కూడ ఖర్చులు ఆనాటికానాటికి ఎక్కువ అవుతూ ఉన్నవని ఎప్పటికప్పుడు పన్నులను ఉద్భవింపజేస్తూఉంటే, ఆ పన్నులు రైతులవద్దనుంచి రావాలంటే, వారికి గూడ ఆదాయము పెంపు జేసే సదుపాయములు కలుగజేయాలిగదా: ఆదాయముమీద పన్ను విధించితే, ప్రభుత్వానికి మరింత ఆదాయము చేకూరగలదు అయిదు ఎకరాలు, పది ఎకరాల వారిని మినహాయించి, అంతకంటె పైన భూవసతిగలవారి మీద ఆదాయమును బట్టిఏదో ఒక రేటులో పన్ను విధించడము ఉత్తమమైన పద్ధతి

ఏ రైతైనా తనయొక్క ఆదాయము పైన పన్ను కట్టడానికి బాధపడడు. ధాన్యానికి ధరలు పెరిగినవని అన్నారు మంత్రిగారు ధరలు పెరిగినా, అమ్మకోటానికైనా రైతుకు ఆదాయము మిగలవలెగదా ' వచ్చే ఆదాయమే కుటుంబపోషణకు, వ్యవసాయపు ఖర్చులకు చాలి, చాలకుండా ఉంటూ ఉంటే అమ్మకోటానికి ఆదాయము ఎక్కడిది ' ధరలు పెరిగినను, పేదరైతుకు లాభించేది ఏమీలేదు పెద్ద పెద్ద వాళ్ళకే లాభము ఇప్పటినుంచి అయినా ఎవరెవరికి ఎంతెంత ఆదాయము వస్తుంది, అతనికి ఖర్చు ఎంత,అనే వివరాలు కట్టుదిట్టమైన పద్ధతిమీద ప్రభుత్వము సేకరించే ఏర్పాటు చేయాలి ఆదాయము మీద పన్నువేస్తే ఎక్కువ ఆదాయము వచ్చేవారికి ఎక్కువ పన్ను, తక్కువ ఆదాయము వచ్చే వారికి తక్కువపన్ను వేసే పద్ధతి ప్రభుత్వము అవలంబిస్తే, ప్రజలకు ప్రభుత్వంమీద విశ్వాసము పెరుగుతుంది పేదరైతులనుంచి ఆందోళన ఉండదు కాబట్టి ప్రభుత్వము యీ సలహానుగురించి దీర్ఘాలోచన చేసి, సాధ్యమైనంతత్వరలో ఆదాయముమీద పన్ను వేసేపద్ధతిని అమలులోనికి తీసుకవస్తుందని ఆశిస్తున్నాను

ఇకపోతే, Irrigation channels ఉంటూ ఉన్నవి ఈ కాలువలు సాధారణముగా, నాలుగు అయిదు మైళ్లు మొదలుండి, పదిహేను మైళ్లు వరకు గూడ పోతూ ఉంటూఉన్నవి గోదావరి, కృష్ణా డెల్టా ప్రాంతాలలో కాలవలు మెండుగావున్నవి ఈకాలవలు మొదటి రీచ్‌లో ఉన్న భూమిలో ఎకరము ఒకటికి 20, 25 బస్తాలకు పైగా పండడము, పోను పోను చివర రీచ్‌లో ఉండే భాగములకు నీరు అందక ఎకరానికి మూడు నాలుగు బస్తాలు కూడా పండకపోవడము చూస్తూనే ఉన్నాము ఇలాంటప్పుడు ఆదాయము ఎక్కడ చూచినా ఒకే విధముగా ఉండడము లేదని తెలుస్తున్నది 20, 25 బస్తాలుదాకా పండుతున్నచోట ఆదాయమునకును, మూడు నాలుగు బస్తాలు పండిన చోట, ఆదాయము తక్కువగా ఉన్న చోట్లలోనూ భేదమున్నది ఆదాయము ప్రకారము పన్నుకూడ తగ్గించవలసి వుంటుంది ఆదాయము లేని వారికి ధర పెరిగినా ప్రయోజనమేమీ ఉండదు అందువల్ల ఒకే రేటులో పన్ను వేయడము న్యాయము కాదు గనుక ఆదాయముమీద పన్ను వేయడము న్యాయము, ధర్మముకూడ కాబట్టి మంత్రిగారు యిప్పటి పన్ను విధానమును మార్చి, సాధ్యమైనంత త్వరలో ఆదాయము మీద పన్నువేసే బిల్లును తయారు చేయించి, ప్రతిపాదించ వలసిందిగా కోరుతున్నాను కాబట్టి ప్రస్తుతము యీ Surcharge Tax Bill ను ఆపివేయ వలసిందిగాను ఆదాయపు పన్ను బిల్లును త్వరలో తేవలసిందిగాను కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల) - అధ్యక్షా, ఈ మూడు బిల్లులు కలిసే వున్నాయి కాబట్టి ఒకదాని మీద మాట్లాడినా మరొకదానిమీద మాట్లాడినా మొత్తం అంతా రైతులకు సంబంధించిన భాగం ఇప్పుడు మనం అదనంగా యీ పన్నులను వేసుకోగలిగిన పరిస్థితి వుందా, లేదా? అన్న విషయంలో ఎవరి అభిప్రాయాన్ని వారు కలిగి వుండవచ్చు ఎందుకంటే, "ఇవాళ వ్యవసాయం లాభసాటిగా లేదు అందువల్ల పన్నులు అదనంగా వేయడం న్యాయంకాదు" అన్నధోరణిలో కొంతమంది సభ్యులు మాట్లాడుతున్నారు కాని మనం పంచవర్ష ప్రణాళికలు వేసుకుని యిప్పుడు ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో వున్నాము బ్రహ్మాండమైన ప్రాజెక్టులను నిర్మించుకుంటున్నాము ఉదాహరణకు నాగార్జునసాగర్ ప్రాజెక్టును తీసుకుంటే 10 సంవత్సరాల కాలంలో 120 కోట్ల రూపాయలను ఆ ప్రాజెక్టు నిర్మాణానికే మన ప్రభుత్వం ఖర్చుపెట్టడానికి పూనుకుంది బహుశః, మనం యింతకుముందు వేసుకున్న భూమి శిస్తు వల్ల గాని నిన్న జరిగిపోయిన Wet assessment వల్ల గాని, యివ్వాళున్న Surcharge వల్లగాని, రేపు రాబోయే వాణిజ్య పంటలపై పన్నువల్ల గాని అంతా కలిపి 10 కోట్ల రూపాయల ఆదాయము వస్తుందో రాదో చాలా సందేహము. ఈనాడు మనకున్న Village, Officers Village Headmen యింకా అనేక తరగతుల ఉద్యోగుల జీతభత్యాలను లెక్కలోకి తీసుకుంటే బహుశః అసలు Land Revenue వల్ల ప్రభుత్వానికి అట్టే ప్రయోజనం లేదేమో అనే పరిస్థితులు కూడా వున్నాయి రైతులు నేడు సంతృప్తికరంగా వున్నారా? ఈ పన్ను భరించడానికి సంసిద్ధంగా వున్నారా, అంటే రైతుకు అసంతృప్తిగా వుందన్న విషయాన్నిమాత్రం నేను అంగీకరిస్తాను, ఎందుకంటే యీనాడు ప్రభుత్వం చేస్తున్న యావత్తు సదుపాయాలు కూడా పేదరైతుకు అందుతున్నాయా, లేదా అనేవిషయం ఆలోచించినప్పుడు సన్నకారు రైతులకు ప్రభుత్వం చేసే-సహాయం పూర్తిగా అందడం లేదనే విషయంలో వివాదం వుండవలసిన అవసరంలేదు.తక్కావీ loans వున్నాయి, Agricultural improvement loans వున్నాయి; Tractors వున్నాయి, వీటన్నిటి కోసము, వ్యవసాయాభివృద్ధికోసము, అతివృష్టి అనావృష్టి వలన బాధపడేవారికోసము కోట్లకొలది రూపాయలు అప్పులుక్రింద పంచుతున్నాము దురదృష్ట వశాత్తు దేశం మొత్తంమీద సన్నకారు రైతులకు యీ సహాయం అందడం లేదు. State Co-operative Banks వున్నాయి. Marketing federations నిర్మాణం చేస్తున్నాము. State

Cooperative Bank కు Reserve Bank of India నుండి కొన్ని కోట్ల రూపాయలు వస్తున్నాయి రైతు చేస్తున్న ప్రతి నూరు రూపాయల అప్పులో 10% లేక 12% మాత్రమే సహకార సంఘాలు అప్పులు యివ్వ గలుగుతున్నాయి

ఈ 10 % లేక 12 % వరకయినాసరే సన్నకారు రైతులకు అందుతున్నదా అంటే, లేదు సహకార ఉద్యమంలో అక్కడక్కడ స్వార్థపరులున్న కారణం వల్లనో, లేక యితర కారణాలవల్లనో సన్నకారు రైతులకు అప్పులు అందకుండా పోతున్నాయి తరువాత Land Mortgage Bank s వున్నవి అక్కడ ప్రతి సంవత్సరం మన ప్రభుత్వం సుమారు 80 లక్షల రూపాయల వరకు debentures కు హామీ యిస్తుంది ఈ డబ్బు, భూములను అభివృద్ధి చేసుకోడానికి చిన్న చిన్న రైతాంగానికి చేరుతున్నదా అంటే, లేదు. బాగా పెద్దగా వున్న రైతులకు విశేషంగా అందుతున్నాయి అందువల్ల యీ సదుపాయాలకు సంబంధించిన వివరాలను సేకరించుకుని సన్నకారు రైతులకు సహాయం లభించే పరిస్థితి తీసుకునివచ్చినప్పుడు మేలుకలుగుతుంది ఆ విధంగా లేనప్పుడు పన్నులు వేస్తే రైతులు ఆందోళన చేస్తారని గాని అసంతృప్తి చెందుతున్నారని గాని బాధపడడంలో అర్థంలేదు వాణిజ్య పంటలమీద పన్ను రేపు రాబోతున్నది వాణిజ్య పంటల సందర్భంలో రైతులకు జరుగవలసిన సహాయం జరగడంలేదు వాణిజ్య పంటలలో వేరుశనగ హెచ్చుగా పండుతున్నది ఈ వేరుశనగను పండించే రైతులకు న్యాయంగా రావలసిన ధర రాబట్టడానికి ఇటు రాష్ట్రప్రభుత్వం గాని, అటు కేంద్రప్రభుత్వంగాని సరైన విధానాలు అవలంబిస్తున్నయా-అంటే, సరైన విధానాలు అవలంబించడంలేదు. ఇవ్వాళ వేరుశనగగాని, వేరుశనగనుండి తీసిన నూనెగాని విదేశాలలో హెచ్చు ధరకు అమ్ముకోడానికి అవకాశాలున్నాయి మనదేశంలో తాతాగారు,బిర్లాగారు, మద్ది సుదర్శనంగారు, మొదలయిన వారు వనస్పతి ఫ్యాక్టరీలను పెట్టారు వాటికి కావలసిన వేరుశనగ లభ్యం కాకపోతుందేమోనని, వారి పెట్టుబడికి నష్టం వస్తుందని, రైతులకు లాభం వున్నాసరే లేకపోయినా సరే - వేరుశనగ ఎగుమతిని నిషేధించి, యావత్తు వేరుశనగను యీ ఫ్యాక్టరీలకు అమ్మవలసిన దంటున్నారు "తాతాగారు, బిర్లాగారు, బ్రహ్మాండంగా పెట్టిన factory లకు కావలసిన వేరుశనగ అంతా మన రైతు లివ్వకపోతే ఎవరిస్తారు ? అందుచేత ఎగుమతిని ban చేస్తాము" అంటున్నారు. డాల్డా ఉపయోగించడం వల్ల, వనస్పతి నూనె ఉపయోగించడం వల్ల, మనుష్యుల శరీరారోగ్యము క్రమంగా

చెడిపోతున్నదని చాలామంది అంటున్నారు అనుభవంలో తెలుస్తున్నదికూడా అదె 12 కోట్ల రూపాయల కోసం దాదాపు 20 లక్షల ఎకరాలు సేద్యంచేస్తున్న కోటిమంది రైతాంగం ఆర్థిక పరిస్థితులను చక్కపరచడానికి మారుగా వారి నింకా నలిగించడానికి, యింకా క్రిందకు నెట్టడానికి నేడు ఇండియా ప్రభుత్వం ప్రయత్నంచేస్తుంటే ఆవిధానంలో మార్పుతీసుకు రావడానికి మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గట్టిగా కృషిచేయాలి 12 కోట్ల రూపాయలు పెద్ద నష్టం కాదు Oils ను export చేసుకోడానికి అనుమతి యిస్తే, వెరుశనగపప్పు ఎగుమతి చెసుకోడానికి అవకాశం యిస్తే, వాటిమీద రవంతయినా సరె export duty వెసినట్లయితే యివ్వాళ ప్రభుత్వానికి కావలసిన ఆదాయము రావడానికి అవకాశం వుంది తాతాగారి, బిర్లాగారి, సుదర్శనంగారి 12 కోట్ల రూపాయలమీద ఆదాయము రాదేమోనని బాధపడవలసిన పరిస్థితులు లేవు అలానే శ్రీ కాకుళం జిల్లాలొ jute పండిస్తున్నారు Jute ఎగుమతికోసం ఏవయినా ప్రత్యేక సౌకర్యాలున్నాయా ? అని అడుగుతున్నాను నిన్నమొన్నటి వరకు పుట్టి 700 రూపాయలు ఖరీదు చేస్తూండేది ఇవ్వాళ పుట్టిధర 145 రూపాయలకు పడిపోయింది ఎందుకు పడిపోయింది?, రైతుల ఆర్థిక పరిస్థితిని చక్కచేయడానికి మన ప్రభుత్వం శ్రద్ధగా ప్రయత్నంచేస్తే యివ్వాళ శ్రీకాకుళం జిల్లాలొ గోగును పండిస్తున్న రైతాంగం ఆర్థికపరిస్థితి బాగుగనే వుండేది దీనికికూడా అదే మిషపెట్టి export కావడానికి వీలులేదన్నారు ఎందుకంటే క్రొత్తగా జనపనార మిల్లులు పెడుతున్నామని, నూలుబట్టలను లేక wollen బట్టలను తయారు చేయడానికి సాధ్యమయితే యీ గోగునారను సన్న సన్న staple తీసి, ఉపయోగించడానికి అవకాశం వుందా, లేకపోతే యితర రకాల బట్టల కుపయోగించడానికి అవకాశం వుందా, అని textile మిల్లులు పరిశోధనచేస్తే యీ దేశములో పండిస్తున్నటువంటి గోగునారను విదేశాలకు పంపించి రైతులు అదనంగా డబ్బు రాబట్టుకోడానికి ఏ విధమైన అవకాశాలు కలిగించని ఫలితంగా మనరాష్ట్రంలొ గోగు, జనపనార పండించే రైతులకు విశేషమైన నష్టం సంభవిస్తున్నదని నేను చెబుతున్నాను పుట్టి 700 రూపాయల నుంచి 145 రూపాయలకు పడిపోయినందువల్ల రైతుల ఆర్థిక పరిస్థితులను చక్కచేయడానికి సరైన ప్రణాళిక మనముందు లేదు కాబట్టి ఎకరానికి 2 రూపాయలు వేస్తే, రూపాయికి అణా Surcharge వేస్తే కంటగించుకుంటారు, అసంతృప్తి చెందుతారు. ప్రభుత్వాన్ని కాదంటారు అనేది యీరోజున మాత్రంలేదు. ఇవ్వాళ రైతులకు సంబంధించిన అవసరాలను తీర్చడానికి

మనం యేమిచేస్తున్నాం ? మిరపకాయల పంట ఉన్నది రాష్ట్రంమొత్తంమీద ఆంధ్రప్రదేశ్‌లో చాలా విశేషంగా మిరపకాయలు పండిస్తున్న అగ్రతాంబూలం గుంటూరు జిల్లాది కాని దురదృష్టవశాత్తు మనకు విదేశవ్యాపారం చేయడం చేతకాని ఫలితంగా, రైతులకు చొరవలేనిఫలితంగా ఎగుమతివ్యాపారం కూడా మధ్యవర్తుల చేతులలోనే వుండిపోయింది

ఆ మధ్యవర్తులు ఆంధ్రదేశానికి సంబంధించిన వర్తకులు కారు గుంటూరులో పండిన మెరపకాయలను మదరాసులోని నాడార్ మర్చెంట్సు కొని, సిలోన్‌కు ఇండోనేషియాకు ఇంకా యితర దేశాలకు ఎగుమతిచేస్తారు. ఆంధ్రదేశంలో వున్న మెరపకాయలు మద్రాసు వర్తకులు కొని మద్రాసు రేవు నుండి ఎగుమతి చేస్తున్నారు కనుక మద్రాసులో వర్తకులకే విదేశాలకు ఎగుమతి చేయటానికి ఇండియా ప్రభుత్వం కోటా ఇస్తున్నది కాని ఆంధ్ర దేశంలో వున్నవారికి కోటాలు ఇవ్వటంలేదు గత 3 సం॥ల నుండి మనం ఆందోళన చేయగా ఇప్పుడు ఆంధ్రదేశానికి కోటా ఇచ్చారు మరల నెల రోజుల క్రితమే దానిని మార్చారు Madias Port కు Cocanada poit కు కోటా నిర్ణయిస్తున్నాము, కాని ఆంధ్రకు ప్రత్యేకంగా కోటా లేదని చెప్పారు ఆంధ్రదేశములో అదనముగా మిరపకాయలు పండించినా ఎగుమతి విధానములో ఇండియా ప్రభుత్వం అవలంబిస్తున్న ఈ విధానమువల్ల ఆంధ్రదేశములోని మధ్యవర్తులకు లాభంకల్గదు ఇతర రాష్ట్రాలలోని వర్తకులు ఇండియా ప్రభుత్వమును లొంగదీసుకొని లాభాలు గడిస్తున్నారు. అందువల్ల ఆంధ్రదేశంలోనిరైతులకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టటానికి మన ప్రభుత్వం సరైన పథకాలను వేస్తున్నదో లేదో మనం ఆలోచించవలసిన అవసరం వున్నది ఈనాడు మెరపకాయలు పండించే రైతులు ఎకరానికి 100 గాని 200 గాని పన్ను వేసినా ఇచ్చుకోటానికి సంసిద్ధంగా లేరనేది ఆధారంలేని వాదంగా కన్పిస్తున్నది.

శ్రీ కె ఎల్ నరసింహారావు (ఎల్లందు - జనరల్) - అధ్యక్షా ! ఇవాళ డిస్కషన్ సర్చార్జి పైన జరుగుతున్నదా లేక కమర్షియల్ క్రాప్స్ మీద జరుగుతున్నదా ?

శ్రీ ప్రగడ కోటయ్య - రైతులకు సంబంధించిన అన్ని సమస్యలమీద మాట్లాడ వచ్చు ఇవాళ భూమి శిస్తుమీద సర్చార్జి వేస్తున్నాము, నిన్న Wet assessment వేశాము రేపు కమ్మర్షియల్ క్రాప్స్ మీద సర్చార్జి వేయబోతున్నాము. పన్నులు వేయటానికి వీలులేదు, పనులు మాత్రం జరగాలి, అని సభ్యులు చెబుతారు రైతులు ప్రత్యేక వర్గానికి చెందినవారిని వారి కేవో సదుపాయాలు జరుగటంలేదని కొందరు భ్రమపడుతున్నారు.

గుంటూరు జిల్లాలో 106 హైస్కూళ్లు వున్నవి వాటిని నేడు జిల్లాబోర్డు నిర్వహిస్తున్నదా? మునిసిపాలిటీ నిర్వహిస్తున్నదా? ప్రత్యేక కార్యవర్గం నిర్వహిస్తున్నదా? అన్నది సమస్యకాదు ఈనాడు ఆ 106 హైస్కూళ్ళను 50% చొప్పున teaching grant ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఇస్తున్నప్పుడు ఆ106 స్కూల్స్‌లో రైతు బిడ్డలు కానివారు సేద్యం చేయని వారు చదువుకొంటున్నారనుకోవటం సరైనదికాదు P W D పేరగాని హైవేస్ పేరగాని, పబ్లిక్ హెల్త్ పేర గాని ఈనాడు రోడ్లు వేసినా, కాలువలు మరమ్మత్తుచేసినా, ఆ ప్రయోజనాలు రైతులు పొందుతున్నారు ఇంజనీరింగ్ కళాశాల పెట్టినా, మెడికల్ కళాశాల పెట్టినా, రోడ్డువేసినా 10 లక్షలు స్టేటు పార్టిసిపేషన్ పేర ప్రభుత్వ వాటాలలో చక్కెర ఫ్యాక్టరీ పెట్టినా ఆ ప్రయోజనాలను, ప్రభుత్వము తలపెట్టే పథకాలలో హెచ్చు భాగం రైతులే పొందుతున్నారనే సంగతి సభ్యులు గ్రహించాలని కోరుతున్నాను న్యాయంగా ఆలోచిస్తే - 10 రూపాయల లోపు వారిపైకూడా పన్ను వేసినా వారికేమీ నష్టం వుండదని నేను మనవిచేస్తున్నాను రు 10-0-0 లోపు వారిపై 1-0-0 కి 0-1-0 పన్ను వేస్తే 0-10-0 అవుతుంది ఈ పది అణాలు వేయకపోవటం వల్ల అతని ఆదాయం పెరుగుతుందని 0 10-0 వేయటం వల్ల అతను కృంగిపోతాడని మనం అనుకొంటే మనం ఎప్పటికి అభ్యుదయం సాధించలేమని మనవిచేస్తున్నాను డెమోక్రసి కనుక, స్వేచ్ఛగా మాట్లాడే అవకాశం వుంది కనుక, ప్రభుత్వం అవునన్నదల్లా కాదనే రీతిగా ప్రతిపక్ష సభ్యులు వుండరాదు. ఏ అభివృద్ధి పథకాన్ని అయినా అమలు జరపాలి అనుకొన్నప్పుడు, దానికి డబ్బు అవసరం కనుక మనకువున్న శక్తిసామర్థ్యాలకు లోబడి పన్నులు వసూలు చేయకతప్పదని నేను చెబుతున్నాను. దానితో సభ్యులందరు ఏకీభవిస్తారని ఆశిస్తున్నాను

ఈనాడు మన ఆంధ్రప్రదేశములో పొగాకు విశేషంగా పండుతున్నది. దీనిపై ఎక్సైజు డ్యూటీ వల్ల ఇండియా ప్రభుత్వానికి 28 కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నది. మనకు కూడా కొంత వస్తుంది. కాని పొగాకు పండించే రైతులు ఈనాడు ఎట్టి కష్టనష్టములకు గురిఅవుతున్నారో మనవి చేస్తాను.

రైతులకు ఎరువులిచ్చే విషయములోను, తక్కావి ఋణం ఇచ్చేవిషయములోను ప్రభుత్వం ఏవిధమైన సౌకర్యములు కలుగచేయటం లేదు. వారికి అప్పులు ఇవ్వటానికి పరపతి, సహకార సంఘాలు లేవు. వ్యవసాయాన్ని

అభివృద్ధిచేయటానికి సహకారసంఘాలను యేర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినప్పటికి ప్రభుత్వం ఇంతవరకు సరైన పథకమును తయారు చేయలేదు రాష్ట్రంలో పండే పొగాకులో 80% I L T D కంపెనీ కొంటున్నది పుట్టి రు 360 వున్న పొగాకు రు 150-0-0 అన్నా గతి లేక, విధిలేక పుట్టి రు 150-0-0 లకే I L T D కంపెనికి అమ్ముకోవలసిన పరిస్థితి రైతుకీనాడు ఏర్పడింది (A) class కాని (B) class కాని ఏ రకమైన పొగాకు అయినా అది (D) class అని చెప్పినాకూడా అదే రీతిగా రైతు అమ్మవలసినదే ఈ సమస్యను పరిష్కరించటానికి "మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్స్ పెట్టాలా ? I L T.D కంపెనిపై ప్రత్యేకమైన అధికారం చెలాయించే హక్కు పొందటానికి ఇండియా ప్రభుత్వముతో సంప్రదించాలా ? లేక ఆ కంపెనీలను నేషన్ లైజ్ చేయటానికి అవకాశం వుందా ?" అనే విషయములను మన ప్రభుత్వం ఆలోచించవలసివుంది. కోటీశ్వరులుగా వుండి కోట్లాది జనాన్ని "దోపిడి' చేసి పీడిస్తున్న వారివైపు, ఈపరిశ్రమలను జాతీయం చేయటంవల్ల ప్రభుత్వం యొక్క ధైర్యసాహసాలు ప్రజలకు వెల్లడి అవుతవి కాని, చిన్న చిన్న పార్య గ్రంధాలను జాతీయం చేయటంవల్ల వెల్లడి కావు

మనదేశపు పొగాకు యింకా 10 సంవత్సరముల కాలము వుంటుందేమోనని అనిపిస్తున్నది ఎందుకంటే అదనపుపొగాకును పండించటానికి రుదేషియాలో పరిశోధనలు జరుపుతున్నారు. అప్పుడు I L. T D కంపెనీ కాని ఇతర కంపెనీలు కాని రుదేషియాతో కంట్రాక్టుచేసుకొని యావత్తు పొగాకును అక్కడనుండి తెప్పించుకొంటూ హిందూదేశములో వ్యాపారము తగ్గించుకోవచ్చును లక్షల ఎకరాల భూమిమీద కొన్ని సంవత్సరాలుగా ఆధారపడివున్న కోట్లకొలది రైతుల భవిష్యత్తును గూర్చి ఆలోచించవలసిన ఆవశ్యకత ప్రభుత్వానికి కల్గుతున్నది

కనుక ఈ సమస్యలన్నీ పరిష్కరింపబడాలంటే, ఈ సర్చార్జిలు వేయాలి. కనుక దీనిని ప్రతిపక్ష సభ్యులు వ్యతిరేకించకుండా ఆమోదించి రాష్ట్రానికి అవసరమైన సంపదను సమకూర్చితే రైతుల, చేతివృత్తులకార్మికుల, ఇతర బీద ప్రజల సముద్ధరణకు ఇది ఉపయోగపడుతుందని గ్రహించాలి. ఈ సంపదను ఏవిధంగా వినియోగించాలో ప్రభుత్వమునకు సలహాలనిచ్చి, ప్రభుత్వానికి సహాయపడితే మనం అనుకొన్న అభ్యుదయాన్ని సాధించటానికి అవకాశం వుంటుందని తెలియచేస్తూ ఇంతటితో సెలవు తీసికొంటున్నాను

శ్రీ యస్ వి కె ప్రసాద్ (చెన్నూరు) - అధ్యక్షా, ఈ సర్చార్జి బిల్లును గురించి చాలామంది సభ్యులు మాట్లాడినారు

శ్రీ కె యల్ నర్శింహారావు - అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఇనఫరమేషన్ ఇప్పుడు సెలక్టు కమిటీనుంచి మన consideration కొరకు బిల్లు వచ్చింది, దీనిని ప్రజాభిప్రాయం తీసికొనేందుకు పంపవలసినదని ఒకamendment ఉన్నది అయితే, amendment ను ముందుతీసుకోవాలా, లేక general discussion ను ముందుగా తీసుకోవాలా అనేది Rules నుబట్టి చేయవలసిన విషయం కాబట్టి యిందులో మీ ruling అవసరమనుకొంటాను

శ్రీ కె వెంకటరావు - దీనిని గురించి స్పీకరుగారు మొట్ట మొదటనే మనవిచేశారు. నా ప్రతిపాదనమీద, నరశింగరావుగారి సవరణ, సర్క్యులేషను తరువాత Consideration మీద simultaneousగా చర్చ సాగిద్దామని స్పీకర్ గారు చెప్పారు అందుచేతనే సవరణను move చేయవలసినదని నర్శింగరావుగారిని కోరారు

* శ్రీ యస్. వి కె ప్రసాద్ - ఈ బిల్లు యొక్క aims and objects లో the element of progress in the incidence of land texation అనేటటువంటి సూత్రాన్ని పొందుపరచామని చెప్పడం జరిగింది నాకంటె ముందు మాట్లాడిన అనేకమంది సభ్యులు "ఈ బిల్లువల్ల ఆంధ్రప్రదేశ్ మొత్తంమీద పేదలపైననే ఎక్కువ సర్చార్జి పడుతుందనీ, పై వర్గాలవారికి, ధనికులకూ, ఎక్కువ యిచ్చుకో గలిగినవారికే తక్కువ సర్చార్జి పడుతుంద "ని అనేక ఉదాహరణలతో చెప్పారు అంతేకాకుండా, యీ బిల్లువల్ల మామూలు చిన్నరైతులకు, పేదరైతులకు జనసామాన్యానికీ ఎక్కువ సదుపాయాలు కలగడంలేదనీ, యిది కేవలం ధనవంతులకే ఎక్కువగా ఉపయోగిస్తుందనీ నాముందు మాట్లాడిన ప్రగడ కోటయ్యగారి వంటి కాంగ్రెసు సభ్యులేచెప్పారు ఇది మొత్తం ఆంధ్రప్రదేశ్ కంతకూ వర్తించే విషయం. ఈ బిల్లుద్వారా surcharge ని క్రమానుగతంగా ఎక్కువ పెంచే పద్ధతిలో వేస్తున్నాము అనేసూత్రాన్ని గురించి చాలామంది సభ్యులు మాట్లాడినారు. దానిని యిక్కడ తెలంగాణా ప్రాంతానికి వర్తింపజేసినట్లయితే, యీ సూత్రన్ని ఏవిధంగా అమలుజరిపారో మాకు అర్థంకావడం లేదు

ఈ బిల్లు వల్ల యిదివరకు యిక్కడ వుండే Agricultural Income Tax Act ను పూర్తిగా తీస్తున్నారు దీనిని ఒక వైపును తీసేస్తు

న్నారు పెద్ద పెద్ద భూస్వాముల పైన, ఎక్కువ ఆదాయం వచ్చేవారిపైన ఏ విధమైన సర్చార్జి పద్ధతిగాని లేకుండా తొలగించేస్తున్నారు ఆంధ్ర ప్రాంతంలో Wet land పైన Wet assessment వేశారు ఇప్పుడు Surcharge వేస్తున్నారు తెలంగాణాలో Wet rates యిప్పటికే చాలా ఎక్కువగా ఉన్నాయి అందువల్ల యిక్కడ దీనిని మెము వేయబోవడం లేదని చెబుతున్నారు కాని రెండవవైపున dry lands పైన Surcharge వేస్తున్నారు ఈ సర్చార్జి పెద్ద పెద్ద భూస్వాములపైన పడేది కాకుండా, చిన్న చిన్న రైతులమీదనె ఎక్కువగా పడుతోంది తెలంగాణాలో సాధారణ రైతులకు Wet lands తక్కువ ఉన్నాయి పెద్ద పెద్ద భూస్వాములకు Wet lands ఎక్కువ ఉన్నాయి చిన్న రైతాంగానికి dry lands ఎక్కువగా ఉన్నాయి పెద్ద భూస్వాములకు Wet lands ఎక్కువగా ఉండడంవల్ల తెలంగాణాలో వచ్చే dry lands పై Surcharge పెద్ద భూస్వాముల మీద పడదు

సాధారణ రైతుల మీదనే ఎక్కువగా యీ Surcharge పడుతుంది. తెలంగాణాలో యిదివరకువున్న అగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సును పూర్తిగా రద్దు చేస్తున్నారు అందువల్ల కొత్తగా Surcharge వేసినా కూడా భూస్వాములపైన పడేదేమి లేదు కొద్దో గొప్పో వుండే యీ అగ్రికల్చరల్ ఇన్‌కం టాక్సును రద్దు చేయడానికి కారణాలేమిటో మంత్రిగారు గాని, ప్రభుత్వంవారు గాని యింతవరకూ వివరించినట్లు లెదు Agricultural Income Tax లో కొన్ని సూత్రాలున్నాయి (1) ఇవ్వలేని వారిపైన కొంత మినహాయింపు (2) Gradation ప్రకారం ఆదాయం పెరిగినకొద్దీ పన్నును హెచ్చించడం ఇందులోయీరెండు సూత్రాలు ముఖ్యమైనవి ఈసూత్రాలనుఅమలు జరపడానికి పన్నులు వేయడంలోగాని, Surcharge వేయడంలో గాని మన ప్రభుత్వం నిరాకరిస్తోంది. సంవత్సరానికి సుమారు 1200 రూ లు ఆదాయంవచ్చే రైతు పైన - వారు యిప్పటికీ పన్నుల భారంతో కృంగి కృశించిపోతుంటే-యింకా అదనపు పన్నులు వేస్తున్నారు వారిని మినహాయించేందుకు ప్రాతిపదికలులేవు సెలక్టు కమిటీనుంచి వచ్చిన ఈ 3 బిల్లులలోనూ ఏ ఒక్క సవరణను అంగీకరించడానికి కూడా ప్రభుత్వంసిద్ధంగాలేదు, నిరాకరించింది

దీనినిబట్టి సాధారణ రైతులను, చిన్న చిన్న రైతులను కనీస ఆదాయం ఉండేవారిని మినహాయించుటకు మన ప్రభుత్వం ఏ మాత్రము సిద్ధంగా

లేదని తెలుస్తోంది అగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సును తీసేయడానికి కారణా లేమి స్పష్టంగా వివరించకుండానే దానిని రద్దు చేయడంకోసం పూనుకుం టోంది ఈ మూడుబిల్లులలోనూ, యీ Surcharge Bill యొక్క వివ రాలలోకి పోయి చూచినట్లయితే, ఎక్కువ ఆదాయంవచ్చే భూస్వాములకు యీ సర్చార్జిని తగ్గించేందుకు ప్రయత్నం చేసినట్లు తెలుస్తుంది Gradation ప్రకారం ఎక్కువ ఆదాయం పెరిగినకొలదీ ఎక్కువ పన్నులువేసే పద్ధతి నవలంబించుటలేదు సాధ్యమైనంతవరకూ వారిని మినహాయిస్తోంది. Agricultural Income Tax లోని రెండు ముఖ్యమైన సూత్రాలకు విరుద్ధంగా యీ మూడు బిల్లులు తలపెట్టబడినట్లున్నది ఈ రెండు సూత్రా లను ఆంధ్రప్రాంతానికి వర్తింపజేయడానికి ప్రభుత్వం నిరాకరిస్తోంది ఆ చట్టాన్ని మొత్తం ఆంధ్రప్రదేశ్‌కు వర్తింపచేసినట్లయితే ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయం వస్తుంది కాని పైన వుండే పెద్ద పెద్ద భూస్వాములపై భారం పడితే, వారు వ్యతిరేకిస్తారు, ఆందోళన చేస్తారని యీ కాంగ్రెసు ప్రభుత్వం భయపడుతున్నది Agricultural Income Tax వల్ల ప్రభుత్వానికి లాభం వస్తున్నదా? ఎక్కువ డబ్బు వస్తున్నదా? తక్కువడబ్బు వస్తున్నదా? అనేది విచారించకుండా, చప్పుడు కాకుండా దీనిని రద్దుచేయ డానికి పూనుకున్నారు దాంట్లో వుండే కొన్ని పొరపాటులను, పద్ధతులను సాకుగా తీసుకొని ఎక్కువ ఆదాయం రావటంలేదని దానిని రద్దు చేస్తున్నారు ఇది చాలా విచారకరమైన విషయం. ప్రభుత్వం ఒకవైపున ఎక్కువ ఆదాయం కావాలనీ, రెండవ పంచవర్ష ప్రణాళికకు taxation measures ద్వారా డబ్బు సంపాదించాలని చెబుతూ రెండు ముఖ్యమైన సూత్రాలున్నటువంటి చట్టాన్ని రద్దు చేస్తున్నారు దీనిని మొత్తం ఆంధ్రప్రదేశ్‌కు వర్తింపచేసి నట్లయితే, తప్పకుండా ఎక్కువ ఆదాయం వస్తుంది పేదరైతులకు, సన్నకారు రైతులకు మినహాయింపు వస్తుంది చిన్నవారిపైన పన్నులభారం తక్కువగా పడుతుంది ధనవంతులపైన, భూస్వాములపైన ఎక్కువగా పడుతుంది ప్రభుత్వానికి కావలసిన ధనం వస్తుంది

ఈ చట్టాన్ని యీ విధంగా దొడ్డిదారిన రద్దుచేయడం చాలా విచారకర మైన విషయం దీనికి ప్రభుత్వం తప్పకుండా సమాధానం చెప్పవలసిన అవసరమున్నది. దీనిని తొలగించేస్తున్నారు. ఆంధ్రప్రాంతంలో యింకా surcharge వేస్తామంటున్నారు Wet assessment పెంచుతున్నారు. అయితే తెలంగాణాలోని పెద్ద భూస్వాములపైన వేస్తున్న పన్ను ఏమిటి? వారి

ద్వారా రాబట్టె ఆదాయం ఏమిటి ? అనేది పరిశీలిస్తె అసలు ఏమీకూడా లేదని చెప్పవలసివస్తుంది Agricultural Income Tax కు బదులు dry assessment పెంచుతామంటున్నారు దానివల్ల రెండులక్షలు ఆదాయం వస్తుందని Select Committee వారి రిపోర్టులో note of dissentలో వ్రాయడం జరిగింది

దానికి యింకా అనేక మినహాయింపులు పెట్టారు కాని తెలంగాణా ప్రాంతంలో మామూలు చిన్నకారు రైతులకు తరి భూములు చాలాతక్కువగా ఉన్నందువల్ల వారు కుష్కి భూములపైననే ఆధారపడి ఉన్నారు Wet lands అన్నీ చాలావరకు పెద్ద భూస్వాముల క్రిందనే ఉన్నాయి 10 రూపాయల వరకు మినహాయించినట్లైతే మనకు ఆదాయం ఎంత వస్తుంది ? తెలంగాణా ప్రాంతంలోని భూములు చాలా బలహీనమైనటువంటి భూములు ఇచట కృష్ణా జిల్లాలోని భూముల మాదిరిగా Commercial Crops మొదలైనవి పండే భూములు చాలా అరుదు అందువల్ల ఈ ప్రాంతం అభివృద్ధి అయేటటువంటి ప్రాంతంకాదు సాధారణ రైతులు, పేదరైతులు కూడా 10రూపాయలపైన చెల్లించేవారు surcharge యిచ్చుకోవలసి వస్తున్నది తెలంగాణాలో హెచ్చుపన్ను ఇచ్చుకోలేనటువంటి వారు ఉన్నారు తరిభూములు లేనటువంటి, dry lands ఉన్నటువంటి రైతాంగం పైన ఎక్కువ పడుతోంది. కాని ఎక్కువ wet lands కలిగిఉండి tractors పెట్టి వ్యవసాయంచేసి అదనపు ఆదాయం సంపాదిస్తున్నటువంటి వారిపైన ఎక్కువ బరువు పడదు. దానితోపాటు వారికి ఇంకా కొన్ని మినహాయింపులు యిచ్చినారు Agricultural Income Tax అనేదానిని రద్దుచేయడం వల్ల వీరిపై అసలు పన్నుల బరువు పడదు Surcharge వల్ల కూడా ఏ విధమైన బరువు వారిపై పడటం లేదు

Surcharge ని వేయడానికి firka వారీగా లెక్కలు వేయడం వల్ల చాలా తక్కువ ఆదాయం వస్తుంది విశాలమైన ఆంధ్రప్రదేశ్‌కు సంబంధం లేకుండా ఫిర్కా వారీగా లెక్కలు తీసుకుంటామంటున్నారు తెలంగాణాలోని పరిస్థితులు చూస్తే చాలా ఆశ్చర్యంగా ఉంటుంది తెలంగాణాలో పెద్ద పెద్ద భూస్వాములకు భూములు వేర్వేరు తాలూకాలలో, జిల్లాలలో ఉన్నాయి. భూముల పంపకాలు జరిగి ఉండవచ్చు అందువల్ల ఇక్కడ వున్నటువంటి substantial holdings ను పంపమని ప్రభుత్వం యిదివరకే అడిగింది. దాని

ప్రకారం ఆ records అన్నీ ప్రభుత్వానికి ఇచ్చారు అదేవిధంగా మొత్తం 20 ఎకరాలు పైన ఉన్నటువంటి వారందరినీ declare చేయమని చెప్పారు అటువంటప్పుడు, ఇదివరలో వారు పంపిన records ను యిప్పుడెందుకు ఉపయోగించ కూడదు? ఫిర్కావారీగా కాకుండా యింకొకవిధంగా అయితే దాని వల్ల administrative difficulties వస్తాయని నెట్టిపారేసి ప్రతి firka లో ఉండే భూములను తీసుకున్నట్లైతే దానివల్ల కూడా అసలు భూస్వాములు చాలావరకు తప్పించుకుంటారు అందువల్ల Surcharge gradation అనేటటువంటిది జరగదు ప్రభుత్వానికి కూడా తక్కువ ఆదాయం వస్తుంది ఇట్లా ఒక వైపున దొడ్డిదారిని పెద్ద భూస్వాములను తప్పించడంకోసం ఈ Bill తోడ్పడుతుంది తెలంగాణాలో dry lands ను అన్నిటినీ మినహాయించాలి కొన్ని ప్రాంతాలలో, అనగా అదిలాబాద్ జిల్లా, కరీంనగర్ జిల్లా, వరంగల్లు, ఖమ్మం జిల్లాలలో భూస్వాములు పెద్ద ఎత్తున భూములను ఆకట్టుకొని కూర్చున్నారు వాటిని అమ్ముతామంటే కూడా కొనడానికి ఎవరు రావడంలేదు ఇటువంటి పరిస్థితులలో వారు తమ బంధువులు మొదలైనవారికి పంపకాలు చేసుకొని కూర్చున్నారు వరంగల్లు తాలూకాలో కొంతమంది భూస్వాములు తమ భూములను బీడులుగా పెట్టి వాటిలో పశువులను మేపడం ద్వారా డబ్బు సంపాదిస్తున్నారు వ్యవసాయం చేసినా యింత ఆదాయంరాదు ఈ విధంగా కొన్ని భూములను మినహాయించే టట్లైతే fallow lands వారందరికీ కూడా ఒక రకమైనటువంటి మినహాయింపు యివ్వడమన్నమాట వీరు వ్యవసాయం చేసినా కూడా యింత ఆదాయం రాదు ఈవిధంగా మినహాయించడం వల్ల వారిమీద పడేటటువంటి పన్ను పడకుండా ఇంకా తగ్గించడం కూడా జరుపుతున్నారు.

శ్రీ బి. శ్రీరామమూర్తి (విజయనగరం) - అధ్యక్షా, ఈ రోజు మనముందు Surcharge Bill ఉంది ఇంతేకాదు, surcharge ని వేయడంతోపాటు Agricultural Income Tax ను రద్దుచేయడం కూడా ప్రభుత్వం యొక్క ఉద్దేశమై ఉంది Agricultural Income Tax ను ఎందుకు రద్దుచేయవలసిన అవసరం వచ్చిందో ఈచట్టంలో ఏరూపంలోను, ఎక్కడా కూడా వివరించబడలేదు Agricultural Income Tax వల్ల ప్రభుత్వానికి న్యాయమైనటువంటి రాబడి రానందున ఈ చట్టాన్ని రద్దు చేయాలనుకుంటున్నారా?

రైక వ్యవసాయ ఆదాయం మీద పన్నువేసే పద్ధతి మంచిదికాదని ప్రభుత్వం అభిప్రాయపడి ఈచట్టాన్ని రద్దుచేయడం జరుగుతోంది. ఇందులో ప్రభుత్వం తాలూకు అభిప్రాయం ఏమిటో స్పష్టంగా, నిర్ధారణగా మన ముందు ఉంచడం లేదు ఈ రోజున ఒకవిషయం మనం స్పష్టంగా తెల్సుకోవలసిన అవసరం ఉంది Modern Methods of taxation ప్రకారం ఏరకమైనటువంటి పన్నుల విధానం అవలంబించినట్లైతే ప్రజలకు శ్రేయస్కరముగా ఉంటుంది. అధికసంఖ్యాకులకు లాభదాయకంగా ఉంటుంది. ప్రభుత్వానికి అధికంగా ఆదాయాన్ని కూడా సంపాదించకల్గుతుంది- అనేటటువంటి అన్ని విషయాల మీద ప్రభుత్వం స్పష్టమైనటువంటి దృక్పథం కల్గిఉండాలి Planning Commission చేసిన recommendations తీసుకున్నప్పటికి, వ్యవసాయపు ఆదాయం మీద పన్నులు వేయాలని, Agricultural Income-Tax వుండాలని వారు స్పష్టంగా తెలియపరచినారు Surcharge అనేది కూడా graded scale లో పన్నులు వేసే పద్ధతి మాత్రమే ఔతుంది. అంతవరకు నిజమే అయితే అది చెల్లిస్తున్నటువంటి శిస్తునే ఆధారంగా తీసుకొని ప్రాతిపదికగా తీసుకొని వేస్తున్నటువంటి పన్ను మాత్రమే అవుతుంది ఇపుడు Agricultural Incom Tax మాటకొన్నట్లయితే రైతులకు వస్తున్నటువంటి ఆదాయాన్ని ఆధారంగా చేసుకొన్నటువంటి పన్ను మాత్రం ఔతుంది అందుచేత ఒక వ్యక్తికి వస్తున్నటువంటి ఆదాయాన్ని ఆధారంగా చేసుకొని విధించేటటువంటి పన్ను చాలా progressive గా ఉంటుంది అయినప్పటికీ Planning Commission తాలూకు సూచనను కూడా వెనుకకు నెట్టి అది కూడా పాటించకుండా యిదివరకు ఉన్నటువంటి Agricultural Incom Tax ను రద్దుచేయడం జరుగుతోంది ఎందుకు ఈ రకంగా రద్దుచేశారని నేను ప్రశ్నిస్తున్నాను అందులో మనం ఒకటి స్పష్టంగా తెల్సుకోవలసిన అవసరం ఉంది ఈ రోజున Agricultrual Income Tax ప్రభుత్వానికి సరైన ఆదాయాన్ని యివ్వని మాట నిజమే ఏ కారణంవల్ల ఏ పెద్ద భూస్వాములు, ఏ ధనికభూస్వాములు పన్నులు ప్రభుత్వానికి ఈయకుండా తప్పించుకోడానికి ప్రయత్నంచేస్తున్నారో వారికి అట్టి అవకాశం ఈయకుండా ఏదైనా మార్గం కనిపెట్టారా ? అటువంటి అవకాశాలు యిందులో ఏమైనా ఉన్నాయా? ఇందులో అటువంటి provision ఏమీకనపడదు కారణం ఏమిటి ? ఒక కుటుంబంలోని land census ను తీసుకున్నారు తిరిగి Agricultural land holdings census

తీసుకుంటున్నారు భూమిని ఇతరుల పేర పెట్టి Benami trans-actions చేయడమనేది ఇప్పుడు మరీ విపరీతంగా జరిగి పోతోంది అనేక రకాలైనటువంటి documents ఈ మధ్యని నూతనంగా తయారుచేస్తున్నారు, దీని ఫలితమేమిటి? అనేకమంది బంధువుల పేరున, మిత్రుల పేరున భూమిని transfer చేయడం జరుగుతోంది అందుచేత స్పష్టమైనటువంటి clause యిందులో చేర్చి ఉండలేదు అన్న దమ్ముల పేరున కానివ్వండి, భార్యా బిడ్డలపేరున కానివ్వండి, ఏ ఒక కుటుంబంలో నివసిస్తున్నా ఎంతమంది ఉన్నారో ఎన్ని సంబంధాలునప్పటికి ఎన్ని రకాల బంధుత్వాలున్నప్పటికి, అందరి తాలూకు భూమివిస్తీర్ణం, ఒకే holding క్రింద తీసుకొని దానిమీద Surcharge విధించితీరాలి లేకపోయినట్లైతే ఈ Surcharge వల్ల కూడా ప్రభుత్వానికి ఆదాయం రాదు ఇది ప్రభుత్వానికి సరైనటువంటి ఆదాయం చేకూర్చవలసినటువంటి చట్టం మాత్రం అవదు అందుచేత యిటువంటి ప్రయత్నం చేయని కారణంగా ప్రభుత్వం పెద్దలనే ఎపుడూ కూడా ప్రోత్సహించేందుకు, వాళ్ళపైన చల్లని చూపులు చూస్తున్నందున వారు సమతాతత్త్వవిరోధి అని తిరిగి ఈరోజున కూడా ప్రదర్శితమౌతోంది, తిరిగి స్పష్టంగా తేలుతోంది ఈరోజున ఎటువంటి చట్టం తీసుకువచ్చి నప్పటికీ, చిన్నవాళ్ళ మీద బరువు పడకుండా పెద్దవాళ్ళ మీద, యివ్వకలిగినటువంటి శక్తి ఉన్న ప్రతి ఒక మనిషి దగ్గరనుంచి యివ్వ గలిగినటువంటి మొత్తాన్ని రాబట్టేందుకు ప్రయత్నం జరగాలి ఈ రెండూ జరిగినట్లైతే ఈ చట్టం బాగున్నట్టే లెక్క. ఒకపక్క పెద్దపెద్ద వాళ్ళు ఈ చట్టాన్ని తప్పించుకొని తిరగడానికి ప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది రెండవ ప్రక్కనుంచి పేదవాళ్ళమీద, చిన్నరైతుల మీద, సన్నకారు రైతుల మీద పన్నుల భారం పెరిగే అవకాశం కల్పిస్తోంది 10 రూపాయలు పన్ను చెల్లిస్తున్నటువంటి ప్రతి రైతు కూడా Surcharge చెల్లించవలసిఉంటుంది

10 రూ. లు చెల్లించే మనిషి ఎవరు? ఒక ఎకరం భూమి ఉన్న రైతు సర్చార్జి చెల్లించాలా? అందుచేత మాపార్టీ తరపున ఒక విషయం మనవి చేస్తున్నాను. 10 రూ లు చెల్లించే మనిషి పన్ను కట్టడానికి వీలులేదు కనీసం 50 రూ. లు చెల్లించేవారి వరకు యీ ఎగ్జమ్షను ఉండాలని మా ఖచ్చిత మయిన అభిప్రాయం. క్రింద ఉన్న రైతుమీద భారం తగ్గించాలి. పెద్దవాడు తప్పించుకోడానికి వీలులేకుండా చూడాలి. ఒక కుటుంబంలోని వారికి ఉన్న

భూమిని లెక్కవేసి దానిని ఒక హోల్డింగు క్రిందకు తెచ్చేటట్లు మాడాలి అందుకు ఒక ప్రొవిజనును పెట్టాలి ఒక ఫిర్కాలో ఉన్న భూమినిమాత్రమే లెక్కచేసి ఆ భూమిమీద ప్రభుత్వం పన్నువేయడానికి ప్రయత్నం చేయడమనేది సరయిన పద్ధతికాదు ఒక తాలూకాకు, ఒక ఫిర్కాకు మించి అనేక ఫిర్కాలలో, తాలూకాలలో, జిల్లాలలో కూడా భూములున్నటువంటి పెద్ద భూకామందులున్నారనేది మనకు తెలియనిది కాదు ఆంధ్రలోనే కాకుండా తెలంగాణాలో కూడ కొందరు భూములను సంపాదించిన సంగతి మనకు తెలుసు కాబట్టి ఒకే ఫిర్కాలో ఉన్న భూమిమీదనే యీ సర్చార్జి పడుతుందని చెప్పడంలో పై ప్రాంతములలో ఉన్న భూసంపద మీద పన్నులు పడకుండా చేయడానికి, హెచ్చుగా భూసంపద ఉన్న పెద్దలను కాపాడడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదనేది స్పష్టం అవుతుంది అందుచేత ఏ తాలూకాలో, ఏ జిల్లాలో భూమి ఉన్నప్పటికి మొత్తం భూసంపద అంతా జతపరచి జమ చేసి పన్ను కట్టేటట్లు చేయాలి ఆ రకంగా చేసిన రోజుననే యీ చట్టానికి అర్థం ఉంటుంది. లేకపోతే యీ చట్టానికి ప్రయోజనం లేదు అగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సు తీసివేసినందువల్ల ఎంత ఘోరమయిన నష్టము జరుగుచున్నదో అంత అనవసరమయినటువంటి, నిష్ప్రయోజనకరమయినటువంటి, అనర్థ దాయకమయినటువంటి చట్టము చేయబోతున్నాము అంతేకాదు, fallow lands ఎవరిదగ్గరఉన్నవో వారికిచట్టం వర్తించదని ఒక ప్రొవిజను దీనిలో ఉన్నది కొంతమంది యీ ఫాలో లాండ్సును ఎందువల్ల ఉంచుకున్నారు ? అనేది మనం యోచనచేయాలి ఈరోజున భూసంస్కరణలు రాబోయేముందు యీ భూసంస్కరణలనుంచి తప్పించుకొనడానికి, రైతుకు భూమిమీద హక్కు సంక్రమించకుండా చేయడానికి ప్రభుత్వానికి చెల్లించవలసిన శిస్తుకూడ చెల్లించకుండా ఎగవేసెందుకు అనేక రకాలయిన లాండ్సును ఉంచుకోవడం జరుగుతున్నది యీ భూములను ఉంచుకున్నందువల్ల వారికి నష్టంలేదు. ఆభూములలో గడ్డి పెంచుతారు దానిమీద కూడ వారికి ఆదాయం వస్తుంది. చట్టాన్ని వ్యతిరేకించకుండా ఎగ్జెంప్షను తెచ్చుకోవడంకోసం ఒక ప్రక్కన ఫాలోలాండ్సు ఉంచుకున్నట్లయితే, దానిని ప్రభుత్వం రక్షించడానికి ప్రయత్నం చేసినట్లయితే ఎక్కడ న్యాయముందని అడుగుతున్నాను ఇది సరయిన పద్ధతి కాదు ఒక ప్రక్కన అధికాహారోత్పత్తి కావాలి దేశం ఆహారం విషయంలో స్వయంపోషకం కావాలని చెబుతున్నారు యీనాడు దేశంలో కరువు పరిస్థితి కనబడుతున్నది యీ పరిస్థితిని మార్చడానికి యేవిధంగా

చేయాలని జపం చేస్తున్నారు పెద్దలందరూ కలిసి ప్రదేశాలకు చిప్పచేతితో పట్టుకొని వెళ్ళే దుస్థితికి యీ దేశం వచ్చింది యీనాడు అదంతా మరచి పోతున్నారు ఈరోజున యీ చట్టాన్ని తుక్కు చేయడానికి ప్రయత్నము చేస్తున్న పెద్దలను రక్షించడంకోసం, కాపాడడంకోసం ఇటువంటి అభివృద్ధి నిరోధకమయిన ప్రొవిజన్సు చట్టంలో ఇమిడ్చారు అందువల్ల సమాజంలోని చిన్న రైతు దెబ్బతింటాడు పెద్దలయిన బడా భూస్వామందులకు అనుకూలమయిన యీ ప్రొవిజనును తీసుకొచ్చారు దీనిలో గ్రేడెడ్ టాక్సున్నది యీ గ్రేడెడ్ టాక్సు ఫిర్కాలకు మాత్రమే పరిమితం చేయడంవల్ల పెద్దవాళ్ళకు లాభం కలుగుతుంది పేదవాడికుపకారం చేయడంలేదు ఎగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సనేది రద్దు చేయవలసిందికాదు ఇది ఒక తెలంగాణాలోనే గాక ఆంధ్రప్రదేశమంతకూ వర్తింపచేయవలసిన పరిస్థితి ఉన్నది యీ టాక్సును గురించి విపరీతమయిన చర్చలు జరిగిన తరువాత దానిని విధించాలనే నిర్ణయం జరిగింది దానిని ఉంచడమా, మానడమా అనేదానికి ప్రత్యేకంగా ఒక చర్చ జరుగవలసుంది సర్చార్జిబిల్లు పాసు చేస్తున్నాము కనుక అగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సును రద్దు చేస్తున్నామని చెప్పడం సరయినది కాదని భావిస్తున్నాను, ఒక ముఖ్యమయిన విషయం మనం తెలుసుకోవలసున్నది మాటిమాటికి కళా వెంకట్రావుగారు "నేను రామరాజ్యం తీసుకుని రావాలనే టటువంటి సంకల్పంతో యీ పన్నులను తెస్తున్నాను" అని చెబుతూంటారు కాని నేను యిదివరకు ఒక విషయం అంటే వారికి కష్టమనిపించింది ఈరోజున కళావెంకట్రావుగారు దేశంలో ఉండకూడదు, వారు చేసినటువంటి పనులు బాగాలేవని, వారిని నిందించడానికి, దూషించడానికి అన్న ముక్కలు కావు కళా వెంకట్రావుగారు పదికాలాలపాటు ఉండి దేశంలోని రైతులకు, సామాన్య ప్రజలకు వారు సేవ చేయడానికి పూనుకొనవలసిందే మాకభ్యంతరం లేదు కాని మాకు కావలసింది ఒకటే. కళా వెంకట్రావుగారు మైనస్ పన్నుల భారం, ప్లస్ రామరాజ్యం, మైనస్ కాంగ్రెసు రాజ్యం అందుచేత యీ రోజున కళా వెంకట్రావుగారు ప్రతిపాదించిన బిల్లును వెనుకకు తీసుకోరని మాకు తెలుసు మేము చేసినటువంటి సూచనలను కూడ వారేమాత్రం పాటించరు అదికూడ మాకు తెలుసు వారితాలూకు పలుకు చాలా పదునయినదే. వారి తాలూకు కలం ఒక కత్తిలాంటిది వారుచేసిన చట్టం ఒక ఉక్కు చక్రంలాంటిది ఆ మధ్యన ప్రజలను గట్టిగా బిగించినట్లయితే వారి ప్రాణంకూడ పోతుంది సామాన్యమయినటువంటి రైతు భరించలేనటువంటి భారమిది

దీనిని వారిమీద వేయడానికి ప్రయత్నిస్తున్నారు అది ఇందులో నిబిడీకృత మయినది అది సరయిన విధానం కాదని మనవి చేస్తూ శలవు తీసుకుం టున్నాను

శ్రీ కె వెంకటరెడ్డి (నందిపాడు) —అధ్యక్షా, శ్రీ కళా వెంకట్రావుగారు మొన్నను మాట్లాడుతూ హిమాలయ పర్వతాలను దించడం సముద్రాన్ని పైకి తేల్చడము కాంగ్రెసు ప్రభుత్వ విధానమని చెప్పారు అంటే పెద్దవాళ్ళ మీద పన్నులు వెయడం చిన్నవాళ్లమీద పన్నులు లేకుండా వేయడం కాంగ్రెసు విధానమని శలవిచ్చారు

శ్రీ కె వెంకటరావు —నేను అలా చెప్పలేదు పెద్దవాళ్ళను క్రిందకు, క్రింద వాళ్ళను పైకి తీసుకుని రావడం మా విధానమని అన్నాను కాని "క్రిందవాళ్ళ మీద పన్నులు లెకుండా" అని నేననలేదు క్రిందవాళ్ళమీద పన్నులు లేకుండా చేస్తామని అనలెదు. చిన్నవాళ్ళను పైకి తీసుకొనివెళ్లాలి పెద్దవాళ్లను కొంత క్రిందకు తీసుకురావాలి.

శ్రీ కె వెంకటరెడ్డి —పన్నులు వేయకపోతే కదా చిన్నవాళ్ళు పైకి వచ్చేది కాబట్టి యీ సర్చార్జి ప్రకారం దానికి వ్యతిరేకంగా ఉన్నది అయితే పెద్దవాళ్ళమీద పన్నులు వేయడానికి అభ్యంతరంలేదు కాని ఆ పన్నులు ఎట్లా వేయాలి ? ఎవరిమీద వేయాలి ? అనే విచక్షణలేకుండా చేయడం మంచిదికాదు మా నెల్లూరుజిల్లాలో కోవూరు, నెల్లూరు తాలూకాలు డెల్టాతాలూకాలు కనిగిరి, ఉదయగిరి, దర్శి, పొదిలి మొదలైన తాలూకాలు మెట్టప్రాంతాలు. ఐతే అన్ని సౌకర్యాలున్న కోవూరు, నెల్లూరు తాలూకాలకు మాత్రమే విద్యుచ్ఛక్తి సప్లయి చేశారు ఉదయగిరి, పొదిలి, దర్శి తాలూకాలలో తినడానికి తిండిలేక అనేక మంది ప్రజలు రంగూను మొదలైన ప్రాంతాలకు పాకీపని చేసుకోడానికి పోతున్నారు వాళ్ళ కష్టాలు చెప్పుకుంటే వినేవారులేరు. పన్నులు విధించడం వచ్చేసరికి మాత్రం అందరిమీద సమానంగా వేస్తున్నారు.యీవిధానాన్ని మార్చు కోవాలి ప్రభుత్వం పన్నులు వేయవలసిందే పన్నులు చేసినదానికి తగినట్లు పనులు కూడ చేయాలని మనవిచేస్తున్నాను ఇప్పుడు మన దేశంలో ఎన్నో సినిమాహాల్సున్నాయి. యీ సినిమాహాల్సును జాతీయంచేస్తే ఎంతో డబ్బు వస్తుంది. ఒక అంజలి పిక్చర్సుకే కొన్ని లక్షల రూపాయలు వచ్చాయి అన్ని సినిమాహాల్సును కూడ జాతీయంచేస్తే ఎంతో డబ్బు రాగలదు. మా నెల్లూరులో

అజంతా బిల్డింగ్సు అని ఉన్నాయి వాటికి నెలకు 6 వేల రూ లవరకు వస్తుంది ఆ బిల్డింగ్సుపైన చాలా తక్కువ పన్నున్నది అదే విధంగా ప్రతి టౌనులోను, ప్రతి సిటి లోను పెద్దపెద్ద బిల్డింగ్సున్నాయి వాటికి తక్కువ పన్నులున్నాయి భూస్వాములు మాత్రం ఏదో కొద్దిపాటి భూములు సంపాదించుకుంటే భూసంస్కరణలు చేయాలంటున్నారు కాని ఈ బిల్డింగులకు మాత్రం యే సంస్కరణ లేదు వాళ్లు లక్షలు సంపాదించుకుంటుంటే మన ప్రభుత్వం చూస్తూ ఊరుకుంటున్నది. మా ఉదయగిరి తాలూకాలో దాదాపు ఒక సంవత్సరంగా చెరువులు తెగి ఉన్నాయి ఆ చెరువులు తెగిపోతే ప్రభుత్వానికి ఎన్ని దఫాలు విన్నవించుకున్నా ఆలకించేవారు లేరు నిన్న మొన్న సూళ్లూరుపేటలో పెద్ద వరదలు వచ్చినందువల్ల తెగిపోయిన చెరువులను మరమ్మత్తు చేయిస్తున్నారు అక్కడ మాత్రం కొంత పలుకుబడిగల యం యస్ ఏ లున్నారు రెండురకముల యం యల్ ఏ లున్నట్లు నా మనస్సుకు తోస్తున్నది పెద్దరకం, చిన్నరకం లేకపోతే సూళ్లూరుపేటకు నలుగురు మంత్రులు పరుగెత్తుకుంటూ పోతారా ? మా ఉదయగిరి తాలూకాలో 30 చెరువులు తెగిపోతే వాటిని విచారించడానికి దిక్కు యీనాటికి కూడ లేదు తెగిపోయిన చెరువులను బాగుచేసే దిక్కులేదు ఎన్నిదఫాలు చెప్పుకున్నా చెరువులు అట్లాగే ఉన్నాయి సూళ్లూరుపేట ప్రాంతంలో మాత్రం అప్పుడే 20 చెరువులు రిపేరు చేశారని పత్రికలలో చూస్తున్నాం కాబట్టి వెనుకబడిన ప్రాంతములు ముఖ్యంగా దృష్టిలోపెట్టుకొని ప్రభుత్వం వెంటనే అవి బాగుచేయాలని మనవిచేస్తూ సెలవుతీసుకుంటున్నాను

శ్రీ గోపిడి గంగారెడ్డి (ముధోల్) - అధ్యక్షా, ప్రజలమీద రుద్దబడుతున్న ఈ పన్నుల గురించి రెండుమూడు దినములుగా చర్చలు జరుగుచున్నవి అభివృద్ధి ప్రణాళికలు అమలుజరిపి వృద్ధి పొందించుటకు పైసలు కావలెనని, అందుకు పన్నులు వేస్తున్నామని చెపుతున్నారు కొందరికి ప్రణాళికలుగాను కొందరికి ప్రాణాల పీకుడుగాను ఉన్నవి. ఈ అభివృద్ధి ప్రణాళికలు అజాగళ స్తనములతీరుగా ఉన్నవి అనగా మేకకు నాలుగు స్తనములు ఉంటవి దానికి మేతవేస్తే పాలు యిస్తుందని, నలుగురు బిడ్డలుఉంటే యిద్దరిని పోయి పాలుయిచ్చే స్తనములనుండి పాలు పితుకుకొనమని చెప్పి, యిద్దరిని మేక మెడకు ఊగులాడే స్తనములనుంచి పాలుపితుకుకొని త్రాగమని చెప్పినట్లుగా, కష్టపడి పనిచేస్తూ ఆకలితో మలమల మాడే వానికి మేకమెడలో స్తనములు చూపించి పాలుత్రాగమని, డబ్బుగలవారికి పాలుయిచ్చే స్తనములు చూపించి

పాలుత్రాగమని చెప్పేవిధంగా ఈ ప్రణాళికలు తయారుచేస్తున్నారు ఇంతకు ముందుకూడ, లోకల్ ఫండ్ అని గ్రామ ప్రజలనుండి వసూలుచేసేవారు విద్యా సౌకర్యాల కొరకు, రోడ్ల సౌకర్యాలకొరకు, వైద్య సౌకర్యాల కొరకు వసూలు చేసేవారు ఆ డబ్బు, తాత ముత్తాతల కాలంనుంచి వసూలుచేసి తీసుకుపోయి పట్టణాలలో ఖర్చుచేసేవారు

శ్రీ కె సుబ్బారావు - On a Point of Order Sir, ఇప్పుడు గౌ సభ్యులు "అజాగళ స్తనములు" అని చెప్పినది Parliamentary యా ? Un-parliamentary యా ? లేక (fact) ఫాక్టా ? అది సరైనదేనా చెప్పవల సినదని అడుగుతున్నాను

*Mr Chairman* - It is parliamentary

శ్రీ గోపిడి గంగారెడ్డి - మేము ఉండే నియోజక వర్గములో యింతవరకు ఏమీ సౌకర్యములు లేవు వైద్యము, విద్య, సౌకర్యముల కొరకు ఈ డబ్బు ఎవరినుంచి వసూలు అవుతున్నదో వారికి ఒక "వెంట్రుకమందం" కూడ అటువంటి సౌకర్యములు కలుగుట లేదు

*Mr. Chairman* - Please withdraw it

శ్రీ గోపిడి గంగారెడ్డి - దానిని నేను వాపసు తీసుకొంటున్నాను మా ప్రాంతంలో విద్యా సౌకర్యములు కలుగజేయనందున ఎటువంటి మాటను మాట్లాడవలెనో తెలియకుండా ఉన్నది ప్రభుత్వం వారి తప్పువల్లనే మాకు విద్యాసౌకర్యములు కలుగలేదు. అందువల్ల భాష సద్దికూడా లేదు మాప్రాంతం మరాట్వాడాలో ఉండేది ఇప్పుడు ఆంధ్రలోకి వచ్చి ఒక సంవత్సరం అయినది కాని గ్రామోద్యోగుల రికార్డ్సు మరాటీలో ఉన్నవి అక్కడ యిలా ఉంటే దేశం ఏవిధంగా బాగుపడి ముందుకు వస్తుందో మీరు ఆలో చించాలి ఈ ప్రణాళికలు మృగజలం తీరుగా ఉన్నవి మా నియోజకవర్గానికి నీరు దొరకదు మృగాలు జలముకొరకు ఆశించి ఆశించి, కాళ్లు కొట్టుకుపోయే టట్లు తిరిగినా నీరుదొరకనట్లు, ఎన్ని తిప్పలుపడినా మాకు అక్కడ నీరు దొరకుటలేదు. తుంగభద్ర ప్రాజెక్టు, పోచంపాడు ప్రాజెక్ట్సు ఉన్నవి. కట్టించండి. కాని మావద్దనుంచి డబ్బుపోతున్నది. అణామందము కూడ మాకు లాభము కలుగుతున్నదా అంటే లేదు ఏ సౌకర్యములు లేవు పూర్వము నుంచి మా నియోజకవర్గములో సౌకర్యములు లేవు. కాంగ్రెసు ప్రభుత్వం

వచ్చిన తరువాతకూడ నీటి సౌకర్యము, విద్యాసౌకర్యము, వైద్య సౌకర్యము కలుగలేదు అటువంటప్పుడు మాడబ్బు తీసుకుపోయి యింకెవరికో పెట్టితే మాకడుపు నిండుతుందా? నిండదు ఎక్కడనో ప్రాజెక్టు కట్టుతూ మాకు ఏమి లెకుండా చేస్తున్నారు ఈ పద్ధతివల్ల దరిద్రుని పైకి తీసుకువచ్చి ధనవంతునితో సమానంగా చేసేటట్లులెదు ఇప్పుడు ప్రభుత్వం అవలంబించే విధానంవల్ల దరిద్రుడు యింకా దరిద్రుడు కావలెనని, శ్రీమంతుడు యింకా ముందుకు పోవలెనని యీవిధానంలో కనపడుతున్నది అంతకంటే ఏమీ కనపడుటలేదు మాకు కూడ పలుకుబడి ఉన్నది మేముకూడ ఎన్నికయి వచ్చినాము ఒక విషయం అడుగుతున్నాను కాంగ్రెసుకు ఎన్నివోట్లు దొరికినవో, కాంగ్రెసుకు వ్యతిరేకంగా నిలబడి ఎన్నికైన వారికి ఎన్ని దొరికినవో లెక్కపెట్టి చూస్తే మమ్ములను ఎందరు ఒప్పుకున్నారనేది తెలుస్తుంది భస్మాసురుని విధంగా తపస్సుచేసి వరం గైకొని భస్మాసురుని మీద హస్తం మోపటం తప్ప యింకొకటి కనబడుటలేదు మేము కూడ ఎన్నికలో గెలిచి వచ్చినాము ఈ బిల్లును ప్రజాభిప్రాయమునకు పంపితే తెలుస్తుంది కాని ప్రభుత్వమునకు తెలుసు—అది విష్ణావతారమని

*Mr Chairman* - Will the hon. Member confine himself to the subject matter of the debate?

శ్రీ గోపిడి గంగారెడ్డి:—మీరు మాట్లాడేది ఏమిటో మాకు తెలియుటలేదు

*Mr. Chairman* - There is no relevancy to bring in Bhasmasura in the debate

శ్రీ గోపిడి గంగారెడ్డి— మీరు చెప్పేది మాకు తెలియుటలేదు. మరొకసారి చెప్పండి.

శ్రీ కె. వెంకటరావు:—"భస్మాసురుడు" అనే పదప్రయోగం యిక్కడ జరిగేటటు వంటి చర్చకు సంబంధంలేదని వారు చెపుతున్నారు

శ్రీ గోపిడి గంగారెడ్డి—ఎన్నికలలో మేము గెలుపొందినాము. ప్రజలు మమ్ములను ఎన్నుకొన్నారు కాబట్టి బుద్ధి వర్తిస్తుందని చెపుతున్నాను. ఈ సర్ చార్జి రు. 10/- అక్కపైన రు. 10-1-0, రు. 10-2-0 లు ఉన్నా, 13 నయాపైసలు ఉన్నది. పదిరూపాయలపైన ఉన్న వ్యక్తికి, 20, 40, 50, 100 రూపాయల

వరకు ఉన్న వ్యక్తికీ- వీరికందరికీ ఒకేవిధంగా తిండి, చదువు సౌకర్యాలు లభిస్తాయా ? ఆ విషయం దాని లోపల లేదు ఈ సర్‌చార్జి డబ్బువల్ల ప్రతి గ్రామానికీ లాభం వస్తుందా ? పెద్దపెద్ద ప్రాజెక్టులు కట్టుటకు 20,25, సంవత్సరాలు కావాలి ఆ భూమి అంతా ఆయకట్టు కావటానికి యింకొక అయిదేండ్లు, అనగా మొత్తం 30 సంవత్సరములు కావాలి "ఇప్పుడు వచ్చి పోతున్నాను, తిండి కావాలి" అంటే 'బాబా మరేంగేతో బక్రీ కాటేంగే" "ఆగవయ్యా, నా తండ్రి శ్రార్ధంనాడు మంచిగా భక్ష్యాలు పెడతాను" అన్నట్లు ఉన్నది చెరువులు తెగిపోయినవి, మరమ్మతులు చేయాలంటే ఎంత కంట్రిబ్యూషన్ యిస్తారని అడుగుతున్నారు రోడ్డు కావాలంటే ఎంత కంట్రిబ్యూషన్ యిస్తారని అడుగుతున్నారు పాఠశాల కావాలంటే కంట్రిబ్యూషన్ కావాలంటారు కంట్రిబ్యూషన్, కంట్రిబ్యూషన్ అని అడుగుతూ ఉంటే మాకు ఎప్పటికి సౌకర్యాలు కలుగుతాయి ? పన్నులవల్ల వస్తున్న కోట్ల రూపాయలు ఒక్కొక్క గ్రామమునకు ఎన్నివేలరూపాయలు వస్తాయో లెక్కపెట్టి, ఆ లెక్కప్రకారం తిరిగియిచ్చి, అక్కడి చెరువులు బాగుచేసి నీటి సౌకర్యం కలుగజేస్తే ఇప్పుడు పండే పంటకన్న రెండింతలు పండుతుంది.

ఇందులో అగ్రికల్చరల్ ఇన్‌కమ్‌టాక్సు తీసేస్తున్నారు మేము చిన్నప్పుడు ఒక ఆట ఆడేవాళ్ళము ఆ ఆటలో తనకు యిష్టము ఉండే పిల్లవాడయితే, అతనికి దెబ్బతగలకుండా ఉండాలంటే వీపుమీద చెయ్యిపెట్టి,గుద్దుతాడు దూరంగా ఉండి చూచేవానికి బాగా కొట్టుచున్నట్లు ధ్వనికూడ వినిపించేది బాగా దెబ్బతగలాలన్న వానికి చెయ్యి అడ్డంలేకుండా గుద్దుతారు. అలాగే ఈనాడు శ్రీమంతులనేవారిని వీపుమీద చేయిపెట్టి గుద్దుతున్నారు ఇది అంతా కళాగారికి బాగానే తెలుసు భీష్మాచార్యులవారికి కౌరవుల సంగతీ తెలుసు కాని పాండవులకు అన్యాయం, అత్యాచారం జరుగుతున్నదని తెలిసినా, అవసరం వచ్చినప్పుడు పాండవులమీదనే బాణం వదులుతాడు. అదేవిధంగా కళాగారికి ఈ పన్నులన్నీ బీదలమీద పడుతున్నాయనితెలుసు ఈ చట్టాన్ని బీదలమీద రుద్దుతున్నామని తెలుసు. గిర్దావర్ సర్కిల్‌లో ఉన్న భూమిమీద కడుతున్న పన్నుమీద సర్చార్జి విధించబడుతుందని అన్నారు అది సరైనది కాదు. నాకు మూడు అల్కాలలో వ్యవసాయము చేసేభూమి ఉన్నదనుకోండి ఒక అల్కాలో 40 రు లు, రెండవ అల్కాలో 120 రు మూడవ అల్కాలో 100 రు. యీ విధంగా మొత్తం 500 రు. పన్ను కడతాను అనుకోండి. ఈ 500 రు. పైన 50 నయా పైసలు

చెప్పిన పన్ను పడదు ప్రతి అల్కాకు ప్రత్యేకంగా, విడిగా లెక్కచూసి సర్చార్జి వేస్తారు అంటె ఒక మంత్రంవేస్తే, లోపల ఒక వేషం బయట ఒక వేషం ఉంచుంచన్నమాట అంటే ఒక చేతితో ఇచ్చి ఇంకొక చేతితో లాక్కోవటం జరుగుతుంది అన్నమాట

ఇప్పుడు ప్రభుత్వం తెచ్చిన బిల్లును పరిశీలిస్తే ఒక సంగతి తెలుస్తుంది. పేదవాళ్లు ఇంకా పేదవాళ్లు, శ్రీమంతులు ఇంకా శ్రీమంతులు కావాలని యీ బిల్లుయొక్క ఉద్దేశము తరువాత కమర్షియల్ క్రాప్స్‌మీదకూడ పన్ను వేయబోతున్నారు పంటలు పండకపోయినా, కమర్షియల్ క్రాప్స్‌మీద పన్ను వేస్తున్నారు రేపు వేరుసెనగ పంటమీద పన్నువేస్తారు పంట పండక పోయినా పన్నువేస్తారు పంటలు పండకపోయినా, పండినవని కాగితాలమీద వ్రాసుకొని పన్నులువేస్తారు ఈ సంవత్సరం వేరుసెనగ పంట పండటం అయిపోయింది పంటలు పండకపోయినా, పండినట్లు పటేల్‌పట్వారీలు వ్రాస్తారు ఈ బిల్లు పటేల్‌పట్వారీలకు భోజనం పెట్టినట్లు అవుతుంది ఆ బిల్లులో నీతి కనుపించదు వేరుసెనగమీద యీ సంవత్సరం పన్నువేయకుండా, వచ్చే సంవత్సరం వేయాలని చెబుతున్నాను మేము చెప్పటం జరుగుతోంది తప్ప పని ఏమీ జరగటంలేదు ఇది ప్రజాప్రభుత్వము మనం ప్రజలచేత ఎన్నుకోబడి వచ్చాము అందుచేత యీ బిల్లును ప్రజాభిప్రాయానికి పంపించాలని కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను

[*Mr Speaker in the Chair*]

శ్రీ యస్ కాశిరెడ్డి (పొదిలి) - అధ్యక్షా, రైతులమీద పన్ను వేసేటటువంటి బిల్లులు వరుసగా అసెంబ్లీలో తీసుకువస్తున్నారు. నిన్ననే వెట్ అసెస్‌మెంట్ బిల్లు పాస్ అయినది ఈ రోజున సర్చార్జిబిల్లు చర్చిస్తున్నాము, రేపు కమర్షియల్ క్రాప్స్‌మీద పన్నువేసే బిల్లు రానున్నది ఈ సందర్భంలో ప్రతిపక్షంనుండి, ప్రభుత్వ పక్షంనుండికూడ అనేకమంది గౌరవనీయులగు సభ్యులు చాలా విషయాలు ప్రభుత్వదృష్టికి తీసుకువచ్చారు "రైతులు చాలా ఇబ్బందులపాలు అవుతున్నారు, రైతులకు వ్యాపారపంటలమీద సరిగా ధరలు రావటంలేదు, అనేక కారణాలవల్ల పైరులు దెబ్బతింటున్నాయి, ప్రభుత్వం చాలా ప్రాంతాల్లో రైతులకు సౌకర్యాలు కలుగజేయటంలేదు, వెనుకబడిన ప్రాంతాల్లో ప్రణాళికలు అమలుపర్చటంలేదు" అని ప్రభుత్వదృష్టికి తీసుకురావటం జరిగింది "పన్నులు వేయటంవల్ల రైతులు కష్టపడుతారు, అయినప్పటికి పన్నులు

వేయాలి' అని కొందరు ప్రభుత్వపక్షసభ్యులు చెప్పారు "రైతులు చాలా ఇబ్బందిలో ఉన్నారు, ప్రణాళికఫలితాలు వారికి అందటంలేదు, వ్యాపార పంటలకు సరైన ధరలు రావటంలేదు, రైతాంగం పరిస్థితులు బాగుపడేంతవరకు వారిమీద ఎటువంటి పన్నులు విధించకూడదు, భూస్వాములమీదనే ఎక్కువ పన్నులు వేయండి" అని చెప్పటం జరిగింది ప్రభుత్వపక్షంవారు, ప్రతి పక్షంవారు, చెప్పినవి ప్రభుత్వం వినకుండా, మొండిపట్టుదలతో, తనకు ఉన్న బలం ఉపయోగించి రైతులమీద పన్నులభారం వేయటానికి తయారవు తున్నది బరువు మోయగలిగిన వారిపైన వేయకుండా, సన్నకారు రైతుల పైన పన్నులు వేస్తున్నారు మోయలేని రైతాంగంమీద పన్నులు వేస్తున్నారు నెలకు వంద రూపాయలు ఆదాయం వచ్చే రైతులను మినహాయించి, అంతకు ఎక్కువ ఆదాయం వచ్చేవారిపైన గ్రేడేషనల్‌గా పన్ను వేయండి కాని, ఇప్పుడు ప్రభుత్వం చూపుతున్న గ్రేడేషన్‌నుబట్టి, వీలున్నంతవరకు భూస్వాములమీద తక్కువపన్ను వేయటానికి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది చిన్నరైతులమీద చాలా తక్కువ పన్ను వేయాలనే విధానాన్ని ప్రభుత్వం అనుసరించటంలేదు చిన్నరైతులమీదనే ఎక్కువ బరువు వేయటం జరుగు తున్నది ఇది ప్రోగ్రసివ్ మెజర్ కాదు సర్చార్జివేసే విషయంలో రెవిన్యూ ఫిర్కాను ఒక యూనిట్‌గా తీసుకొన్నారు "భూస్వాములకు వేల ఎకరాలు ఉంటాయని, అవి అనేక ఫిర్కాలలో ఉంటాయని" మనకు తెలుసు ప్రభుత్వం యీమధ్య లాండ్‌హోల్డింగ్స్‌కు సంబంధించిన బిల్లు తేవటంవల్ల భూస్వాములు తమ భూమిని విభజించుకోవటం, అమ్ముకోవటం, బినామి పట్టాలు సృష్టించుకోవటం చేస్తున్నారు. ఏ కొద్దిమందో తప్ప, 20 ఎకరాలు పైన ఎవ్వరూ భూమి తమపేర ఉంచుకోవటంలేదు ఈ పన్నులభారం వాళ్ళమీద పడకుండా ఉండే పద్ధతిలో యీ బిల్లు తీసుకువస్తున్నారు ఈ రోజున భూస్వాముల మీద పడుతున్నటువంటి ఎగ్రికల్చరల్ ఇన్‌కం టాక్స్‌ను రిపీల్ చేస్తున్నామంటున్నారు. అసలు యీ ఎగ్రికల్చరల్ ఇన్‌కం టాక్స్ భూస్వాములమీద బాగాపడే అవకాశం లేదు. దానివల్ల ఏదో 2, 3 లక్షలు వస్తుందంటే, ఆ కాస్త బరువుకూడ భూస్వాములమీద వేయకుండా ఎగ్రికల్చరల్ ఇన్‌కంటాక్స్‌ను రిపీల్ చేస్తున్నారు అందుచేత ఇవాళ అసెంబ్లీలో పెడుతున్న బిల్లు భూస్వాములకు ఉపయోగపడేదిగా ఉన్నది భూస్వాములకు ఎంత భూమిఉన్నా, చాలా తక్కువ భూమిలో మాత్రమే పన్ను పడేందుకు వీలుంది. కుటుంబంలో ఉండేటటువంటి భార్య, భర్త, పిల్లలు, (వారు మైనర్ అయినా, మేజర్ అయినా) తమకు ఉన్నటువంటి

భూమిని విభజించుకోకుండా ఉంటే, ఆ భూమినంతా లెక్కకట్టి, మొత్తం మీద సర్చార్జి పన్ను వెయ్యమని అంటే ప్రభుత్వం అంగీకరించటంలేదు "ఆవిధంగా కాక, విడివిడిగా భూమిమీద పన్ను వేస్తాము" అంటే, వేల ఎకరాలు ఉండే భూస్వామిమీద చాలా తక్కువ పన్ను పడుతుంది సెన్సెస్ ఆఫ్ లాండ్ హోల్డింగ్స్ ప్రకారం చాలా తక్కువ సర్చార్జి భూస్వాములమీద పడటానికి వీలుంది ఎక్కువ సర్చార్జి పేద రైతాంగంమీద పడుతుంది

మంత్రిగారు యీ బిల్లును ప్రవేశపెట్టేటప్పుడు పది రూపాయలలోపల శిస్తు కట్టేవారు ఎంతమంది, పదిరూపాయలకు పైన నూరు రూపాయలవరకు కట్టేవారు ఎంతమంది, నూరు రూపాయలనుంచిఆ పైన 500రు ల వరకు ఎంత మంది, అని యీవిధముగా లెక్కలు సేకరించినట్లైతే, అందులో పేదరైతులు ఎంతమంది ఉన్నారో తెలుస్తుంది. ఈ పన్ను ఎక్కువగ ఎంతమందిమీద పడుతుందోగూడ ఆ లెక్కలవల్ల తెలియగలదు ప్రభుత్వముతెచ్చిన ప్రస్తుతపు పన్ను బిల్లుద్వారా అనుసరించిన పన్నుల విధానము చూస్తే, ఎక్కువ మంది పేదరైతులమీద ఎక్కువగ పడేటట్లుగాను, తక్కువమంది పెద్ద పెద్ద భూస్వాములమీద తక్కువగ పడేటట్లుగాను కన్పిస్తున్నది ఈ బిల్లును ఫిర్కాకు పరిమితము చేయడమువల్ల ప్రయోజనము ఎక్కువగ కల్పించదు. పోనీ ఇతర రాష్ట్రాలలో ఉన్న భూములమీద కూడ పన్ను వేయకపోయినప్పటికినీ కనీసము జిల్లాకుగాని, తాలూకాకుగాని పరిమితము చేస్తె బాగావుంటుంది నేను కోరేది ఏమిటంటే, ఒక్కొక్క కుటుంబ మునకు ఉన్నటువంటి భూమి, అంటే తండ్రి, తల్లి, పిల్లలు, వీరి అందరి పేరట విడివిడిగా ఉన్నను, ఆ మొత్తము భూమినంతను లెక్కకట్టి పన్ను విధించాలి, అలా కాకపోయినా ఒక వ్యక్తి పేర భూమి ఎక్కడ ఉన్నాసరే, అది అంతా మొత్తముగ లెక్కకట్టి వేయమంటే, అదికూడ వీలులేదని మంత్రిగారు చెబుతున్నారు. ప్రభుత్వము తెచ్చిన బిల్లును చూస్తే, అది ఒక ఫిర్కాకే పరిమితము చేయడమువల్ల వీలుఅయినంత తక్కువమంది పెద్ద పెద్ద భూస్వాములమీదపన్ను వేయటానికి అవకాశము కన్పిస్తున్నది. కాని, ప్రతిపక్షము వారమైన మేము చేసే సూచనలు అంగీకరిస్తే ప్రభుత్వానికి ఎక్కువగ ఆదాయము వస్తుందని చెప్పినను మంత్రిగారు పాటించక, పెద్ద పెద్ద భూస్వాముల కనుగుణ్యంగానే పన్ను విధించే విధానమునవలం బించటము శోచనీయము.

మాగాణీ ప్రాంతాలలో ఉన్నటువంటి భూమి శిస్తుమీద నాల్గవ వంతు సర్చార్జీ పన్ను విధించాలనుకున్నప్పుడు, పేదరైతులకు యీసర్చార్జీ తగ్గేటట్లుగానైనా ఆలోచించారా అంటే, అదేమి కనబడదు ఆ విధముగ చెస్తే, పేద రైతులకు ఒక విధముగా సహాయము చేసినట్లయ్యేది ఫిర్కా అని చెప్పడము వల్ల పెద్ద పెద్ద భూస్వాములు, వాగా డబ్బుగలవారికి ఫిర్కాలో ఉన్న భూమి అంతయు లెక్క కట్టి వేస్తామని అంటే, మెట్ట ప్రాంతాలలో ఉండే ప్రజలపై ఎక్కువ పన్ను పడుతున్నది ఈ విధానము సరిఅయినది కాదు పూర్వము జమీందార్ల హయాములో మా ప్రాంతాలలో, (అంటె మెట్ట తాలూకాలలో) ఒక్కొక్క ఎకరానికి ఆరు అణాలు, పది అణాలు ఉండేది అలాంటిది యీనాడు సర్వే సెటిల్‌మెంటు జరిగినందువల్ల ఆరు అణాలు ఉన్నదానికి ఒక రూపాయి, రూపాయిపావలా అని యీ విధముగ ఎక్కువ వేయబడుతున్నది ఇదివరకు ఎకరము ఒకటింటికి అన్ని సెస్సులు కలుపుకుని రు 1 2-0 లు, 1-4-0 లు, పన్ను ఉండేది అలాంటిది ఇప్పుడు మాస్తే ఆ ఎకరముమీదనే సెస్సులు, వాణిజ్య పన్నులు వగైరాలు అన్నీ చేరి రు 7-6-0 లు, లేకపోతే రు 8-6-6 లు దాకా పడుతున్నది, దీనిని బట్టి ఒక్కొక్క రూపాయికి రు 1-4-0 వంతున హెచ్చు పన్ను తగులుతున్నది వెనుకబడిన ప్రాంతాలలో ఎకరము ఒకటికి రు 1-4-0 లు ఉన్నదల్లా యిప్పుడు రు 8-6-6 ల దాకా పడుతున్నదంటే యీ పన్ను దాదాపు ఆరు రెట్లు దాకా ఎక్కువ అయిందన్న మాట పంచవర్ష ప్రణాళిక యొక్క ఖర్చుకొరకు ప్రభుత్వానికి డబ్బుకావాలంటే, దానిని పేదవాళ్ళమీద వేసేబదులు డబ్బుకలవారి మీదనే వెయమని మాఅభ్యర్థన వెనుకబడిన ప్రాంతపు రైతులలో బొత్తుగా బీద రైతులున్నారని యిక్కడ సభలోని అనేకమంది మిత్రులుకూడ ప్రభుత్వదృష్టికి తేవడమైంది మిత్రుడు గోపిడి గంగారెడ్డిగారు చెప్పినట్లు చెప్పాలంటే, మా ప్రాంతములో ప్రభుత్వము ఒక దమ్మిడీ విలువగల పని అయినా చేయలేదు. పనులు చేయించకపోగా, పన్నులు వేయడము మాత్రము కనబడుతున్నది. ఈ విషయమును గురించి ప్రభుత్వాన్ని అడిగితే, "మీ నెల్లూరుజిల్లాలోని మెట్ట తాలూకాలకు నందికొండ ప్రాజెక్టు వస్తే, అన్ని పనులు సాగుతవి" అని అన్నారు అయితే నందికొండ ప్రాజెక్టు వస్తుంది, వస్తుందని సంతోషపడుతూ నోరు తెరచుకుని కూర్చుండమంటున్నారు అది ఎప్పుడో ఏ పది, పదిహేను సంవత్సరాలకో వస్తే, అందాక నోరు తెరుచుకుని కూర్చోండి అని ప్రభుత్వము చెబుతున్నారన్నమాట అలాగైతే "యీ పన్నులు అంతవరదాకా ఆపండి"

అని ప్రభుత్వాన్ని కోరుతున్నాను ఏ ప్రయోజనమూ లేకుండా, పేద రైతులను పన్నులు కట్టమంటే, అది న్యాయము కాదు ఈ పన్ను విషయములో - ఏ తాలూకాకు ఆ తాలూకా తీసుకుని లెక్క కట్టమని మంత్రి గారిని అడిగితే, " అది ఎట్లా వీలు అవుతుంది, ప్రతి తాలూకాను గూడ ఒక్కొక్క యూనిట్‌గా తీసుకోటానికి సాధ్యముకాని పని " అంటున్నారు పోనీ రాష్ట్ర మొత్తము మీద లెక్క కట్టమంటే, 'దానికి Funds లేవు' అని అంటున్నారు అలాంటి పద్ధతిలో కాకుండా, యీ పన్నును ప్రభుత్వము వేయ దలచుకున్నప్పుడు రైతులు అనే వారిని కొన్ని categories క్రింద విభజించి, అందులో నిజంగా పేద రైతుల category ని దృష్టిలోనికి తీసుకుని, వారు యీ పన్నులు భరించగలరా, అనేది ఆలోచించి కనీసము అలాంటి వారి విషయములో నైనా ప్రభుత్వము కొంత సానుభూతి చూపించి, అట్టివారి మీదనైనా యీ పన్నులు వేయకుండా ఆపమని కోరుతున్నాను వారి ఆర్థిక స్థితి చక్కబడిన తరువాత, వారు యీ పన్నులు భరించగల స్తోమతు చిక్కినప్పుడు, యీ పన్నులు వేస్తే, రైతులు సంతోషిస్తారు మంత్రి గారు యీ విషయము కొంతవరకు సానుభూతితో పరిశీలించమని నా అభ్యర్థన మా యొక్క సూచనలు - అంగీకరించకపోతే, యిక యీ బిల్లు శాసనము అయితే, ప్రభుత్వోద్యోగస్థులు పేద రైతులకు, ఉన్నవి, లేనివి చేర్చి బినామీ నోటీసులు యిచ్చి బలవంతముగ డబ్బు వసూలు చేయటానికి ప్రారంభిస్తారు ప్రభుత్వోద్యోగస్థులలో " మాకు అథారిటీ ఉన్నది గదా, మేము జప్తులు చేసి అయినా వసూలు చేయగలము, యీ రైతులు అమాయకులు, తెలివిలేనివారు" అని శిస్తులు బలవంతముగ, అన్యాయముగ వసూలు చేస్తారు ఇక పేద రైతులు ఏ అప్పో, సప్పో చేసి, నోరు మూసుకుని పన్నులు కట్టుకుంటారు అంతకంటే చేసేది ఏమీ ఉండదు ప్రభుత్వమైనా పేద రైతుల యొక్క బాధలు గుర్తించకుండా నిర్బంధముగ అక్రమముగ పన్నులు యిష్టము వచ్చినట్లుగా వేసి వసూలు చేయడము న్యాయమా ? అని మంత్రిగారిని అడుగుతున్నాను ముఖ్యంగా రాయలసీమ, దానిని అనుకుని ఉన్న యితర జిల్లాల లోవి మెట్ట తాలూకాలలో ఎక్కువగ వేరుశనగ పంట వేస్తున్నారు కాని యీ పంట ముఖ్యముగా నెల్లూరు జిల్లాలో యీ సంవత్సరము దెబ్బ తిన్నది. ఇతర పంటలు కూడ వర్షాలు లేక కొంత, మిడతలదండు వల్ల కొంత, పశువులకు జబ్బులు తగలడమువల్ల పైర్లు వేయక కొంత, యీ విధముగా రైతులు నష్టపడి ఉన్నారు అక్కడ ప్రజల యొక్క కష్టములు మంత్రిగారి దృష్టికి

ఎచ్చియుంటవని నా అభిప్రాయము ఇలాంటి పరిస్థితులలో యీ మాదిరిగా హెచ్చు పన్నులు వేయదలచినప్పుడు, రైతులకు సరియైన వసతులు ఏర్పాటు చేయకుండా అక్రమపు పన్నులు వేయడము వల్ల రైతులు ఎంత బాధపడు తారో మంత్రిగారు గుర్తించవలసి ఉంటుంది ఇలాంటి యిబ్బందులు ప్రభుత్వము విచారించే దానికి బదులు, Agriculture Loans, అసలు రెవిన్యూ పన్నులు, తక్కావి అప్పులు, వగైరాలు అన్ని ఒక ప్రక్కన తలమీద పడి ఉంటున్న సమయములో, యీ సర్చార్జి పన్ను ఒకేసారిగా వాళ్ళ పైన వేసి రుద్దడమంటే న్యాయము కాదు ఇప్పుడు యీపన్నులన్నీ పడబోతున్నవి వాళ్ళు కట్టలేము అని మొత్తుకుంటూ ఉంటూంటేగూడ ఉద్యోగస్థులు పోయి ప్రభుత్వానికి కట్టవలసిన సొమ్ము కట్టకపోతే, వాళ్ళకు ఉన్న చెంబు, తప్పేల, సామాగ్రి బైటవేస్తాము ఎద్దులు, పశువులు వగైరాలు అన్నీ కూడ జప్తు చేస్తాము, అని బెదిరించి గాని, జప్తు చేయడము గాని ఇంతవరకు జరుగుతున్నది అదే విధానము యీ పన్ను వసూలుకు కూడ అవలంబిస్తారు ఇది తప్పదు. మంత్రిగారు యీ విషయములో ముఖ్యంగా పేద రైతుల విషయములో ఈ బిల్లులో కొంతవరకు మార్పులు చేసి. పెద్దవాళ్ళ మీదనే హెచ్చుపన్ను పడేటట్లుగా మార్పులుచేయాలని కోరుతున్నాను - శెలవు

श्री बस्वा मन्नय्या (अधोल) *Sri Basava Manniah (Andole)* — मानेनीय अध्यक्षजी । यह सरचार्ज के सबध मे जो टेक्स बढानेके विशय मे चर्चा हो रही है उसमे दो पक्षोकी ओर से समाचार विशय रखा जारहा है । उसमें मतभेद केवल इस सबध मे है कि टेक्स किन पर डाला जाये । प्रतिपक्ष को भी इस से विरोध नही है कि यह टेक्स न डाला जाये । डालने के सबध में अपने विचार मे भेद है । हुकूमत ने १० रूपये से १०० रूपये तक १३ नये पैसे के हिसाब से टेक्स डालने का सुझाव रखा है उसपर अपोजीशन प्रतिपक्ष को मतभेद है क्योकि इससे जो छोटे छोटे शेतकार होते हैं उनको तकलीफ होती है इसलिये यह बार उनपर न डाला जाये । बल्कि जो १०० रूपये से ५०० रूपयें तक मालगुजारी देते हैं उनपर २५ नये पैसे की बजाये ५० नये पैसे डाला जाये । इसपर जरा विचार करने की बात है । २५ की जगह ५० नये पैसे डाले जायें तो इस से आमदनी मे भी दुगना इजाफा होगा । हुकूमत और उसके जिम्मेदार व्यक्त प्रतिनिधि राज्य व्यवस्था और केद्र प्रभुत्व के बडे बडे लोग कलटिवेटर्स और जनना की अच्छाईके बारे मे विचार करते हैं और देश को सोशलिस्टिक पेटर्न पर लेजानेकी चेष्ठा जब करते है तो यहा १०० रूपयेसे कम मालगुजारी देनेवाले काश्तकारोपर यह सरचार्ज डालना समाज को आगे लेजाने के मगायर है यह अप्रगतिशील है । और प्रगतिशील दृष्टि से देखा जाये तो १०० रूपये से ५००

रूपये तक जो २५ नये पैसे सरचार्ज डाला जारहा है वह कम है। छोटे काश्तकारो को छोडकर बडे काश्तकारो पर यह बार डालने के लिये प्रतिपक्ष की ओर से जो सवरण रखा गया है उसमे महत्वपूर्ण भाव है। इस मे देश की प्रगति पर लेजाने की भावना है। इसपर विचार करने की अत्यत आवश्यकता है। हरिजनो की काश्त पर भी यह बार न डालने के सबध मे प्रतिपक्ष की ओर से विचार दिया गया है। कोआपरेटिव विधान से साहूकार पद्धति से जो काश्त की जाती है उसको भी अलग रखने की चेष्ठा की गयी है। मगर हुकूमत ने इसको नजरअदाज किया और वह इसपर सोचने के लिये भी तैयार नही है। सोशलिस्ट पार्टी की ओर से इस विशय को जनता के विचार विनमय के लिये भेजने के लिये एक प्रतिपादन रखा गया था। वह बहुत ही सामजस्य है। जब जनता से कोई टॅक्स लेना है तो उनका अभिप्राय भी लेना अत्यत आवश्यक है। तेलगाणा में खुशकी जमीनो पर यह सरचार्ज डाला जारहा है। परोक्ष दृष्टि से जब सोचते है तो तेलगाना में ड्राइ लेड्स पर लेन्ड रेवेनिव कम है और आध्र मे तरी जमीनात पर कम है। इस तरह यहा खुशकी जमीनात पर बोझ बढाया जारहा है। इसको सारे प्रदेश मे अनुरक्त करने के लिये प्रतिपक्ष की ओर से सजेशन दिया गया है। केवल एक रेवेनिव सर्कल रखने से किसी व्यक्ति की जमीन न होने की वजह से उसका एकाउन्ट बराबर न रहने की वजह से वह बच सकता है। इसमे बडे लोगो को बचाने का इलाज है। श्री प्रगड कोटैया जी ने अपने भाषण मे बताया कि टाटा जैसे बडे बडे सर्मायादारो की मिलो को सट्रल गवर्नमेट रक्षित रखने के लिये ग्राउडनट अतर राष्ट्रीय विदेशो मे भेजने से रोक रही है यह साफ प्रगट होरहा है हि हुकूमत सर्मायादारो के पीछे किस कुव्वत से साथ है। श्री पूज्य तिम्मा रेड्डी ने आध्र प्रदेश की खाद्य समस्या पर भाषण देते हुये असवली में बतलाया कि कल्टीवेटर को जयादा पैसे आने के लिये हम इस वक्त कट्रोल करना नही चाहते। और हमारे पास खाद्यबहुत है। खाने की चीजे काफी है। यहा से ग्राउड नट बाहर जाने मे कल्टीवेटर्स को ज्यादा कीमत आती है तो उसको रोक कर टाटा की मिलो की जो हिफाजत की जारही है इसपर क्यो ध्यान नही दिया जाता। दूसरे उद्धारण मे मिर्च के सबध मे उन्हो ने बतलाया कि अधिक से अधिक मिर्च आध्र मे उतपत्ति होकर मदरास नाडा आदि आदि स्थानो पर भेजी जाती है। किंतु आध्र प्रदेश मे उसका परमिट नही मिलता। इसके सबध में हुकूमत क्यो विचार नही देती।

एक और विशय पर ज्यादा सदस्यो ने जोर दिया कि यह तमाम टॅक्सेस गरीब देहातो मे बसने वाले अव्वाम पर दिन प्रति दिन लागू होरहे है। इन टॅक्सेस के धन को राज्य व्यवस्था शहरो में रोड एलेक्ट्रीसिटी पखो मकानात और दूसरी चीजें बनाने मे और बडे बडे लोगो ही के आराम व आसाइश के इन्तेजामात पर खर्च करती है जितने भी बडे बडे प्लान्स है वह सब बडे बडे शहरो के लिये है।

हुकुमत की सारी तवानाओ शहरो ही पर खर्च हो रही है। देहात और ग्राम, विद्या की दृष्टि से लाइट की दृष्टि से सडको की दृष्टि से हर दृष्टि से पीछे पडे हुअे है। हमको देहातो मे प्रगतिशील दृष्टि से काम करना है। इस ओर सब ही लोगोने ध्यान दिलाया है। हुकूमत को भी इस ओर ध्यान देकर विलेजेस को आगे बढाने की अत्यत आवश्यकता है। इस आवश्यकता को प्रतिपक्ष की ओरसे सवरणो आदि आदि मार्गो से प्रभुत्व के सामने लायागया किंतु हुकूमत ने इसपर ध्यान देने का प्रयत्न नही किया। इसी कारण प्रतिपक्ष को आर से जितने भी सवरण आये है उनका मै हार्दिक अनुमोदन करते हुऐ हूकमत की ओर से सरचार्ज का जो बिल रखा गया है उसका विरोध कर रहा हू।

శ్రీ బి శంకరయ్య (బుచ్చిరెడ్డిపాలెం-జనరల్) —అధ్యక్షా, ఈ బిల్లు పన్నులు హెచ్చుచేయడానికి కాదు, క్రొత్తపన్నులు వేయడానికి కాదు, ఇంకా ఇంకా అదనపు పన్నులువేసేబిల్లు ఉన్న పన్నులమీద అదనంగాsurcharge విధించే బిల్లు పన్నులువేసె విషయంలో గాని పన్నులను హెచ్చిచేసే విషయంలోగాని ఎక్కడ graded పద్ధతి అనేదానిని ప్రభుత్వం అంగీకరించలేదు ఉన్న దానిమీద హెచ్చువేసే యీ surcharge విషయంలోనైనా యీ Graded Tax ను అంగీకరించింది ఇది మనకేమీ క్రొత్తవిషయం కాదు Graded Tax న్యాయమైనదనీ, దానిని అమలు జరుపాలని దేశంలో అన్ని పక్షాలవారు అందరూ కోరె విషయం అయితే, "Graded Tax అంగీకరిస్తాం" అని ఒకవైపు చెబుతూ కూడా యీ బిల్లును మరొక విధంగా తయారుచేశారని దానిని చదివాక తెలిసింది ఎవరిమీద పన్నులు పడతాయని చూస్తే, ఎవరిమీద పన్నులు పడాలో వారిమీద పడకుండా - చిన్నరైతులమీద, మధ్య తరగతి రైతులమీద మాత్రమే అధికంగా పన్నులు పడే విధంగా యీ బిల్లును తయారుచేశారు ఇది "ఎడ్డించేవాళ్ళు మనవాళ్ళయితే కడపంక్తిని వున్నా ఒకటే"ననే తెలుగు సామెతవలె వుంది ఆ విధంగా graded taxation సిద్ధాంతం అంగీకరిస్తాం అని ఆ progressive సిద్ధాంతం అంగీకరించిన తరువాత అందులో పన్నులు పడేది వచ్చినప్పుడు మాత్రం ఆ సిద్ధాంతంలో వున్న "ఆదాయము హెచ్చు అయ్యేవాళ్ళమీద పన్ను హెచ్చుగా పడాలి, వాళ్ళ కుటుంబానికి సరిపోయే లోపల వచ్చేవాళ్ళకు మినహాయించాలి" అ నేటటు వంటిది తోసేసి మామూలుగా మెట్టపొలాలకన్నిటికీ కూడా పన్నువేయాలి అన్నారు అందులో 10 రూపాయలు పైన వచ్చేటటువంటి వాళ్ళమీద వేయా లన్నారు. అంతమాత్రమేకాదు అంతమాత్రం చెప్పినా ఏదో ఒక విధముగా ప్రభుత్వం పేదవాళ్ళమీద ఎక్కువపడడానికి చూడకుండావుందనుకో

తీసుకుంటున్నారు భూమిని ఇతరుల పేర పెట్టి Benami transactions చేయడమనేది ఇప్పుడు మరీ విపరీతంగా జరిగి పోతోంది అనేక రకాలైనటువంటి documents ఈ మధ్యన నూతనంగా తయారుచేస్తున్నారు. దీని ఫలితమేమిటి? అనేకమంది బంధువుల పేరున, మిత్రుల పేరున భూమిని transfer చేయడం జరుగుతోంది అందుచేత స్పష్టమైనటువంటి clause యిందులో చేర్చి ఉండలేదు అన్న దమ్ముల పేరున కానివ్వండి, భార్య బిడ్డలపేరున కానివ్వండి, ఏ ఒక కుటుంబంలో నివసిస్తున్నా ఎంతమంది ఉన్నారో ఎన్ని సంబంధాలున్నప్పటికి ఎన్ని రకాల బంధుత్వాలున్నప్పటికి, అందరి తాలూకు భూమివిస్తీర్ణం, ఒకే holding క్రింద తీసుకొని దానిమీద Surcharge విధించితీరాలి లేకపోయినట్లైతే ఈ Surcharge వల్ల కూడా ప్రభుత్వానికి ఆదాయం రాదు ఇది ప్రభుత్వానికి సరైనటువంటి ఆదాయం చేకూర్చవలసినటువంటి చట్టం మాత్రం అవదు అందుచేత యిటువంటి ప్రయత్నం చేయని కారణంగా ప్రభుత్వం పెద్దలనే ఎప్పుడూ కూడా ప్రోత్సహించేందుకు, వాళ్ళపైన చల్లని చూపులు చూస్తున్నందున వారు సమతాతత్త్వవిరోధి అని తిరిగి ఈరోజున కూడా ప్రదర్శితమౌతోంది. తిరిగి స్పష్టంగా తేలుతోంది. ఈరోజున ఎటువంటి చట్టం తీసుకువచ్చి నప్పటికీ, చిన్నవాళ్ళ మీద బరువు పడకుండా పెద్దవాళ్ళ మీద, యివ్వకలిగినటు వంటి శక్తి ఉన్న ప్రతి ఒక మనిషి దగ్గరనుంచి యివ్వ గలిగినటువంటి మొత్తాన్ని రాబట్టేందుకు ప్రయత్నం జరగాలి ఈ రెండూ జరిగినట్లైతే ఈ చట్టం బాగున్నట్టే లెక్క. ఒకపక్క పెద్దపెద్ద వాళ్ళు ఈ చట్టాన్ని తప్పించుకొని తిరగడానికి ప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది రెండవ ప్రక్కనుంచి పేదవాళ్ళమీద, చిన్న రైతుల మీద, సన్నకారు రైతుల మీద పన్నుల భారం పెరిగే అవకాశం కల్పిస్తోంది 10 రూపాయలు పన్ను చెల్లిస్తున్నటువంటి ప్రతి రైతు కూడా Surcharge చెల్లించవలసిఉంటుంది

10 రూ. లు చెల్లించే మనిషి ఎవరు? ఒక ఎకరం భూమి ఉన్న రైతు సర్చార్జి చెల్లించాలా? అందుచేత మాపార్టీ తరఫున ఒక విషయం మనవి చేస్తున్నాను. 10 రూ లు చెల్లించే మనిషి పన్ను కట్టడానికి వీలులేదు కనీసం 50 రూ. లు చెల్లించేవారి వరకు యీ ఎగ్జమ్షను ఉండాలని మా ఖచ్చిత మయిన అభిప్రాయం. క్రింద ఉన్న రైతుమీద భారం తగ్గించాలి. పెద్దవాడు తప్పించుకోడానికి వీలులేకుండా చూడాలి ఒక కుటుంబంలోని వారికి ఉన్న

భూమిని లెక్కచేసి దానిని ఒక హోల్డింగు క్రిందకు తెచ్చేటట్లు చూడాలి అందుకు ఒక ప్రొవిజనును పెట్టాలి ఒక ఫిర్కాలో ఉన్న భూమినిమాత్రమే లెక్కచేసి ఆ భూమిమీద ప్రభుత్వం పన్నువెయడానికి ప్రయత్నం చేయడమనేది సరియిన పద్ధతికాదు ఒక తాలూకాకు, ఒక ఫిర్కాకు మించి అనేక ఫిర్కాలలో, తాలూకాలలో, జిల్లాలలో కూడా భూములున్నటువంటి పెద్ద భూకామందులున్నారనేది మనకు తెలియనిది కాదు ఆంధ్రలోనె కాకుండా తెలంగాణాలో కూడ కొందరు భూములను సంపాదించిన సంగతి మనకు తెలుసు కాబట్టి ఒకే ఫిర్కాలో ఉన్న భూమిమీదనే యీ సర్చార్జి పడుతుందని చెప్పడంలో పై ప్రాంతములలో ఉన్న భూసంపద మీద పన్నులు పడకుండా చేయడానికి, హెచ్చుగా భూసంపద ఉన్న పెద్దలను కాపాడడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదనేది స్పష్టం అవుతుంది అందుచేత ఏ తాలూకాలో, ఏ జిల్లాలో భూమి ఉన్నప్పటికి మొత్తం భూసంపద అంతా జతపరచి జమ చేసి పన్ను కట్టేటట్లు చేయాలి ఆ రకంగా చేసిన రోజుననే యీ చట్టానికి అర్థం ఉంటుంది లేకపోతే యీ చట్టానికి ప్రయోజనం లేదు అగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సు తీసివేసినందువల్ల ఎంత ఘోరమయిన నష్టము జరుగుచున్నదో అంత అనవసరమయినటువంటి, నిష్ప్రయోజనకరమయినటువంటి, అనర్థ దాయకమయినటువంటి చట్టము చేయబోతున్నాము అంతేకాదు, fallow lands ఎవరిదగ్గరఉన్నవో వారికిచట్టం వర్తించదని ఒక ప్రొవిజను దీనిలో ఉన్నది కొంతమంది యీ ఫాలో లాండ్సును ఎందువల్ల ఉంచుకున్నారు ? అనేది మనం యోచనచేయాలి ఈరోజున భూసంస్కరణలు రాబోయేముందు యీ భూసంస్కరణలనుంచి తప్పించుకొనడానికి, రైతుకు భూమిమీద హక్కు సంక్రమించకుండా చేయడానికి ప్రభుత్వానికి చెల్లించవలసిన శిస్తుకూడ చెల్లించకుండా ఎగవేసేందుకు అనేక రకాలయిన లాండ్సును ఉంచుకోవడం జరుగుతున్నది యీ భూములను ఉంచుకున్నందువల్ల వారికి నష్టంలేదు. ఆభూములలో గడ్డి పెంచుతారు. దానిమీద కూడ వారికి ఆదాయం వస్తుంది. చట్టాన్ని వ్యతిరేకించకుండా ఎగ్జెంప్షను తెచ్చుకోవడంకోసం ఒక ప్రక్కన ఫాలోలాండ్సు ఉంచుకున్నట్లయితే, దానిని ప్రభుత్వం రక్షించడానికి ప్రయత్నం చేసినట్లయితే ఎక్కడ న్యాయముందని అడుగుతున్నాను. ఇది సరయిన పద్ధతి కాదు ఒక ప్రక్కన అధికాహారోత్పత్తి కావాలి, దేశం ఆహారం విషయంలో స్వయంపోషకం కావాలని చెబుతున్నారు యీనాడు దేశంలో కరువు పరిస్థితి కనబడుతున్నది యీ పరిస్థితిని మార్చడానికి యేవిధంగా

చెయాలని జపం చేస్తున్నారు పెద్దలందరూ కలిసి పైదేశాలకు చిప్పచేతితో పుచ్చుకొని వెళ్ళే దుస్థితికి యీ దేశం వచ్చింది యీనాడు అదంతా మరచి పోతున్నారు ఈరోజున యీ చట్టాన్ని తుక్కు చేయడానికి ప్రయత్నము చేస్తున్న పెద్దలను రక్షించడంకొరకు, కాపాడడంకొరకు ఇటువంటి అభివృద్ధి నిరోధకమయిన ప్రొవిజన్ను చట్టంలో ఇమిడ్చారు అందువల్ల సమాజంలోని చిన్న రైతు దెబ్బతింటాడు పెద్దలయిన బడా భూకామందులకు అనుకూలమయిన యీ ప్రొవిజనును తీసుకొచ్చారు దీనిలో గ్రేడెడ్ టాక్సున్నది యీ గ్రేడెడ్ టాక్సు ఫిర్కాలకు మాత్రమే పరిమితం చేయడంవల్ల పెద్దవాళ్ళకు లాభం కలుగుతుంది పేదవాడికుపకారం చేయడంలేదు ఎగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సనేది రద్దు చేయవలసిందికాదు ఇది ఒక తెలంగాణాలోనే గాక ఆంధ్రప్రదేశమంతకూ వర్తింపచేయవలసిన పరిస్థితి ఉన్నది యీ టాక్సును గురించి విపరీతమయిన చర్చలు జరిగిన తరువాత దానిని విధించాలనే నిర్ణయం జరిగింది దానిని ఉంచడమా, మానడమా అనేదానికి ప్రత్యేకంగా ఒక చర్చ జరుగవలసుంది సర్చార్జిబిల్లు పాసు చేస్తున్నాము కనుక అగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సును రద్దు చేస్తున్నామని చెప్పడం సరయినది కాదని భావిస్తున్నాను ఒక ముఖ్యమయిన విషయం మనం తెలుసుకోవలసున్నది మాటిమాటికి కళా వెంకట్రావుగారు "నేను రామరాజ్యం తీసుకుని రావాలనే టటువంటి సంకల్పంతో యీ పన్నులను తెస్తున్నాను" అని చెబుతూంటారు కాని నేను యిదివరకు ఒక విషయం అంటే వారికి కష్టమనిపించింది ఈరోజున కళావెంకట్రావుగారు దేశంలో ఉండకూడదు, వారు చేసినటువంటి పనులు బాగాలేవని, వారిని నిందించడానికి, దూషించడానికి అన్న ముక్కలు కావు. కళా వెంకట్రావుగారు పదికాలాలపాటు ఉండి దేశంలోని రైతులకు, సామాన్య ప్రజలకు వారు సేవ చేయడానికి పూనుకొనవలసిందే మాకభ్యంతరం లేదు కాని మాకు కావలసింది ఒకటే. కళా వెంకట్రావుగారు మైనస్ పన్నుల భారం, ప్లస్ రామరాజ్యం, మైనస్ కాంగ్రెసు రాజ్యం అందుచేత యీ రోజున కళా వెంకట్రావుగారు ప్రతిపాదించిన బిల్లును వెనుకకు తీసుకోరని మాకు తెలుసు మేము చేసినటువంటి సూచనలను కూడ వారేమాత్రం పాటించరు అదికూడ మాకు తెలుసు వారితాలూకు పలుకు చాలా పదునయినదే వారి తాలూకు కలం ఒక కత్తిలాంటిది. వారుచేసిన చట్టం ఒక ఉక్కు చక్రంలాంటిది ఆ మధ్యన ప్రజలను గట్టిగా బిగించినట్లయితే వారి ప్రాణంకూడ పోతుంది. సామాన్యమయినటువంటి రైతు భరించలేనటువంటి భారమిది

దీనిని వారిమీద వెయడానికి ప్రయత్నిస్తున్నారు అది ఇందులో నిబిడీకృత మయినది అది సరయిన విధానం కాదని మనవి చేస్తూ శలవు తీసుకుం టున్నాను

శ్రీ కె వెంకటరెడ్డి (నందిపాడు) —అధ్యక్షా, శ్రీ కళా వెంకట్రావుగారు మొన్నను మాట్లాడుతూ హిమాలయ పర్వతాలను దించడం సముద్రాన్ని పైకి తేల్చడము కాంగ్రెసు ప్రభుత్వ విధానమని చెప్పారు అంటే పెద్దవాళ్ళ మీద పన్నులు వెయడం చిన్నవాళ్లమీద పన్నులు లేకుండా చేయడం కాంగ్రెసు విధానమని శలవిచ్చారు

శ్రీ కె వెంకటరావు —నేను అలా చెప్పలేదు పెద్దవాళ్ళను క్రిందకు, క్రింద వాళ్ళను పైకి తీసుకుని రావడం మా విధానమని అన్నాను కాని "క్రిందవాళ్ళ మీద పన్నులు లేకుండా" అని నేననలేదు క్రిందవాళ్ళమీద పన్నులు లేకుండా చేస్తామని అనలేదు చిన్నవాళ్ళను పైకి తీసుకొనివెళ్లాలి పెద్దవాళ్లను కొంత క్రిందకు తీసుకురావాలి.

శ్రీ కె వెంకటరెడ్డి —పన్నులు వేయకపోతే కదా చిన్నవాళ్ళు పైకి వచ్చేది. కాబట్టి యీ సర్చార్జి ప్రకారం దానికి వ్యతిరేకంగా ఉన్నది అయితే పెద్దవాళ్ళమీద పన్నులు వేయడానికి అభ్యంతరంలేదు కాని ఆ పన్నులు ఎట్లా వేయాలి ? ఎవరిమీద వేయాలి ? అనే విచక్షణలేకుండా చేయడం మంచిదికాదు. మా నెల్లూరుజిల్లాలో కోవూరు, నెల్లూరు తాలూకాలు డెల్టాతాలూకాలు కనిగిరి, ఉదయగిరి, దర్శి, పొదిలి మొదలైన తాలూకాలు మెట్టప్రాంతాలు. ఐతే అన్ని సౌకర్యాలున్న కోవూరు, నెల్లూరు తాలూకాలకు మాత్రమే విద్యుచ్ఛక్తి సప్లయి చేశారు ఉదయగిరి, పొదిలి, దర్శి తాలూకాలలో తినడానికి తిండిలేక అనేక మంది ప్రజలు రంగూను మొదలైన ప్రాంతాలకు పాకీపని చేసుకోడానికి పోతున్నారు వాళ్ళ కష్టాలు చెప్పుకుంటే వినేవారులేరు. పన్నులు విధించడం వచ్చేసరికి మాత్రం అందరిమీద సమానంగా వేస్తున్నారు యీవిధానాన్ని మార్చు కోవాలి ప్రభుత్వం పన్నులు వేయవలసిందే పన్నులు చేసినదానికి తగినట్లు పనులు కూడ చేయాలని మనవిచేస్తున్నాను ఇప్పుడు మన దేశంలో ఎన్నో సినిమాహాల్సున్నాయి. యీ సినిమాహాల్సును జాతీయంచేస్తే ఎంతో డబ్బు వస్తుంది. ఒక అంజలి పిక్చర్సుకే కొన్ని లక్షల రూపాయలు వచ్చాయి అన్ని సినిమాహాల్సును కూడ జాతీయంచేస్తే ఎంతో డబ్బు రాగలదు. మా నెల్లూరులో

అజంతా బిల్డింగ్స్ అని ఉన్నాయి వాటికి నెలకు 6 వేల రూ ల వరకు వస్తుంది ఆ బిల్డింగ్సుపైన చాలా తక్కువ పన్నున్నది అదే విధంగా ప్రతి టౌనులోను, ప్రతి సిటి లోను పెద్దపెద్ద బిల్డింగ్సున్నాయి వాటికి తక్కువ పన్నులున్నాయి భూస్వాములు మాత్రం ఏదో కొద్దిపాటి భూములు సంపాదించుకుంటే భూసంస్కరణలు చేయాలంటున్నారు కాని ఈ బిల్డింగులకు మాత్రం యే సంస్కరణ లేదు. వాళ్లు లక్షలు సంపాదించుకుంటుంటే మన ప్రభుత్వం చూస్తూ ఊరుకుంటున్నది. మా ఉదయగిరి తాలూకాలో దాదాపు ఒక సంవత్సరంగా చెరువులు తెగి ఉన్నాయి ఆ చెరువులు తెగిపోతే ప్రభుత్వానికి ఎన్ని దఫాలు విన్నవించుకున్నా ఆలకించేవారు లేరు నిన్న మొన్న సూళ్లూరుపేటలో పెద్ద వరదలు వచ్చినందువల్ల తెగిపోయిన చెరువులను మరమ్మత్తు చేయిస్తున్నారు. అక్కడ మాత్రం కొంత పలుకుబడిగల యం యల్ ఏ లున్నారు రెండురకముల యం యల్ ఏ లున్నట్లు నా మనస్సుకు తోస్తున్నది పెద్దరకం, చిన్నరకం లేకపోతే సూళ్లూరుపేటకు నలుగురు మంత్రులు పరుగెత్తుకుంటూ పోతారా? మా ఉదయగిరి తాలూకాలో 30 చెరువులు తెగిపోతే వాటిని విచారించడానికి దిక్కు యీనాటికి కూడ లేదు తెగిపోయిన చెరువులను బాగుచేసే దిక్కులేదు ఎన్నిదఫాలు చెప్పుకున్నా చెరువులు అట్లాగే ఉన్నాయి సూళ్లూరుపేట ప్రాంతంలో మాత్రం అప్పుడే 20 చెరువులు రిపేరు చేశారని పత్రికలలో చూస్తున్నాం కాబట్టి వెనుకబడిన ప్రాంతములు ముఖ్యంగా దృష్టిలోపెట్టుకొని ప్రభుత్వం వెంటనే అవి బాగుచేయాలని మనవిచేస్తూ సెలవుతీసుకుంటున్నాను

శ్రీ గోపిడి గంగారెడ్డి (ముధోల్) - అధ్యక్షా, ప్రజలమీద రుద్దబడుతున్న ఈ పన్నుల గురించి రెండుమూడు దినములుగా చర్చలు జరుగుచున్నవి అభివృద్ధి ప్రణాళికలు అమలుజరిపి వృద్ధి పొందించుటకు పైసలు కావలెనని, అందుకు పన్నులు వేస్తున్నామని చెపుతున్నారు కొందరికి ప్రణాళికలుగాను కొందరికి ప్రాణాల పీకుడుగాను ఉన్నవి ఈ అభివృద్ధి ప్రణాళికలు అజాగళ స్తనములతీరుగా ఉన్నవి అనగా మేకకు నాలుగు స్తనములు ఉంటవి దానికి మేతవేస్తే పాలు యిస్తుందని, నలుగురు బిడ్డలుఉంటే యిద్దరిని పోయి పాలుయిచ్చే స్తనములనుండి పాలు పితుకుకొనమని చెప్పి, యిద్దరిని మేక మెడకు ఊగుల్లాడే స్తనములనుంచి పాలుపితుకుకొని త్రాగమని చెప్పినట్లుగా, కష్టపడి పనిచేస్తూ ఆకలితో మలమల మాడే వానికి మేకమెడలో స్తనములు చూపించి పాలుత్రాగమని, డబ్బుగలవారికి పాలుయిచ్చే స్తనములు చూపించి

పాలుత్రాగమని చెప్పేవిధంగా ఈ ప్రణాళికలు తయారుచేస్తున్నారు ఇంతకు ముందుకూడ, లోకల్ ఫండ్ అని గ్రామ ప్రజలనుండి వసూలుచేసేవారు విద్యా సౌకర్యాల కొరకు, రోడ్ల సౌకర్యాలకొరకు, వైద్య సౌకర్యాల కొరకు వసూలు చేసేవారు ఆ డబ్బు, తాత ముత్తాతల కాలంనుంచి వసూలుచేసి తీసుకుపోయి పట్టణాలలో ఖర్చుచేసేవారు

శ్రీ కె సుబ్బారావు - On a Point of Order Sir, ఇప్పుడు గౌ సభ్యులు "అజాగళ స్తనములు" అని చెప్పినది Parliamentary యా ? Unparliamentary యా? లేక (fact) ఫాక్టా? అది సరైనదేనా చెప్పవలసినదని అడుగుతున్నాను

*Mr Chairman* :- It is parliamentary

శ్రీ గోపిడి గంగారెడ్డి - మేము ఉండే నియోజక వర్గములో యింతవరకు ఏమీ సౌకర్యములు లేవు వైద్యము, విద్య, సౌకర్యముల కొరకు ఈ డబ్బు ఎవరినుంచి వసూలు అవుతున్నదో వారికి ఒక "వెంట్రుకమందం" కూడ అటువంటి సౌకర్యములు కలుగుట లేదు

*Mr. Chairman* - Please withdraw it

శ్రీ గోపిడి గంగారెడ్డి - దానిని నేను వాపసు తీసుకొంటున్నాను మా ప్రాంతంలో విద్యా సౌకర్యములు కలుగజేయనందున ఎటువంటి మాటను మాట్లాడవలెనో తెలియకుండా ఉన్నది ప్రభుత్వం వారి తప్పువల్లనే మాకు విద్యాసౌకర్యములు కలుగలేదు అందువల్ల భాష శుద్ధికూడా లేదు. మా ప్రాంతం మరాట్వాడాలో ఉండేది ఇప్పుడు ఆంధ్రలోకి వచ్చి ఒక సంవత్సరం అయినది కాని గ్రామోద్యోగుల రికార్డ్సు మరాటీలో ఉన్నవి అక్కడ యిలా ఉంటే దేశం ఏవిధంగా బాగుపడి ముందుకు వస్తుందో మీరు ఆలోచించాలి ఈ ప్రణాళికలు మృగజలం తీరుగా ఉన్నవి మా నియోజకవర్గానికి నీరు దొరకదు మృగాలు జలముకొరకు ఆశించి ఆశించి, కాళ్లు కొట్టుకుపోయేటట్లు తిరిగినా నీరుదొరకనట్లు, ఎన్ని తిప్పలుపడినా మాకు అక్కడ నీరు దొరకుటలేదు తుంగభద్ర ప్రాజెక్టు, పోచంపాడు ప్రాజెక్టు ఉన్నవి. కట్టించండి. కాని మావద్దనుంచి డబ్బుపోతున్నది. అణా మందము కూడ మాకు లాభము కలుగుతున్నదా అంటే లేదు ఏ సౌకర్యములు లేవు. పూర్వము నుంచి మా నియోజకవర్గములో సౌకర్యములు లేవు. కాంగ్రెసు ప్రభుత్వం

వచ్చిన తరువాతకూడ నీటి సౌకర్యము, విద్యాసౌకర్యము, వైద్య సౌకర్యము కలుగలేదు అటువంటప్పుడు మాడబ్బు తీసుకుపోయి యింకెవరికో పెట్టితే మాకడుపు నిండుతుందా? నిండదు ఎక్కడనో ప్రాజెక్టు కట్టుతూ మాకు ఏమీ లేకుండా చేస్తున్నారు ఈ పద్ధతివల్ల దరిద్రుని పైకి తీసుకువచ్చి ధనవంతునితో సమానంగా చేసేటట్లులేదు. ఇప్పుడు ప్రభుత్వం అవలంబించే విధానంవల్ల దరిద్రుడు యింకా దరిద్రుడు కావలెనని, శ్రీమంతుడు యింకా ముందుకు పోవలెనని యీవిధానంలో కనపడుతున్నది అంతకంటే ఏమీ కనపడుటలేదు మాకు కూడ వలుకుబడి ఉన్నది మేముకూడ ఎన్నికయి వచ్చినాము ఒక విషయం అడుగుతున్నాను కాంగ్రెసుకు ఎన్నివోట్లు దొరికినవో, కాంగ్రెసుకు వ్యతిరేకంగా నిలబడి ఎన్నికైన వారికి ఎన్ని దొరికినవో లెక్కపెట్టి చూస్తే మమ్ములను ఎందరు ఒప్పుకున్నారనేది తెలుస్తుంది భస్మాసురుని విధంగా తపస్సుచేసి వరం గైకొని భస్మాసురుని మీద హస్తం మోపటం తప్ప యింకొకటి కనబడుటలేదు మేము కూడ ఎన్నికలో గెలిచి వచ్చినాము ఈ బిల్లును ప్రజాభిప్రాయమునకు పంపితే తెలుస్తుంది కాని ప్రభుత్వమునకు తెలుసు—అది విష్ణావతారమని

*Mr Chairman* - Will the hon. Member confine himself to the subject matter of the debate?

శ్రీ గోపిడి గంగారెడ్డి —మీరు మాట్లాడేది ఏమిటో మాకు తెలియుటలేదు

*Mr. Chairman* - There is no relevancy to bring in Bhasmasura in the debate

శ్రీ గోపిడి గంగారెడ్డి:— మీరు చెప్పేది మాకు తెలియ్యడమే లేదు మరొకసారి చెప్పండి.

శ్రీ కె వెంకటరావు:—"భస్మాసురుడు" అనే పదప్రయోగం యిక్కడ జరిగేటటువంటి చర్చకు సంబంధంలేదని వారు చెపుతున్నారు

శ్రీ గోపిడి గంగారెడ్డి:—ఎన్నికలలో మేము గెలుపొందినాము. ప్రజలు మమ్ములను ఎన్నుకొన్నారు కాబట్టి యిది వర్తిస్తుందని చెపుతున్నాను. ఈ సర్‌చార్జి రు 10/- లకు పైన రు. 10-1-0, రు. 10-2-0 లు ఉన్నా, 18 నయాపైసలు ఉన్నది. పదిరూపాయలపైన ఉన్న వ్యక్తికి, 20, 40, 50, 100 రూపాయల

వరకు ఉన్న వ్యక్తికి- వీరికందరికీ ఒకేవిధంగా తిండి, చదువు సౌకర్యాలు లభిస్తాయా ? ఆ విషయం దాని లోపల లేదు ఈ సర్‌చార్జి డబ్బువల్ల ప్రతి గ్రామానికీ లాభం వస్తుందా ? పెద్దపెద్ద ప్రాజెక్టులు కట్టుటకు 20,25, సంవత్సరాలు కావాలి ఆ భూమి అంతా ఆయకట్టు కావటానికి యింకొక అయిదేండ్లు, అనగా మొత్తం 30 సంవత్సరములు కావాలి "ఇప్పుడు చచ్చి పోతున్నాను, తిండి కావాలి" అంటే బాబా మరెంగేతో బక్రీ కాటేంగే" "ఆగవయ్యా, నా తండ్రి శ్రార్ధంనాడు మంచిగా భిక్ష్యాలు పెడతాను" అన్నట్లు ఉన్నది చెరువులు తెగిపోయినవి, మరమ్మతులు చేయాలంటే ఎంత కంట్రిబ్యూషన్ యిస్తారని అడుగుతున్నారు రోడ్డు కావాలంటే ఎంత కంట్రిబ్యూషన్ యిస్తారని అడుగుతున్నారు పాఠశాల కావాలంటే కంట్రిబ్యూషన్ కావాలంటారు కంట్రిబ్యూషన్, కంట్రిబ్యూషన్ అని అడుగుతూ ఉంటే మాకు ఎప్పటికి సౌకర్యాలు కలుగుతాయి ? పన్నులవల్ల వస్తున్న కోట్ల రూపాయలు ఒక్కొక్క గ్రామమునకు ఎన్నివేలరూపాయలు వస్తాయో లెక్కపెట్టి, ఆ లెక్కప్రకారం తిరిగియిచ్చి, అక్కడి చెరువులు బాగుచేసి నీటి సౌకర్యం కలుగజేస్తే ఇప్పుడు పండే పంటకన్న రెండింతలు పండుతుంది

ఇందులో అగ్రికల్చరల్ ఇన్‌కమ్‌టాక్సు తీసేస్తున్నారు మేము చిన్నప్పుడు ఒక ఆట ఆడేవాళ్ళము ఆ ఆటలో తనకు యిష్టము ఉండే పిల్లవాడయితే, అతనికి దెబ్బతగలకుండా ఉండాలంటే వీపుమీద చెయ్యిపెట్టి,గుద్దుతాడు దూరంగా ఉండి చూచేవానికి బాగా కొట్టుచున్నట్లు ధ్వనికూడ వినిపించేది బాగా దెబ్బతగలాలన్న వానికి చెయ్యి అడ్డంలేకుండా గుద్దుతారు అలాగే ఈనాడు శ్రీమంతులనేవారిని వీపుమీద చేయిపెట్టి గుద్దుతున్నారు ఇది అంతా కళాగారికి బాగానే తెలుసు. భీష్మాచార్యులవారికి కౌరవుల సంగతి తెలుసు కాని పాండవులకు అన్యాయం, అత్యాచారం జరుగుతున్నదని తెలిసినా, అవసరం వచ్చినప్పుడు పాండవులమీదనే బాణం వదులుతాడు. అదేవిధంగా కళాగారికి ఈ పన్నులన్నీ బీదలమీద పడుతున్నాయనితెలుసు. ఈ చట్టాన్ని బీదలమీద రుద్దుతున్నామని తెలుసు గిర్దావర్ సర్కిల్‌లో ఉన్న భూమిమీద కడుతున్న పన్నుమీద సర్చార్జి విధించబడుతుందని అన్నారు, అది సరైనది కాదు నాకు మూడు అల్కాలలో వ్యవసాయము చేసేభూమి ఉన్నదనుకోండి ఒక అల్కాలో 40 రు. లు, రెండవ అల్కాలో 120 రు మూడవ అల్కాలో 100 రు యీ విధంగా మొత్తం 500 రు. పన్ను కడతాను అనుకోండి. ఈ 500 రు. పైన 50 నయాపైసలు

వొప్పన పన్ను పడదు ప్రతి అల్కాకు ప్రత్యేకంగా, విడిగా లెక్కచూసి సర్చార్జి వేస్తారు అంటే ఒక మంత్రంవేస్తే, లోపల ఒక వేషం బయట ఒక వేషం ఉంచుంచన్నమాట అంటే ఒక చేతితో ఇచ్చి ఇంకొక చేతితో లాక్కోవటం జరుగుతుంది అన్నమాట

ఇప్పుడు ప్రభుత్వం తెచ్చిన బిల్లును పరిశీలిస్తే ఒక సంగతి తెలుస్తుంది పేదవాళ్లు ఇంకా పేదవాళ్లు, శ్రీమంతులు ఇంకా శ్రీమంతులు కావాలని యీ బిల్లుయొక్క ఉద్దేశము తరువాత కమర్షియల్ క్రాప్స్‌మీదవాడ పన్ను వేయబోతున్నారు పంటలు పండకపోయినా, కమర్షియల్ క్రాప్స్‌మీద పన్ను వేస్తున్నారు రేపు వేరుసెనగ పంటమీద పన్నువేస్తారు పంట పండకపోయినా పన్నువేస్తారు పంటలు పండకపోయినా, పండినవని కాగితాలమీద వ్రాసుకొని పన్నులువేస్తారు ఈ సంవత్సరం వేరుసెనగ పంట పండటం అయిపోయింది పంటలు పండకపోయినా, పండినట్లు పటేల్‌పట్వారీలు వ్రాస్తారు. ఈ బిల్లు పటేల్‌పట్వారీలకు భోజనం పెట్టినట్లు అవుతుంది ఆ బిల్లులో నీతి కనుపించదు వేరుసెనగమీద యీ సంవత్సరం పన్నువేయకుండా, వచ్చే సంవత్సరం వేయాలని చెబుతున్నాను మేము చెప్పటం జరుగుతోంది తప్ప పని ఏమీ జరగటంలేదు ఇది ప్రజాప్రభుత్వము మనం ప్రజలచేత ఎన్నుకోబడి వచ్చాము అందుచేత యీ బిల్లును ప్రజాభిప్రాయానికి పంపించాలని కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను

[Mr Speaker in the Chair]

శ్రీ యస్ కాశిరెడ్డి (పొదిలి) - అధ్యక్షా, రైతులమీద పన్ను వేసేటటువంటి బిల్లులు వరుసగా అసెంబ్లీలో తీసుకువస్తున్నారు. నిన్ననే వెట్ అసెస్‌మెంట్ బిల్లు పాస్ అయినది ఈ రోజున సర్చార్జిబిల్లు చర్చిస్తున్నాము. రేపు కమర్షియల్ క్రాప్స్‌మీద పన్నువేసే బిల్లు రానున్నది ఈ సందర్భంలో ప్రతిపక్షంనుండి, ప్రభుత్వ పక్షంనుండికూడ అనేకమంది గౌరవనీయులగు సభ్యులు చాలా విషయాలు ప్రభుత్వదృష్టికి తీసుకువచ్చారు "రైతులు చాలా ఇబ్బందులపాలు అవుతున్నారు, రైతులకు వ్యాపారపంటలమీద సరిగా ధరలు రావటంలేదు. అనేక కారణాలవల్ల పైరులు దెబ్బతింటున్నాయి. ప్రభుత్వం చాలా ప్రాంతాల్లో రైతులకు సౌకర్యాలు కలుగజేయటంలేదు, వెనుకబడిన ప్రాంతాల్లో ప్రణాళికలు అమలువ్వటంలేదు", అని ప్రభుత్వదృష్టికి తీసుకురావటం జరిగింది. "పన్నులు వేయటంవల్ల రైతులు కష్టపడుతారు, అయినప్పటికి పన్నులు

వెయాలి అని కొందరు ప్రభుత్వపక్షసభ్యులు చెప్పారు "రైతులు చాలా ఇబ్బందిలో ఉన్నారు, ప్రకాశికవరితాలు వారికి అందటంలేదు, వ్యాపార పంటలకు సరైన ధరలు రావటంలేదు, రైతాంగం పరిస్థితులు బాగుపడెంతవరకు వారిమీద ఎటువంటి పన్నులు విధించకూడదు, భూస్వాములమీదనే ఎక్కువ పన్నులు వేయండి" అని చెప్పటం జరిగింది ప్రభుత్వపక్షంవారు, ప్రతి పక్షంవారు, చెప్పినవి ప్రభుత్వం వినకుండా, మొండిపట్టుదలతో, తనకు ఉన్న బలం ఉపయోగించి రైతులమీద పన్నులభారం వెయటానికి తయారవు తున్నది బరువు మోయగలిగిన వారిపైన వేయకుండా, సన్నకారు రైతుల పైన పన్నులు వెస్తున్నారు మోయలేని రైతాంగంమీద పన్నులు వేస్తున్నారు నెలకు వంద రూపాయలు ఆదాయం వచ్చే రైతులను మినహాయించి, అంతకు ఎక్కువ ఆదాయం వచ్చేవారిపైన గ్రేడేషనల్‌గా పన్ను వేయండి కాని, ఇప్పుడు ప్రభుత్వం చూపుతున్న గ్రేదేషన్‌నుబట్టి, వీలున్నంతవరకు భూస్వాములమీద తక్కువపన్ను వేయడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది చిన్నరైతులమీద చాలా తక్కువ పన్ను వేయాలనే విధానాన్ని ప్రభుత్వం అనుసరించటంలేదు చిన్నరైతులమీదనే ఎక్కువ బరువు వేయటం జరుగు తున్నది ఇది ప్రోగ్రసివ్ మెజర్ కాదు సర్చార్జి వేసే విషయంలో రెవిన్యూ ఫిర్కాను ఒక యూనిట్‌గా తీసుకొన్నారు "భూస్వాములకు వేల ఎకరాలు ఉంటాయని, అవి అనేక ఫిర్కాలలో ఉంటాయని" మనకు తెలుసు ప్రభుత్వం యీమధ్య లాండ్‌హోల్డింగ్స్‌కు సంబంధించిన బిల్లు తేవటంవల్ల భూస్వాములు తమ భూమిని విభజించుకోవటం, అమ్ముకోవటం, బినామి పట్టాలు సృష్టించుకోవటం చేస్తున్నారు, ఏ కొద్దిమందో తప్ప, 20 ఎకరాలు పైన ఎవరూ భూమి తమస్వేర ఉంచుకోవటంలేదు ఈ పన్నులభారం వాళ్ళమీద పడకుండా ఉండే పద్ధతిలో యీ బిల్లు తీసుకువస్తున్నారు ఈ రోజున భూస్వాముల మీద పడుతున్నటువంటి ఎగ్రికల్చరల్ ఇన్‌కం టాక్సును రిపీల్ చేస్తున్నామంటున్నారు. అసలు యీ ఎగ్రికల్చరల్ ఇన్‌కం టాక్స్ భూస్వాములమీద వాగాపడే అవకాశం లేదు. దానివల్ల ఏదో 2, 3 లక్షలు వస్తుందంటే, ఆ కాస్త బరువుకూడ భూస్వాములమీద వేయకుండా ఎగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సును రిపీల్ చేస్తున్నారు అందుచేత ఇవాళ అసెంబ్లీలో పెడుతున్న బిల్లు భూస్వాములకు ఉపయోగపడేదిగా ఉన్నది భూస్వాములకు ఎంత భూమిఉన్నా, చాలా తక్కువ భూమిలో మాత్రమే పన్ను పడేందుకు వీలుంది కుటుంబంలో ఉండేటటువంటి భార్య, భర్త, పిల్లలు, (వారు మైనర్ అయినా, మేజర్ అయినా) తమకు ఉన్నటువంటి

భూమిని విభజించుకోకుండా ఉంటే, ఆ భూమినంతా లెక్కకట్టి, మొత్తం మీద సర్చార్జి పన్నువేయుమని అంటే ప్రభుత్వం అంగీకరించటంలేదు "అవిభక్తంగా కాక, విడివిడిగా భూమిమీద పన్ను వేస్తాము" అంటే, వేల ఎకరాలు ఉంటె భూస్వామిమీద చాలా తక్కువ పన్ను పడుతుంది సెన్సెస్ ఆఫ్ లాండ్ హోల్డింగ్స్ ప్రకారం చాలా తక్కువ సర్చార్జి భూస్వాములమీద పడటానికి వీలుంది ఎక్కువ సర్చార్జి పేద రైతాంగంమీద పడుతుంది

మంత్రిగారు యీ బిల్లును ప్రవేశపెట్టేటప్పుడు పది రూపాయలలోపల శిస్తు కట్టేవారు ఎంతమంది, పదిరూపాయలకు పైన నూరు రూపాయలవరకు కట్టెవారు ఎంతమంది, నూరు రూపాయలనుంచిఆ పైన 500రు ల వరకు ఎంత మంది, అని యీవిధముగా లెక్కలు సేకరించినట్లైతే, అందులో పేదరైతులు ఎంతమంది ఉన్నారో తెలుస్తుంది ఈ పన్ను ఎక్కువగ ఎంతమందిమీద పడుతుందోగూడ ఆ లెక్కలవల్ల తెలియగలదు ప్రభుత్వముతెచ్చిన ప్రస్తుతపు పన్ను బిల్లుద్వారా అనుసరించిన పన్నుల విధానము చూస్తే, ఎక్కువ మంది పేదరైతులమీద ఎక్కువగ పడేటట్లుగాను, తక్కువమంది పెద్ద పెద్ద భూస్వాములమీద తక్కువగ పడేటట్లుగాను కన్పిస్తున్నది. ఈ బిల్లును ఫిర్కాకు పరిమితము చేయడమువల్ల ప్రయోజనము ఎక్కువగ కన్పించదు పోనీ ఇతర రాష్ట్రాలలో ఉన్న భూములమీద కూడ పన్ను వేయకపోయినప్పటికినీ కనీసము జిల్లాకుగాని, తాలూకాకుగాని పరిమితము చేస్తే బాగావుంటుంది నేను కోరేది ఏమిటంటే, ఒక్కొక్క కుటుంబ మునకు ఉన్నటువంటి భూమి, అంటే తండ్రి, తల్లి, పిల్లలు, వీరి అందరి పేరట విడివిడిగా ఉన్నను, ఆ మొత్తము భూమినంతను లెక్కకట్టి పన్ను విధించాలి. అలా కాకపోయినా ఒక వ్యక్తి పేర భూమి ఎక్కడ ఉన్నాసరే, అది అంతా మొత్తముగ లెక్కకట్టి వేయమంటే, అదికూడ వీలులేదని మంత్రిగారు చెబుతున్నారు. ప్రభుత్వము తెచ్చిన బిల్లును చూస్తే, అది ఒక ఫిర్కాకే పరిమితము చేయడమువల్ల వీలుఅయినంత తక్కువమంది పెద్ద పెద్ద భూస్వాములమీదపన్ను వేయటానికి అవకాశము కన్పిస్తున్నది. కాని, ప్రతిపక్షము వారమైన మేము చేసే సూచనలు అంగీకరిస్తే ప్రభుత్వానికి ఎక్కువగ ఆదాయము వస్తుందని చెప్పినను మంత్రిగారు పాటించక, పెద్ద పెద్ద భూస్వాముల కనుగుణ్యంగానే పన్ను విధించే విధానమునవలం బించటము శోచనీయము

మాగాణీ ప్రాంతాలలో ఉన్నటువంటి భూమి శిస్తుమీద నాల్గవ వంతు సర్చార్జీ పన్ను విధించాలనుకున్నప్పుడు, పేదరైతులకు యీసర్చార్జీ తగ్గేటట్లుగా నైనా ఆలోచించారా అంటే, అదేమి కనబడదు ఆ విధముగ చెస్తె పేద రైతులకు ఒక విధముగా సహాయము చేసినట్లయ్యేది ఫిర్కా అని చెప్పడము వల్ల పెద్ద పెద్ద భూస్వాములు, బాగా డబ్బుగలవారికి ఫిర్కాలో ఉన్న భూమి అంతయు లెక్క కట్టి వేస్తామని అంటే, మెట్ట ప్రాంతాలలో ఉండే ప్రజలపై ఎక్కువ పన్ను పడుతున్నది ఈ విధానము సరిఅయినది కాదు పూర్వము జమీందార్ల హయాములో మా ప్రాంతాలలొ, (అంటె మెట్ట తాలూకాలలొ) ఒక్కొక్క ఎకరానికి ఆరు అణాలు, పది అణాలు ఉండేది అలాంటిది యీనాడు సర్వె సెటిల్‌మెంటు జరిగినందువల్ల ఆరు అణాలు ఉన్నదానికి ఒక రూపాయి, రూపాయిపావలా అని యీ విధముగ ఎక్కువ వేయబడుతున్నది ఇదివరకు ఎకరము ఒకటింటికి అన్ని సెస్సులు కలుపుకుని రు 1-2-0 లు, 1-4-0 లు, పన్ను ఉండేది అలాంటిది ఇప్పుడు చూస్తె ఆ ఎకరముమీదనే సెస్సులు, వాణిజ్య పన్నులు వగైరాలు అన్నీ చేరి రు 7-6-0 లు, లేకపోతే రు 8-6-6 లు దాకా పడుతున్నది, దీనిని బట్టి ఒక్కొక్క రూపాయికి రు 1-4-0 వంతున హెచ్చు పన్ను తగులుతున్నది. వెనుకబడిన ప్రాంతాలలో ఎకరము ఒకటికి రు 1-4-0 లు ఉన్నదల్లా యిప్పుడు రు 8-6-6 ల దాకా పడుతున్నదంటే యీ పన్ను దాదాపు ఆరు రెట్లు దాకా ఎక్కువ అయిందన్న మాట పంచవర్ష ప్రణాళిక యొక్క ఖర్చుకొరకు ప్రభుత్వానికి డబ్బుకావాలంటే, దానిని పేదవాళ్ళమీద వేసేబదులు డబ్బుకలవారి మీదనే వెయమని మాఅభ్యర్థన వెనుకబడిన ప్రాంతపు రైతులలో బొత్తుగా బీద రైతులున్నారని యిక్కడ సభలోని అనేకమంది మిత్రులుకూడ ప్రభుత్వదృష్టికి తేవడమైంది మిత్రుడు గోపిడి గంగారెడ్డిగారు చెప్పినట్లు చెప్పాలంటే, మా ప్రాంతములో ప్రభుత్వము ఒక దమ్మిడీ విలువగల పని అయినా చేయలేదు. పనులు చేయించకపోగా, పన్నులు వేయడము మాత్రము కనబడుతున్నది. ఈ విషయమును గురించి ప్రభుత్వాన్ని అడిగితే, "మీ నెల్లూరుజిల్లాలోని మెట్ట తాలూకాలకు నందికొండ ప్రాజెక్టు వస్తే, అన్ని పనులు సాగుతవి" అని అన్నారు అయితే నందికొండ ప్రాజెక్టు వస్తుంది, వస్తుందని సంతోషపడుతూ నోరు తెరచుకుని కూర్చుండమంటున్నారు అది ఎప్పుడో ఏ పది, పదిహేను సంవత్సరాలకో వస్తే, అందాక నోరు తెరుచుకుని కూర్చోండి అని ప్రభుత్వము చెబుతున్నారన్నమాట అలాగైతే "యీ పన్నులు అంతవరదాకా ఆపండి"

అని ప్రభుత్వాన్ని కోరుతున్నాను ఏ ప్రయోజనమూ లేకుండా, పేద రైతులను పన్నులు కట్టమంటే, అది న్యాయము కాదు ఈ పన్ను విషయములో - ఏ తాలూకాకు ఆ తాలూకా తీసుకుని లెక్క కట్టమని మంత్రిగారిని అడిగితే, " అది ఎట్లా వీలు అవుతుంది, ప్రతి తాలూకాను గూడ ఒక్కొక్క యూనిట్‌గా తీసుకోటానికి సాధ్యముకాని పని " అంటున్నారు పోనీ రాష్ట్రి మొత్తము మీద లెక్క కట్టమంటే, 'దానికి Funds లేవు' అని అంటున్నారు అలాంటి పద్ధతిలో కాకుండా, యీ పన్నును ప్రభుత్వము వేయదలచుకున్నప్పుడు రైతులు అనే వారిని కొన్ని categories క్రింద విభజించి, అందులో నిజంగా పేద రైతుల category ని దృష్టిలోనికి తీసుకుని, వారు యీ పన్నులు భరించగలరా, అనేది ఆలోచించి కనీసము అలాంటి వారి విషయములోనైనా ప్రభుత్వము కొంత సానుభూతి చూపించి, అట్టివారి మీదనైనా యీ పన్నులు వేయకుండా ఆపమని కోరుతున్నాను. వారి ఆర్థిక స్థితి చక్కబడిన తరువాత, వారు యీ పన్నులు భరించగల స్థోమతు చిక్కినప్పుడు, యీ పన్నులు వేస్తే, రైతులు సంతోషిస్తారు మంత్రిగారు యీ విషయము కొంతవరకు సానుభూతితో పరిశీలించమని నా అభ్యర్థన మా యొక్క సూచనలు - అంగీకరించకపోతే, యిక యీ బిల్లు శాసనము అయితే, ప్రభుత్వోద్యోగస్థులు పేద రైతులకు, ఉన్నవి, లేనివి చేర్చి బినామీ నోటీసులు యిచ్చి బలవంతముగ డబ్బు వసూలు చేయటానికి ప్రారంభిస్తారు ప్రభుత్వోద్యోగస్థులలో " మాకు అథారిటీ ఉన్నది గదా, మేము జప్తులు చేసి అయినా వసూలు చేయగలము, యీ రైతులు అమాయకులు, తెలివిలేనివారు" అని శిస్తులు బలవంతముగ, అన్యాయముగ వసూలు చేస్తారు ఇక పేద రైతులు ఏ అప్పో, సప్పో చేసి, నోరు మూసుకుని పన్నులు కట్టుకుంటారు అంతకంటే చేసేది ఏమీ ఉండదు ప్రభుత్వమైనా పేద రైతుల యొక్క బాధలు గుర్తించకుండా నిర్బంధముగ అక్రమముగ పన్నులు యిష్టము వచ్చినట్లుగా వేసి వసూలు చేయడము న్యాయమా ? అని మంత్రిగారిని అడుగుతున్నాను. ముఖ్యంగా రాయలసీమ, దానిని ఆనుకుని ఉన్న యితర జిల్లాలలోని మెట్ట తాలూకాలలో ఎక్కువగ వేరుశనగ పంట వేస్తున్నారు కాని యీ పంట ముఖ్యముగా నెల్లూరు జిల్లాలో యీ సంవత్సరము దెబ్బ తిన్నది. ఇతర పంటలు కూడ వర్షాలు లేక కొంత, మిడతలదండు వల్ల కొంత, పశువులకు జబ్బులు తగలడమువల్ల పైర్లు వేయక కొంత, యీ విధముగా రైతులు నష్టపడి ఉన్నారు అక్కడ ప్రజల యొక్క కష్టములు మంత్రిగారి దృష్టికి

ఎచ్చియుంటదని నా అభిప్రాయము ఇలాంటి పరిస్థితులలో యీ మాదిరిగా హెచ్చు పన్నులు వేయదలచినప్పుడు, రైతులకు సరియైన వసతులు ఏర్పాటు చేయకుండా అక్రమపు పన్నులు వేయడము ఎల్ల రైతులు ఎంత బాధపడు తారో మంత్రిగారు గుర్తించవలసి ఉంటుంది ఇలాంటి యిబ్బందులు పరిష్కృత్వము విచారించే దానికి బదులు, Agriculture Loans, అసలు రెవిన్యూ పన్నులు, తక్కావి అప్పులు, వగైరాలు అన్ని ఒక ప్రక్కన తలమీద పడి ఉంటున్న సమయములో, యీ సర్చార్జీ పన్ను ఒకేసారిగా వాళ్ళ పైన వేసి రుద్దడమంటే న్యాయము కాదు ఇప్పుడు యీపన్నులన్నీ పడబోతున్నవి వాళ్ళు కట్టలేము అనిమొత్తుకుంటూ ఉంటూంటేగూడ ఉద్యోగస్థులు పోయి ప్రభుత్వానికి కట్టవలసిన సొమ్ము కట్టకపోతే, వాళ్ళకు ఉన్న చెంబు, తప్పేల, సామాగ్రి బైటవేస్తాము ఎద్దులు, పశువులు వగైరాలు అన్నీ కూడ జప్తు చేస్తాము, అని బెదిరించి గాని, జప్తు చేయడము గాని ఇంతవరకు జరుగుతున్నది అదె విధానము యీ పన్ను వసూలుకు కూడ అవలంబిస్తారు, ఇది తప్పదు. మంత్రిగారు యీ విషయములో ముఖ్యంగా పేద రైతుల విషయములో ఈ బిల్లులో కొంతవరకు మార్పులు చేసి, పెద్దవాళ్ళ మీదనే హెచ్చుపన్ను పడేటట్లుగా మార్పులుచేయాలని కోరుతున్నాను - శెలవు

श्री बस्वा मन्नय्या (अधोल) *Sri Basava Manniah (Andole)* — माननीय अध्यक्षजी। यह सरचार्ज के सबध मे जो टेक्स बढानेके विशय मे चर्चा हो रही है उसमे दो पक्षोकी ओर से समाचार विशय रखा जारहा है। उसमे मतभेद केवल इस सबध मे है कि टेक्स किन पर डाला जाये। प्रतिपक्ष को भी इस से विरोध नही है कि यह टेक्स न डाला जाये। डालने के सबध में अपने विचार मे भेद है। हुकूमत ने १० रूपये से १०० रूपये तक १३ नये पैसे के हिसाब से टेक्स डालने का सुझाव रखा है उसपर अपोजीशन प्रतिपक्ष को मतभेद है क्योकि इससे जो छोटे छोटे शेतकार होते हैं उनको तकलीफ होती है इसलिये यह बार उनपर न डाला जाये। बल्कि जो १०० रूपये से ५०० रूपये तक मालगुजारी देते हैं उनपर २५ नये पैसे की बजाये ५० नये पैसे डाला जाये। इसपर जरा विचार करने की बात है। २५ की जगह ५० नये पैसे डाले जायें तो इस से आमदनी मे भी दुगना इजाफा होगा। हुकूमत और उसके जिम्मेदार व्यक्त प्रतिनिधि राज्य व्यवस्था और केद्र प्रभुत्व के बडे बडे लोग कलटिवेटर्स और जनता की अच्छाईके बारे मे विचार करते हैं और देश को सोशलिस्टिक पेटर्न पर लेजानेकी चेष्ठा जब करते है तो यहा १०० रूपयेसे कम मालगुजारी देनेवाले काश्तकारोपर यह सरचार्ज डालना समाज को आगे लेजाने के मगायर है यह अप्रगतिशील है। और प्रगतिशील दृष्टि से देखा जाये तो १०० रूपये से ५००

रूपये तक जो २५ नये पैसे सरचार्ज डाला जारहा है वह कम है। छोटे काश्तकारो को छोडकर बडे काश्तकारो पर यह बार डालने के लिये प्रतिपक्ष की ओर से जो सवरण रखा गया है उसमे महत्वपूर्ण भाव है। इस मे देश को प्रगति पर लेजाने की भावना है। इसपर विचार करने की अत्यन आवश्यकता है। हरिजनो की काश्त पर भी यह बार न डालने के सबध मे प्रतिपक्ष की ओर से विचार दिया गया है। कोआपरेटिव विधान से साहूकार पद्धति से जो काश्त की जाती है उसको भी अलग रखने की चेष्ठा की गयी है। मगर हुकूमत ने इसको नजरअदाज किया और वह इसपर सोचने के लिये भी तैयार नही है। सोशलिस्ट पार्टी की ओर से इस विशय को जनता के विचार विनमय के लिये भेजने के लिये एक प्रतिपादन रखा गया था। वह बहुत ही सामजस्य है। जब जनता से कोई टॅक्स लेना है तो उनका अभिप्राय भी लेना अत्यत आवश्यक है। तेलगाणा मे खुशकी जमीनो पर यह सरचार्ज डाला जारहा है। परोक्ष दृष्टि से जब सोचते है तो तेलगाना में ड्राइ लेंड्स पर लेन्ड रेवेनिव कम हे और आध्र मे तरी जमीनात पर कम है। इस तरह यहा खुशकी जमीनात पर बोझ बढाया जारहा है। इसको सारे प्रदेश मे अनुरक्त करने के लिये प्रतिपक्ष की ओर से सजेशन दिया गया है। केवल एक रेवेनिव सर्कल रखने से किसी व्यक्ति की जमीन न होने की वजह से उसका एकाउन्ट बराबर न रहने की वजह से वह बच सकता है। इसमें बडे लोगो को बचाने का क्लाज है। श्री प्रगड कोटैया जी ने अपने भाषण मे बताया कि टाटा जैसे बडे बडे सर्मायादारों की मिलो को मट्रल गवर्नमेंट रक्षित रखने के लिये ग्राउडनट अतर राष्ट्रीय विदेशो मे भेजने से रोक रही है यह साफ् प्रगट होरहा है हि हुकूमत सर्मायादारो के पीछे किस कुव्वत मे साथ है। श्री पूज्य तिम्मा रेड्डी ने आध्र प्रदेश की खाद्य समस्या पर भाषण देते हुअे असबली में बतलाया कि कल्टीवेटर को जयादा पैसे आने के लिये हम इस वक्त कट्रोल करना नही चाहते। और हमारे पास खाद्यबहुत है। खाने की चीजे काफी है। यहा से ग्राउड नट बाहर जाने मे कल्टीवेटर्स को ज्यादा कीमत आती है तो उसको रोक कर टाटा की मिलो की जो हिफाजत की जारही है इसपर क्यो ध्यान नही दिया जाता। दूसरे उद्धारण मे मिर्च के सबध मे उन्हो ने बतलाया कि अधिक से अधिक मिर्च आध्र में उतपत्ति होकर मदरास नाडा आदि आदि स्थानो पर भेजी जाती है। किंतु आध्र प्रदेश मे उसका परमिट नही मिलता। इसके संबध मे हुकूमत क्यो विचार नही देती।

एक और विशय पर ज्यादा सदस्यो ने जोर दिया कि यह तमाम टेक्सेस गरीब देहातो मे बसने वाले अव्वाम पर दिन प्रति दिन लागू होरहे है। इन टेक्सेस के घन को राज्य व्यवस्था शहरो में रोड एलेक्ट्रीसिटी पखो मकानात और दूसरी चीजें बनाने मे और बडे बडे लोगो ही के आराम व आसाइश के इन्तेजामात पर खर्च करती है जितने भी बडे बडे प्लान्स है वह सब बडे बडे शहरो के लिये है।

हुकुमत की सारी तवानाअी शहरो ही पर खर्च हो रही है। देहात और ग्राम विद्या की दृष्टि से लाइट की दृष्टि से सडको की दृष्टि से हर दृष्टि से पीछे पडे हुअे हैं। हमको देहातो मे प्रगतिशील दृष्टि से काम करना है। इस ओर सब ही लोगोने ध्यान दिलाया है। हुकूमत को भी इस ओर ध्यान देकर विलेजेस को आगे बढाने की अत्यत आवश्यकता है। इस आवश्यकता को प्रतिपक्ष की ओरसे सवरणो आदि आदि मार्गो से प्रभुत्व के सामने लायागया किंतु हुकूमत ने इसपर ध्यान देने का प्रयत्न नही किया। इसी कारण प्रतिपक्ष की ओर से जितने भी सवरण आये है उनका मै हार्दिक अनुमोदन करते हुऐ हूकमत की ओर से सरचाज का जो बिल रखा गया है उसका विरोध कर रहा हू।

శ్రీ బి శంకరయ్య (బుచ్చిరెడ్డిపాలెం-జనరల్) —అధ్యక్షా, ఈ బిల్లు పన్నులు హెచ్చుచేయడానికి కాదు, క్రొత్తపన్నులు వేయడానికి కాదు, ఇంకా ఇంకా అదనపు పన్నులువేసేబిల్లు ఉన్న పన్నులమీద అదనంగాsurcharge విధించే బిల్లు పన్నులువెసే విషయంలో గాని పన్నులను హెచ్చుచేసే విషయంలోగాని ఎక్కడ graded పద్ధతి అనేదానిని ప్రభుత్వం అంగీకరించలెదు ఉన్న దానిమీద హెచ్చువెసే యీ surcharge విషయంలోనైనా యీ Graded Tax ను అంగీకరించింది ఇది మనకేమీ క్రొత్తవిషయం కాదు Graded Tax న్యాయమైనదనీ, దానిని అమలు జరుపాలని దేశంలో అన్ని పక్షాలవారు అందరూ కోరె విషయం అయితే, "Graded Tax అంగీకరిస్తాం" అని ఒకవైపు చెబుతూ కూడా యీ బిల్లును మరొక విధంగా తయారుచేశారని దానిని చదివాక తెలిసింది ఎవరిమీద పన్నులు పడతాయని చూస్తె, ఎవరిమీద పన్నులు పడాలో వారిమీద పడకుండా - చిన్నరైతులమీద, మధ్య తరగతి రైతులమీద మాత్రమే అధికంగా పన్నులు పడే విధంగా యీ బిల్లును తయారుచేశారు ఇది "ఏడ్డించేవాళ్ళు మనవాళ్ళయితే కడపం క్తిని వున్నా ఒకటే"ననే తెలుగు సామెతవలె వుంది ఆ విధంగా graded taxation సిద్ధాంతం అంగీకరిస్తాం అని ఆ progressive సిద్ధాంతం అంగీకరించిన తరువాత అందులో పన్నులు పడేది వచ్చినప్పుడు మాత్రం ఆ సిద్ధాంతంలో వున్న "ఆదాయము హెచ్చు అయ్యేవాళ్ళమీద పన్ను హెచ్చుగా పడాలి, వాళ్ళ కుటుంబానికి సరిపోయే లోపల వచ్చేవాళ్ళకు మినహాయించాలి" ఆ నేటటు వంటిది తోసేసి మామూలుగా మెట్టపొలాలకన్నిటికీ కూడా పన్నువేయాలి అన్నారు అందులో 10 రూపాయలు పైన వచ్చేటటువంటి వాళ్ళమీద వేయాలన్నారు. అంతమాత్రమేకాదు అంతమాత్రం చెప్పినా ఏదో ఒక విధముగా ప్రభుత్వం పేదవాళ్ళమీద ఎక్కువపడడానికి చూడకుండావుందనుకో

పెచ్చు కాని వున్నటువంటి వ్యవసాయ ఆదాయము మీద పన్నులువేసే Act ను తీసివేయడం కూడా దీంట్లోనే చేర్చారు ఇది graded tax అని చెప్పి యిందులో వ్యవసాయ ఆదాయములమీద పన్నువేసే Act ను ఒక Section తో ఎగురగొట్టి పారేశారు ఎందువల్ల ఆవిధంగా ఎగురగొట్టవలసి వచ్చింది ? ఇప్పుడు దేశంఅంతా యీ విధముగా వ్యవసాయ ఆదాయముమీద పన్నువెయాలని అందరూ అంగీకరిస్తున్నారు అక్కడ కేరళలో ఎకరానికి 2 రూపాయలు మాత్రమే వేసి,మిగిలినదంతా వ్యవసాయ సంపదమీద వేశారు "మేము ఆ రాష్ట్రంతో పోటీపడుతున్నాం" అన్నప్పుడు యీ విషయంలో ఎందుకు పోటీపడకూడదు? సరే అక్కడేదో కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం క్రింద ప్రభుత్వం వుంది దానితో పోటీపడరంటే, బీహారురాష్ట్రంలో కూడా అదే అంగీకరిస్తున్నారు U P అంగీకరిస్తుందన్నారు దేశం అంతా కూడా వ్యవసాయ ఆదాయం మీద పన్నులువేసే విధానాన్ని "అంగీకరిస్తున్నాం" అని అన్ని రాష్ట్రప్రభుత్వాలూ తెలుపుతున్నాయి కేంద్రప్రభుత్వం కూడా ఆ విధంగా పన్నులు వెయాలని సూచనలను చేసినది అటువంటప్పుడు యీ ప్రభుత్వం ఇపుడున్నటువంటి చట్టాన్ని యీరోజున ఒక Section తో తీసివేయ డానికి ఒకటే కారణం మొదటినుంచీ చెబుతూవచ్చారు "రేపు భూసంస్కర ణలు వస్తే ఆదాయం తగ్గిపోతుంది" అని ఎంత ఆదాయం తగ్గిపోతుంది ? వేయి రూపాయలకు పైన ఆదాయము వచ్చేవాళ్ళు భూసంస్కరణలవల్ల వుండరా ? అందువల్ల వేయిరూపాయలపైన హెచ్చుగా ఆదాయం వచ్చేవారి మీద వేసినప్పుడు వేయిరూపాయలు వచ్చేవారిని మినహాయించడం న్యాయం కాదా ? ఈ విధముగా Income Tax వెసేటప్పుడు 2 వేల రూపాయలదాకా మినహాయిస్తున్నారు. ఇంతకన్న సులభంగా వృత్తిచేసి సంపాదించే చోట మినహాయిస్తున్నారు ఇక్కడ రైతులమీద అసలే మినహాయించడం లేదు ఇదివరకే పన్నులున్నాయి

మామూలు పన్నులు, అదనపు పన్నులు చెల్లించుకొంటూవున్న 1000 రు లోపు ఆదాయం వచ్చేవారికైనా ఈ సర్చార్జి మినహాయించటానికి ప్రభుత్వం ఎందుకు పూనుకోవటంలేదో నాకు అర్థం కావటంలేదు కేరళలోవలెకాకపో యినా కాంగ్రెసు ప్రభుత్వము వున్న ఇతర రాష్ట్రాలలోని విధానమును అనుస రించకుండా, ఇదివరకు హైదరాబాదులో చేసిన చట్టమును ఇక్కడ చర్చకు పెట్టకుండా, కేంద్రప్రభుత్వ సలహా లేకుండా, శాసనసభ సభ్యులతో చర్చించ కుండా, మన ప్రభుత్వం ఈ పద్ధతిని అనుసరిస్తున్నది. పండకపోతే రెమిషన్

ఇస్తాముకదా అని మంత్రిగారు అన్నారు ఎకరము భూమిని పండించాలంటే దానిపై వచ్చే ఆదాయములో 50% వ్యవసాయ ఖర్చులకు అవుతుంది ఇక మిగిలిన 0-8-0, 0-4-0 పంటకు రెమిషన్ ఎలా ఉంటుంది ? ఆదాయం వస్తేనే పన్ను వేస్తామని చెప్పినా ఆదాయం వస్తుందని గ్యారంటి ఏమీలేదు ఖర్చులకు కూడా పండనప్పటికి మామూలు శిస్తు వసూలుచేస్తున్నారు కొత్త పన్నులు వసూలుచేస్తున్నారు రెమిషన్ ఇస్తున్నామని చెప్పినా శిస్తుకు [illegible]షన్ ఇస్తేనే సర్చార్జికి రెమిషన్ ఇవ్వటం జరుగుతుంది శిస్తుకు రెమిషన్ లేకపోతే సర్చార్జికి కూడా రెమిషన్ ఉండదు వర్షంమీద ఆధారపడే భూములపైననే ఎక్కువ వేస్తున్నారు కాని అక్కడ నాల్గుసంవత్సరాలకు ఒకసారి కూడా పూర్తి పంట పండదు ఒక్క కృష్ణా గోదావరి డెల్టాలు తప్పితే మిగతావి గ్యారంటెడ్ ఆయకట్టు కలవి కావు. ఒక సంవత్సరం పండినా తరువాత సంవత్సరం పండవు ఒకవేళ 0-4 0, 0-6-0 పంటపండి వ్యవసాయఖర్చులకు సరిపోని పంట పండితే దానిపై హెచ్చుచేసిన పన్నే కాక ఈఅదనపు పన్నులు, సర్చార్జి వేయటం న్యాయంకాదని మనవిచేస్తున్నాను కనీస ఆదాయం లోపువారినైనా మినహాయించటానికి ప్రభుత్వం ఒప్పుకోవాలి రైతులకు సరైన సౌకర్యాలు కలుగచేయటం లేదని, సన్నకారు రైతులపై సర్చార్జి వేయటం న్యాయం కాదని చాలామంది, అన్నిపక్షముల సభ్యులు చెప్పారు

ఎగ్రికల్చరల్ సెన్‌సెస్ ఆర్డినెన్సు ప్రభుత్వం తీసుకువచ్చింది రాష్ట్రంలో ఎక్కడ వున్నా లెక్కలు సేకరించాలని ప్రకటించింది. ఆ ప్రకటనకు 15 రోజులముందే మైనర్ కొడుకులపేర, భార్యలపేర వ్రాసుకొన్నారు. భూసంస్కరణలు తెచ్చేటప్పుడు కుటుంబమును లెక్కలలో తీసుకోవాలని ప్లానింగ్ కమిషన్‌వారు చెప్పినప్పటికి మన ప్రభుత్వము అలా చేయటము లేదు. భూసంస్కరణ విషయం అలావుంచి, కనీసం పన్నులువేసేటప్పుడు అయినా కుటుంబాన్ని ఒక unit గా, తీసుకొనేందుకు ఈ ప్రభుత్వం చట్టం చేయదు. మా జిల్లాలోనే ఒక్కొక్కరికి 800, 1000 ఎకరాలు వున్నవారు చాలామంది వున్నారు. కోకాటి కోదండరామిరెడ్డిగారికి మంచి డెల్టాలో 700, 800 ఎకరాల భూమివుంది మూడు ఫిర్కాలలో వుందని మాకు తెలుసు ఇంకా ఎక్కడైనా వుందేమో మాకు తెలియదు అటువంటివారందరిని, ఒక్కొక్క ఫిర్కాకే మినహాయించి సాధ్యమైనంత తక్కువ సర్చార్జి ఈ భూస్వాములపై పడాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది జాయింటు కుటుంబములో వున్న మైనర్ పిల్లలతోసహా అందరిని ఒకే కుటుంబముగా పరిగణించి

పన్నులు వేయరు అలా వేస్తే కోర్టులు వ్యతిరేకిస్తాయో లేక చట్టంచేసే అధికారము మనకు లేదో నాకు తెలియటం లెదు ఈ ప్రణాళికవల్ల యింకా ఎక్కువ సౌకర్యాలు కలుగజేస్తామని మంత్రిగారు చెబుతున్నారు వస్తువుల ధరలు తగ్గి ప్రజల స్థితిగతులు బాగుపడ్డాయా అని నేను అడుగుతున్నాను, సామాన్య ప్రజల, మధ్య తరగతి ప్రజల స్థితిగతులు ఇదివరకుకంటే ఈ ప్రణాళిక అమలుజరుగుతున్న తరువాత, ఈపెరిగిన ధరలవల్ల వారి స్థితిగతులు యింకా హీనమవుతున్నాయి కాని బాగుపడటంలేదని పాలకపక్షి సభ్యులే కొందరు చెప్పారు తమకు వచ్చే ఆదాయము సరిగ్గా తమ కుటుంబానికి సరిపోయేవారిని మినహాయించాలని ఆ విషయం పరిశీలించటానికి దీనిని ప్రజాభిప్రాయానికి పంపి వచ్చే సమావేశములో చూడవలసిందిగా ప్రభుత్వమును కోరుచున్నాను వాస్తవంగా భూస్వాములపై పడవలసిన పన్ను ఈ గ్రెడేషన్ టాక్సు సిద్ధాంతమునకు అనుగుణ్యంగా వున్నదా లేదా అని ఆలోచించటానికి ఈ బిల్లును ప్రజాభిప్రాయానికి పంపాలని మంత్రిగారిని కోరుతూ సెలవుతీసికొంటున్నాను

శ్రీ కె వెంకటరావు - అధ్యక్షా ' కొత్త అభిప్రాయాలను ఎవరైనా వెలిబుచ్చితే సమాధానం చెప్పాలని శ్రమపడి 5, 6 పేజీల notes తయారుచేసుకొన్నాను ఎంత notes తయారుచేసుకొన్నా మొట్టమొదట బిల్లు ప్రవేశపెట్టిననాడు ఏమి మాట్లాడారో అవే ఈ రోజు చెప్పటం జరిగింది. కాని నూతన విషయాలను ఎవరూ తీసుకురాలేదు ఈ విషయాలన్నీ సెలక్టు కమిటీలో చర్చించి వున్నాము. అచ్చట అన్నీ సమగ్రముగా ఆలోచించిన పిదపనే ఈ రూపములో ఈ బిల్లును తీసుకురావటం జరిగింది మాకు, ప్రతిపక్షంవారికి పునాది సిద్ధాంతమైన విషయాలలోనే బేదాభిప్రాయాలు వున్నాయి వాటిని ఈ బిల్లు ద్వారా తేల్చుకోవటం అనేది అసంభవమైన విషయమని మనవిచేస్తున్నాను ప్రజాభిప్రాయానికి పంపటం గురించి ఇదివరకే నేను మనవిచేశాను

Constitutionలో "డెమోక్రసి"అని చెప్పబడిన తరువాత మరల City State Domacracy లోనికి తీసుకొని వెళ్ళడం అసంభవమైన విషయం దేశంలో వున్న ఓటర్లందరిని ఒక చోటకు చేర్చి వారి అభిప్రాయంలో రాజ్యాంగమును నడిపించటం అసంభవమైన కార్యమని నేను కిందటిసారే మనవిచేశాను, ప్రజలయొక్క ప్రతినిధులుగా ఎన్నుకోబడి ఇక్కడకు వచ్చిన మనమందరము మన విధ్యుక్తధర్మమును నిర్వర్తించాలనే సంగతి అంగిక

రించక తప్పదు అందువల్ల ప్రభుత్వం ఏదైనా తప్పు చేస్తుంటే దానిని సవరించవలసిందిగా నేను సభ్యులను కోరుతున్నాను మేము అంగీకరించినా, అంగీకరించకపోయినా సభ్యులు సలహాలు ఇవ్వవచ్చు కాని ఈ టాక్సేషన్ బిల్లును కూడా ప్రజాభిప్రాయానికి పంపే పద్ధతి భారతదేశంలో, నేను చూడ గల్గినంత భవిష్యత్తులో రాదని మనవిచేస్తున్నాను సభ్యులు ఎన్నిసార్లు చెప్పి నను, వారికి ప్రత్యేకస్థానం ఇవ్వవలసిన అవసరం ఏ దృష్టితో చూచినా ఉండదని అందుచేత ఈ సర్క్యులేషన్ అనేవిషయం అసంగతమైన, అసంభవమైన, అనవసర విషయమని మాత్రమే నేను మనవిచేస్తున్నాను

మిగిలిన విమర్శలకు ప్రత్యేకంగా ఏమీ చెప్పవలసిన అవసరం లేదు ఒక్క విషయం మాత్రం మనవి చేయాలి కొంచెం ముందు దృష్టికూడా ఉంచుకోవాలి భారతదేశంలో ఏ పద్ధతిపైన భూసంస్కరణలను తెస్తున్నాము? Ceiling system మీద తెస్తున్నాము ఏవ్యక్తికీ యింత ఆదాయం కంటె ఎక్కువ వుండకూడదు అని ఇంతవరకు హైదరాబాదులో వున్న పద్ధతి ప్రకారం 3,600 రు లు ఇదివరకు హైదరాబాదులో వున్న Taxable amount 3,500 రు లు అంటే అగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సును Continue చేసినట్లయితే కొంచెం హెచ్చు తగ్గుగా ఎవరుకూడపన్ను యివ్వనక్కరలేదు అదేకాదు, Progressive taxation system మీద base చేసినట్లయితే మామూలుగా యిచ్చే పన్నుకూడా యివ్వకుండా దాటిపోవచ్చు 100 రు ల మీద ఎంత పన్ను వస్తుంది? అందువల్ల మన దృష్టి తాత్కాలికమైనదేనని మొన్ననే చెప్పాను ఈ విధానాన్ని గమనించడానికి ఒక కమిటీని వేస్తున్నాము అప్పుడు ప్రోగ్రెసివ్‌టాక్స్, ఎంత exemption యివ్వాలి, లేకపోతే Regressive Tax పెట్టుకోవాలా? Ceiling ను అమలులో పెట్టుకొని మనకు వచ్చే పన్నులను తగ్గించకుండా దేశాభివృద్ధికరమైన కార్యాలకు కావలసిన పన్ను తీసికొనే మార్గాలను అన్వేషించాలా అనే ప్రధాన సమస్య లను గురించి ఆలోచించుకోవచ్చు ఆ సమస్యను గురించి యింకా చర్చ ఉన్నది, ఆ చర్చ వచ్చినప్పుడు సలహాలు చెప్పాలి కాని, యీ వేళ మన బడ్జటు యొక్క అవసరాలను గురించీ, వేసుకొన్న పన్నులను గురించీ పునాది సిద్ధంగా వెళ్ళి చర్చించడం అనవసరమని మనవి చేస్తున్నాను ఇంతకీ అసలు పన్నులు యివ్వడం తప్పటంలేదు ఈనాడు పన్ను Modification కు మనం వెళ్ళడంలేదు. ఆ పన్ను వుండగా వానిపైన అణో బేడో, యిమ్మంటున్నాము దీనిలో Graded Tax ఉండనే ఉన్నది. ఇప్పుడు

యింకా ఎక్కువ పెట్టండి అంటున్నారు. అసలు Principle ను అమలు లోనికి తీసుకువస్తే వాలని సంతోషంతిప్ప దానివల్ల పన్ను వస్తుందా, లేదా అనే విషయం ప్రతిపక్ష సభ్యులు ఆలోచించరే. 10 రు లు exempt చేయాలి 10రు లు exempt చేసిన తరువాత వచ్చేదేదో చెప్పకూడదా? 10రు లు పన్ను exempt చేస్తే 16లక్షలుఅక్కడ,7లక్షలు యిక్కడ ఉండదనేదృష్టితో అంకెలు తేలితే యింకాఅదికూడా తీసేస్తే యిది న్యాయమా? రు 500ల పైన రూపాయికి రూపాయి పుచ్చుకుందామని నిర్ణయిద్దాము లేకపోతే, వెయ్యి రూపాయలకు పైన రూపాయికి రెండు రూపాయలు పుచ్చుకుందామని నిర్ణయిద్దామా? దీనివల్ల ఎన్ని రూపాయలు వస్తుందని నేనడుగుతున్నాను (Interruption) ఎవ్వరు చెప్పనక్కరలేదు, అంకెలన్ని నాకు తెలుసు శంకరయ్యగారు గంటసేపు మాట్లాడినా, మొన్న చెప్పని విషయం ఒక్కటికూడా చెప్పలేదు మాకున్న లెక్కలనుబట్టి, నాకు తెల్సినంతవరకు 10 రు॥ల ను exempt చేసి, Higher graded tax మీద 1,2,4,5, రు॥లు వేసినా దాంట్లో శతాంశంకూడా పన్నుక్రింద వసూలు కాదు కనుక ఆ పద్ధతిని అంగీకరించ వానికి ఎంతమాత్రం వీలులేదని, నేను స్ఫుటంగా, నిర్దుష్టంగా మనవి చేస్తున్నాను సుందరయ్యగారు చెప్పిన అంకెలనన్నింటినీ పరిశీలించాను 500 రు॥లు వస్తుందంటే నాకూ ఆశకల్గింది నేను ఒక note పెట్టు తున్నాను ఇప్పుడు సభ్యులను అనవసరంగా బాధపెట్టదలచుకొలేదు మాకున్న హాడికల వల్లగాని, అంచనాలవల్లగాని వారు చెప్పినట్లుగా చేకూరె మార్గం లెదు "ఈవేళ మేము చెప్పిన పద్ధతి ప్రకారం 12 కోట్ల రు॥లు land tax వచ్చేస్తుంది" అంటే పుచ్చుకోడానికి మాకేమీ కష్టంగాలేదు వెయ్యి రూపాయల పన్ను యిచ్చేవారికి అర్ధ రూపాయే వేయాలి, రూపాయి వేయకూడదు అనెటటువంటి కోరిక ఎవరికీలేదు దీనివల్ల రాదు, అది అనవసరం నిర్దుష్టమైన, నిశ్చయమైన పరిశోధన అమలు జరిగినపుడు ఆ రకంగా దీనిని మార్పు చేస్తున్నారనే దృష్టికి వెళ్ళడానికి ప్రభుత్వం సిద్ధంగాలేదని మనవి చేస్తున్నాను పన్నులు పడుతున్నాయని శివయ్యగారు లెక్కలువేసి చూపెట్టి నారు వారు కూడా లెక్కలువేసి చూపించవచ్చు కాంగ్రెసు పార్టీలో ఎవరో ఒకరు చెప్పిన లెక్కలను తాము ఆధారం చేసికొని మాట్లాడాలనే యత్నం కూడా ఉన్నది శివయ్యగారు లెక్కలు చెప్పారు ఆ విధంగా లేదని నేను చెబుతున్నాను. గత 5 ఏండ్లనుంచీ శి పన్నులు వేసినట్లు [illegible] కనిపిస్తూ వుంటే ఇంటిమీద పన్ను? తలమీద పన్ను? ఒంటిమీద పన్ను, జుట్టుమీద పన్ను అని యివన్నీ చెప్పడం ఎందుకు [illegible] శాసనాలున్నాయి, ప్రజలు

యిస్తున్నారు దానిని గురించి ఊరికే చెబితే ఎవరికో, ఎక్కడకో విని పిస్తుంది తప్ప ప్రయోజనంలేదు వార్తా పత్రికలవారికికూడా విసుగెత్తు తోంది రోజూ యిదె పాటపాడితే, వేసుకోడానికి పత్రికలవారికి కాలాలు లేవు Headings దొరకడం లేదు అందువల్ల, ఉన్నటువంటి పన్నులను గురించి 10 సార్లు రామనామస్మరణ చేయడం ఎందుకు ? గంటా కర్ణుడనే రాక్షసుడు రెండుచెవులకూ రెండు గంటలు కట్టుకొని "రామనామమును, వినను రామనామమును" అని ఆయనే అనేవాడట గంటలు వినిపించేటట్లుగా భగవంతుడు ముందుగా ఆయనకే మోక్షమిచ్చాడట అందుచెత ఉన్నటువంటి దానిని గూర్చి పలుమారులు reiterate చేసుకొని లాభంలేదు బాధ్యత వహించే యీ రాజ్యాన్ని పరిపాలిస్తున్నాము కొత్త ఏమీలేదు జరుగుతున్న వ్యవహారాలు జరుగుతూండగా ఊరికే పునర్విమర్శలు చేయడంవల్ల లాభం లేదు ఈవేళ మాట్లాడిన వారంతా యిదే చెప్పారని శంకరయ్యా గారన్నారు ఇప్పుడు మాట్లాడించాలంటే 500 మంది చేత మాట్లాడిస్తాము

శ్రీ కె యల్ నరశింహారావు - మొత్తం ఉన్నది 300 మంది అందులో 200 మందే మీవారు

శ్రీ కె. వెంకటరావు - కొత్తగా కౌన్సిలు ఒకటి వస్తోంది సభ్యులు చెప్పిన ప్రజా భిప్రాయం కావాలంటే ఆ గేటు తీస్తే యింకా కొంతమంది యిక్కడకు వస్తారు ఇందులో కొంప మునిగేదెమీ లేదు ప్రతిపక్ష సభ్యులకే ఎక్కువ time యివ్వమని నేను ముందుగానే స్పీకరుగారికి మనవిచేశాను ఎక్కువ time యిచ్చి వారు మాట్లాడితే విందామనే యత్నం చేస్తున్నాము ఇక్కడ మాట్లాడేవారు లేకపోలేదు అసలు 1 2 ఓట్లతో approval తీసుకు వచ్చి మినిష్టరుగా నడిపిస్తున్నారంటే చెప్పాను. 153 - 11 గురు ఆ 11 గురుకూడా పార్టీలోని వారే వారికికూడా నే చేసె పనంతా యిష్టమైనదే అవతల చాలా భేదాభిప్రాయాలుండవచ్చు అంతటితో ఆఖరయిపోతుంది, కాని శంకరయ్య గారు విమర్శచేసిన వ్యవహారం న్యాయమైనది కాదు.

ఇంకొక ముఖ్యమైన విషయం చెబుతున్నాను. దేశం అభివృద్ధి కావాలంటే యీ వేళ బ్రతికివున్న ప్రతి పౌరుడూ ఏదో ఒక రకమైన త్యాగం చేస్తేనేకాని దేశం ముందుకు వెళ్ళదు. అది సిద్ధాంతమైననాడు ప్రతి వ్యక్తికూడా - పన్ను యిచ్చేవాడు ఎక్కువ పన్ను యివ్వాలి లైసెన్సుఫీ యిచ్చేవాడు లైసెన్సుఫీ

ఎక్కువ యివ్వాలి. ఈ రకంగా యిదంతా వసూలైతేనేగాని, యింకొక మార్గం లేదు కనుక ఇది త్యాగం అనుకొని త్యాగబుద్ధితో, స్వార్థం ఇమిడి ఉన్నప్పటికిన్నీ స్వార్థంకోసం కాకుండా చేయవలసినదని నేను మనవి చేస్తున్నాను సరే, పన్ను యిచ్చిన తరువాత ప్రతిఫలం ఏమిటి అన్నారు శాస్త్రించదువుకోమని వారికి నేను మనవి చేస్తున్నాను Quid P10 Que అని ఒక నిర్ణయం జేశాము ప్రతిఫలాన్ని కోరకుండా యిచ్చేటటువంటిదే పన్ను. దాంట్లో సర్వీసు లేదు దేశాభ్యుదయానికి సర్వజనాభివృద్ధికి అది పునాది సిద్ధాంతం దీనిని తల క్రిందులు జేయాలనేయత్నం చేయడం అనవసరమైనదని మనవి జేస్తున్నాను

" श्री बस्वा मानया ने कहा कि यह कानून प्रगतिशील है । लेकिन इस बिल में बड़े बास्तकारो को ज्यादा मास रखने का अवसर देन का प्रोपोजल है । "

ఈ చర్చ సందర్భంలో యీవేళ ఉన్న పరిస్థితులలో అత్యవసరమైన యీ బిల్లులో ఇతర పార్టీలవారు చెప్పేటటువంటి p1og1essive p11nc1-ple లేకుండా పోలేదు, ఉన్నది అందుచేత దానికి యీవేళ విఘ్నేశ్వర పూజ చేయవచ్చు మన దేశంలో అభివృద్ధి చెంది, అంతా సరిసమానం కాక పోయినప్పటికీ సమత్వాన్ని పొందినతరువాత మనం ముందువిషయాలు చర్చించుకోవచ్చును ఈ బిల్లుకు అందరూ ఏకగ్రీవంగా తమ ఆమోదాన్ని యివ్వవలసిందని కోరుతున్నాను.

[ *Sri G. Yellamanda Reddi rose in his seat* ]

***Mr. Speaker*** - I can give a short time 300 members have got the right, therefore, let there be no obstruction at this stage.

The question is.

"That the Bill be circulated for the purpose of eliciting public opinion."

The motion was negatived.

*Sri P Sundarayya* - I demand a division Sir

The House then divided

Ayes 40, Noes 68

The motion was negatived

*Mr Speaker* - The question is

"That the Andhra Pradesh Land Revenue (Surcharge) Bill, 1957, as reported by the Select Committee be taken into consideration "

The motion was adopted

*Mr Speaker* - The House now stands adjourned till 8-30 a m. tomorrow

*The House then adjourned till Half Past Eight of the clock on Tuesday, the 19th November 1957.*